ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 239 పేజీలు: 14 వెల: 6.50

'ముడా' స్కాంపై విచారణకు ప్రత్యేక కోర్టు ఆదేశం

పూరీ జగన్నాథ ఆలయంలో నెయ్యి నాణ్యతపై పరిశీలన

5లో



# భారత్ భూభాగాన్ని పాక్‌తో పోల్చవద్దు

## సుప్రీం కోర్టు సిజె చంద్రచూడ్

**ఢిల్లీ, సెప్టెంబరు 25:** భారత్‌లోని ఏ ప్రాంతాన్ని పాకిస్తాన్‌తో పోల్చడం సరికాదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ మందలించారు. అది దేశ ప్రాదేశిక సమగ్రతకు విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఓ కేసు విచారణ సందర్భంగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు సంబంధించి సుమోటో ప్రొసీడింగ్స్‌ను విరమించుకుంటూ సిజెఐ ఈ విధంగా స్పందించారు. న్యాయమూర్తి బహిరంగ క్షమాపణ చెప్పడంతో సుమోటో కేసును మూసివేస్తున్నట్లు తెలిపింది. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇటీవల ఓ భూ వ్యవహారానికి సంబంధించిన కేసులో హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద విచారణ చేపట్టారు. ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్‌తో పోలుస్తూ, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమే కాక, ఈ కేసును వాదించిన మహిళా న్యాయవాదిపై కూడా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారమంతా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లింది.
కోర్టుల్లో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాల్సిన అవసరాన్ని జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.



బుధవారం విశాఖలో జరిగిన సిఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమావేశంలో మంత్రి నారా లోకేష్

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ

# జరగనివ్వం

### అసలు చర్చలేని అంశంపై వైఎస్సార్సీ దుష్ప్రచారం

### సిట్ దర్యాప్తులో తేలనున్న 'లడ్డూ' గుట్టు

### విశాఖను ఐటి కేంద్రం చేస్తాం: సిఐఐ సదస్సులో మంత్రి లోకేష్

**విశాఖపట్నం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చేలేదని.. వైఎస్సార్సీ దుష్ప్రచారం చేస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని స్పష్టం చేశారు. విశాఖలో సిఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు అనేక మంది పారిశ్రామికవేత్తలు అందుకుకావాల్సిన ఫైనాన్షియర్స్ విశాఖకు ఏం చేయాలి మౌలిక

>>2

# వరద బాధితులకు 602 కోట్లు..


బుధవారం విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు.

### దాతలనుంచి విరాళాలు రూ. 400 కోట్లు పైనే

### బాధితులకు అందుతున్న బ్యాంకింగ్, బీమా సేవలపై ఆరా

### పరిష్కారం కాని క్లెయిమ్‌లను 30వ తేదీలోగా పరిష్కరించాలి

### మొత్తం నష్టం రూ. 6,800 కోట్లుపైనే: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** వరద సమయంలో ప్రజలు, ప్రభుత్వం అధికారులు అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో సహాయక చర్యలను కొనసాగించినట్లు సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.విజయవాడ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ ప్రాంగణంలో బుధవారం వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలోను, వరద ముంపు బాధితులకు అందుతున్న బ్యాంకింగ్ సేవలు, బీమా సేవలు, అర్బన్ క్లాప్ యాప్ సేవలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల మరమ్మతుల సేవలు,ఎలక్ట్రానిక్ ఉపకరణాల మరమ్మత్తుల సేవలపై సమీక్షను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం అన్నారు.ఒక వైపు వర్షపు నీరు వస్తుంటే, మరో వైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు తాను స్వయంగా బురదలో దిగానన్నారు.తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగామన్నారు. వరద బాధితులకు విరాళాలు అందించేందుకు రాష్ట్ర ప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారు. సిఎం సహాయనిధికి రూ.400కోట్లు విరాళాలు వచ్చాయి, ఇది ఒక విధంగా చరిత్రలో నిలిచిపోయే విషయమన్నారు.ప్రభుత్వంపై అత్యంత విశ్వాసంతో ఇది జరిగిందన్నారు.నాతో పాటు క్షేత్రస్థాయి నుంచి ఉద్యోగులంతా 11 రోజుల పాటు నిర్విరామంగా పనిచేసారన్నారు.వరద నీటిలో బాధితులకు అన్ని రకాలు సాయం అందించే ప్రయత్నం చేసామన్నారు. ఈ రోజున బాధితులకు రూ.602కోట్లు విడుదల చేసామన్నారు.
బుడమేరుతో పాటు ప్రకాశంబ్యారేజీకి ఈ స్థాయిలో వరద ఎప్పుడు రాలేదన్నారు.11.90 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చింది.గత పాలకుల నిర్లక్ష్యవైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైందన్నారు.11రోజులపాటు కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించానన్నారు. మొట్టమొదటగా సింగ్‌నగర్ వెళ్లి పరిసితి పరిశీలించి ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడినట్లు తెలిపారు.వారు వెంటనే స్పందించి హెలికాప్టర్లు పంపించారు పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు,నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసామన్నారు.సహాయక చర్యల్లో 780 పొక్లెయిన్లు పని చేసాయన్నారు.75వేల ఇళ్లను., 331 కిలో మీటర్ల మేర రహదారులను ఫైర్ ఇంజిన్లు శుభ్రపరిచాయి.మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు. ఇప్పటి వరకు రూ.400కోట్లు మేర సిఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. రూ.602 కోట్లు ఇప్పటికి బాధితులకు విడుదల చేసాం,అందులో రూ.400కోట్లు ఇప్పటి వరకు బాధితులకు విడుదల చేసామన్నారు. మొత్తం నష్టం రూ.6800కోట్లు మేర జరిగిందన్నారు.ఈ నష్టం తరువాత ఎన్యూమరేషన్‌లో రూ.7500కోట్లుకు పెరిగిందన్నారు. అందరికి నష్ట పరిహారం అందుతుందన్నారు.16 జిల్లాలు వరదలు,వర్షాలకు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4లక్షల మందికి ఆర్థిక సాయం అందించామన్నారు.ద్విచక్ర వాహనాలు,ఆటోలు,కిరాణ దుకాణాలు,తోపుడు బండ్లకు సహాయం అందిస్తున్నామన్నారు.ఇళ్లమునిగిన వారికి రూ.25 వేలు, మొదటి అంతస్తులో ఉన్న వారికి

>>2



## 1న డి.సిఎం పవన్

# కాలినడకన తిరుమలకు

### 2న శ్రీవారి దర్శనంతో దీక్ష విరమణ

**తిరుమల,సెప్టెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి లడ్డూప్రసాదం తయారీలో జంతువుల కొవ్వునూనెకలిపి కల్తీ నెయ్యి వినియోగించారనే వివాదంపై ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత్తదీక్ష విరమణలో భాగంగా అక్టోబర్ 1వతేదీ తిరుమలకు రానున్నారు. ఆ రోజు

>>2

## 28న తిరుమలకు

# మాజీ సిఎం జగన్

### తిరుమల పవిత్రతకోసం ఆరోజున పూజలు చేయాలని పిలుపు

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ స్వప్రయోజనాల కోసం సిఎం చంద్రబాబునాయుడు తిరుమల పవిత్రకు భంగం కలిగించారని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ నేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.ఆయన చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎక్స్ సామాజిక వేదికగా ఆయన ఈ పిలుపునిస్తూ రాజకీయ దుర్బుద్ధితోనే చంద్రబాబు అబద్దాలు

>>2

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్

# గజ్జెల లక్ష్మి రాజీనామా

**విజయవాడ సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి మహిళా కమిషనర్ చైర్‌పర్సన్ గజ్జెల వెంకట లక్ష్మి తన పదవికి రాజీనామా చేశారు. నిజానికి ఆగస్టు నెలలోనే ఆమె పదవీ కాలం ముగిసిపోయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రభుత్వం నిన్న మెమో జారీ చేసింది. ఈ నేపథ్యంలో గజ్జెల వెంకట లక్ష్మి ఇవాళ రాజీనామాచేశారు. చైరపర్సన్ పదవీ కాలం ముగిసిపోవడంతో కమిషనర్‌లోని మిగతా సభ్యుల పదవీకాంకూడా ముగిసిపోయినట్టేనని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# గత ఐదేళ్లలో అసలెంత! కల్తీ ఎంత?

### లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంలో 'సిట్' దర్యాప్తు కీలకం

### టెండర్ల కేటాయింపు నుంచి సరఫరా వరకు విచారణ!

### ఎఆర్ డెయిరీపై తిరుపతిలో పోలీసు కేసు నమోదు





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటి పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో నూనె కల్తీచేసిన నెయ్యివినియోగించారనే వాదనలపై సమగ్ర దర్యాప్తుకు రాష్ట్రప్రభుత్వం "స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్"(సిట్)ను నియమించింది. ఈ సిట్ బృందంలోని ముగ్గురు ఐపిఎస్ అధికారులు త్వరలోనే తిరుమలకు చేరుకుని చేపట్టనున్న దర్యాప్తు కీలకంగా మారనుంది. అసలు దేవుని ప్రసాదం లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కల్తీనెయ్యి వినియోగించారనేది ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ల్యాబ్‌లకు పంపి చేపట్టిన పరీక్షల్లో ఆధారాలతో తేల్చారు. లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో విశ్వాసాలు సన్నగిల్లేలా చేశాయి. దీనిపై గత ఐదురోజుల క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా లడ్డూలకు జంతువుల కొవ్వుకల్తీచేసిన నెయ్యి వాడారనేది వ్యాఖ్యలు సంచలనంగామారాయి. ఈవివాదం దేశవ్యాప్తంగా పెద్దదుమారం రేపింది. సామాన్య భక్తుల నుండి ఎన్‌డిఎ కూటమి లోని అధికార పార్టీల ప్రజాప్రతి నిధులు, రాజకీయ నేతలు, ప్రజా సంఘాలు చివరకు సినిమా రంగ ప్రముఖులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైఎస్సార్సీ ప్రభుత్వం, టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు గుప్పించారు. దీనిపై వరుసగా నాలుగురోజులు తీవ్రస్థాయిలో చర్చసాగింది. చివరకు శ్రీవారికి నైవేద్యాలకోసం వినియోగించిన నెయ్యిలోనూ, లడ్డూల తయారీనెయ్యిలోనూ కల్తీజరిగిందనేది ప్రధాన ఆరోపణ, దీనిపై వాస్తవాలు నిగ్గుతేల్చేందుకు ప్రభుత్వం ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారులు గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి నేతృత్వంలో అనకాపల్లి రేంజి డిఐజి గోపీనాథ్‌జెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుసభ్యులుగా నియమితులయ్యారు. ఈ ముగ్గురు అధికారులు

>>2

## జత్వాని కేసు:

## ఐపిఎస్ అధికారి విశాల్ గున్నికి

# ఊరట

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబాయి హీరోయిన్ కాదంబరి జత్వానిపై లైంగిక వేధింపుల కేసులో ఆరవ నిందితునిగా ఉన్న ఐపిఎస్ అధికారి విశాల్ గున్నికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది, ఆయనపై అక్టోబరు1 వరకు ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది.జత్వాని కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ విశాల్ గున్ని హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టు ఆయన పిటిషన్ ఈరోజు విచారించింది. తదుపరి విచారణను వచ్చేనెల 1వ తేదికి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు వద్దని స్పష్టం చేసింది.ఈ కేసులో కీలక నిందితునిగా ఉన్న కుక్కల విద్యాసాగర్‌కు కోర్టు ఇప్పటికే 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ

>>2

## తాయిలాల జాబితా

# రెండోది రెడీ!

### అందరి పనితీరుపై నా దగ్గర సమాచారం ఉంది

### సామాన్యులకంటే పదవులు పొందినవారు ఎక్కువ కాదు..

### కొత్త కార్పొరేషన్ చైర్మన్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** పదవులు హుందాతనానికి,సేవాభావానికి నిర్వచనంగా ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.కొత్తగా నామినేషన్ విధానంలో కొత్తగా ఎంపికైన వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు సిఎం చంద్రబాబును బుధవారం సాయంత్రం తరువాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులకంటే పదవులు పొందిన వారు ఎక్కువ కాదన్నారు.వారు తామెప్పటికి ప్రత్యేకం కాదనే స్ఫృహతో పనిచేయాలన్నారు.ప్రభుత్వంలో పదవి అనేది ఒకబాధ్యతన్నారు. ఎక్కడా అహంకారం కన్పించకూడదన్నారు. ఏ పదవిలో ఉన్నా ప్రజాసేవకులు అని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజలకంటే మనం ప్రత్యేకం అని భావించకూడదన్నారు. మననడవడిక, తీరు ప్రజలు గమనిస్తారన్నారు. మన ప్రతి కదలిక,మాట, పని గౌరవంగా, హుందాగా ఉండాలన్నారు.ముందుగా చెప్పినట్లు మూడు పార్టీల వారికి పదవులు ఇచ్చామన్నారు. మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేక విధానాన్ని పాటించామన్నారు.మంచి ఫలితాలు వచ్చాయన్నారు.
నేడు నామినేటెడ్ పదవుల విషయంలో మంచి కసరత్తుచేసి పదవులు ప్రకటించామన్నారు. మొదటి దశలో కొందరికి పదవులు ఇవ్వగలిగామన్నారు. ఇంకా నామినేటెడ్ పోస్టులు ఉన్నాయన్నారు.జాబితాలు పరిశీలనలో ఉన్నాయి. కొందరు నాయకులు తొందరు పడుతున్నారు.ఇది మంచి పద్దతి కదన్నారు.మన పార్టీలో క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తామన్నారు.కష్టపడిన వారికి మొదటి లిస్టులో ముందుగా అవకాశాలు

>>2



### ఔత్సాహిక గ్రామీణ యువతకు అవగాహన కల్పిస్తాం

### ప్రతి నియోజకవర్గంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం-

### రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

## ఇక రైతులే

# వ్యాపారవేత్తలు

**విజయవాడ సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామీణ ఔత్సాహిక యువతను, రైతులను వ్యాపారవేత్తలగా మార్చేందుకు పక్కా ప్రణాళికతో పని చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార, పశుసంవర్ధక మార్కెటింగ్ పాడిపరిశ్రమాభివృద్ధి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సిఎం చంద్రబాబు సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం అమలుచేసేందుకు కసరత్తు చేసామని బుధవారం ఒక ప్రకటనద్వారా తెలియజేశారు. లబ్దిదారుల ఎంపిక నుంచి పర్యవేక్షణ ప్రాజెక్టు రిపోర్టు తయారీ దరఖాస్తు సమర్పణ బ్యాంకర్ల ప్రోత్సాహం వంటి అన్నిఅంశాల్లో పశు సంవర్థక శాఖ అధికారుల సహకారం ఉండేవిధంగా ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. దశలవారీగా నియోజకవర్గాల్లో పథకం గ్రౌండింగ్ అయ్యే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా గొర్రెలు, మేకలు, కోళ్లు, పందులు పెంపకానికి 50 శాతం రాయితీ అందిస్తున్నామని వెల్లడించారు. కనిష్టంగా రూ.20 లక్షల నుంచి గరిష్టంగా రూ.కోటి వరకు 50శాతం రాయితీ 10 శాతం రైతువాటాతో పాటు మిగిలిన 40 శాతం బ్యాంకు రుణం మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం పూర్తి స్థాయిలో అమలు జరిగేందుకు వేగంగా రుణాలు మంజూరు అయ్యేందుకు బ్యాంకర్ల ప్రోత్సాహం అందించే విధంగా కృషి చేస్తున్నామని, అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో రైతు ప్రయోజనం కలిగే ఎటువంటి నిర్ణయాలు ప్రోత్సాహకచర్యలు చేపట్టలేదని మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అన్ని నియోజవకవర్గాల్లో పథకం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లాల వారీగా లక్ష్యం ఏర్పాటు చేసుకుని జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.



బుధవారం హర్యానాలోని సోనిపట్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోడీ

# జరగనివ్వం

>> సదుపాయాల ప్రాజెక్టులను ఎలాముందుకు తీసుకెళ్లాలి భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో పాటు భోగాపురానికి రోడ్డు మెట్రో కనెక్టివిటీపై చర్చించడం జరిగింది. అభివృద్ధి వికేంద్రీకరణ భాగంలో ఒక్కో జిల్లాకు ఒక్కో పోష్ ఏరియా గతంలోనే టిడిపి ప్రభుత్వం రూపొందించింది. గతంలోనే అనేక పెట్టుబడులు వచ్చాయి. వైఎస్సార్సీ ఐదేళ్ల పాలనలో స్పీడ్ బ్రేకర్ లా అవి ఆగిపోయాయి వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు ఏం చేయాలనేఅంశాలపై కూడా చర్చించడం జరిగింది. గత వైఎస్సార్సీ పాలనలో వెనుకబడిన ఎపిని ముందుకు తీసుకెళ్తాం.

గత ప్రభుత్వం రోడ్లు నిర్మించలేదు. కనీస గుంతలు కూడా పూడ్చలేదు దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు పారిశ్రామికవేత్తలు కూడా వెనక్కి వెళ్లిపోయారు ఎకనామిక్ యాక్టివిటీ మొత్తం రివైజ్ చేయాలని మౌలిక సదుపాయాలపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలి. వెనుకబడిన ఎపిని మళ్లీ ముందుకు తీసుకుళ్లేందుకు సమ్మిట్ ద్వారా చర్చిస్తున్నాం. 20లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం ఎవరెక్కువ ఉద్యోగాలు కల్పిస్తే అందుకు తగ్గట్టుగా రాయితీలు కల్పిస్తాం... పెట్టుబడులను పెద్దఎత్తున ఆహ్వానిస్తున్నాం.

రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున విశాఖలో పెట్టుబడులు రాబోతున్నాయి విశాఖను ఇతర రాష్ట్రాలతో పోటీపడే విధంగా చేస్తాం. నిరుద్యోగ యువతకు సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. ఇప్పటికే విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలతో సమావేశమై వారికున్న సమస్యలపై చర్చించడం జరిగింది. అవన్నీ పరిష్కరించడం జరిగింది. ఓ పెద్ద ఐటీ కంపెనీ 1500మందికి ఉద్యోగాలు కల్పించనుంది.

**రాబోయే వంద రోజుల్లో ఐటీ పాలసీ తీసుకువస్తాం**

రాబోయే వంద రోజుల్లో ఐటీ జిసిసి పాలసీ తీసుకువస్తాం. గతంలో ఓసంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం దాదాపు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. భూమి కూడా ఇచ్చి శంకుస్థాపనకూడా చేశాం, వైఎస్సార్సీ ప్రభుత్వంలో నీరుగారిపోయింది. వారందరితో సమావేశమై త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం

**గత ఐదేళ్లలో విధ్వంసం చేశారు**

పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న రాయితీలను అందజేస్తాం వారం రోజుల్లో కన స్లేటేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తాం పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం గత ఐదేళ్లలో విధ్వంసం చేశారు. ఇడిబి (ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు) ని రద్దు చేశారు దీనిని పునరుద్ధరించాం. గతంలో ఐటీ మంత్రి ఎప్పుడూ ఐటీ పరిశ్రమలతో సమావేశం నిర్వహించలేదు మేం ఫోకస్డ్‌గా వెళ్తున్నాం...టాటా చైర్మన్ స్వయంగా వచ్చారు. ఇప్పుడు వైజాగ్ గురించి ఎపి గురించి మాట్లాడుకుంటూన్నారు. గతంలో లులుకు బాబు రెడ్‌కార్పెట్ వేసి తీసుకువచ్చారు. 20వలే మందికి ఉద్యోగాలు వచ్చేవి జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ఏపీలో తప్ప అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామన్నారు. పొరపాటున మళ్లీ సైకో వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు.

**విశాఖ ఉక్కుపై వైఎస్సార్సీ దుష్ప్రచారం చేస్తోంది.**

చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై వారిపై న్యాయబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది మేం ఎవరం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. ప్రజలకు అందుబాటులో ఉన్నాం. ఎన్నికలకు ముందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మేం మాట్లాడాం గత ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమలను పట్టించుకోలేదు. వారికి కావాల్సిన రాయితీలు ఇవ్వలేదు. మైనింగ్ రద్దు చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చేర్చే లేదు. వైఎస్సార్సీ దుష్ప్రచారం చేస్తోంది. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని మా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టంగా చెప్పారు. కేంద్రం ఇటీవల రూ.500కోట్ల గ్రాండ్ కూడా ఇచ్చింది.

**తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయి**

బాబాయి హత్యకేసులో జగన్‌రెడ్డి ఎందుకు సిబిఐ విచారణ కోరలేదు సిబిఐ కోర్టుకు వెళ్లకుండా ఎగ్గొడుతున్నారు. తిరుమల లడ్డూపై ప్రమాణానికి నేను సిద్ధమని సవాల్ చేస్తే...వైవీ సుబ్బారెడ్డి పారిపోయారు. నెయ్యిని మార్కెట్ ధర కంటే 40శాతం తక్కువ ధరకు ఇచ్చారు. సిట్‌లో అన్ని విషయాలు బయటకు వస్తాయి అన్నారు.

# వరద బాధితులకు 602 కోట్లు..

>> రూ.10వేల చొప్పున అందించామన్నారు. ఇంకా సెటిల్ కాని క్లైమ్‌లను ఈ నెల 30వ తేదిలోగా సెటిల్ చేయాలని ఆదేశించారు. ఈ నెల 30వ తేదిన డెడ్‌లైన్‌గా పెట్టుకుని పనిచేయాలన్నారు. వరద ముంపులో దెబ్బతిన్న వాహనాల బీమా క్లైయిమ్‌లు చెల్లింపు, మరమ్మత్తులు, గృహోపకరణాల మరమ్మత్తులు, బ్యాంకు రుణాల రీషెడ్యుల్ చేయాలన్నారు. 11 వేల వాహనాల క్లైయిమ్‌లు వచ్చాయని సిఎం చంద్రబాబు తెలిపారు. ఇప్పటికి 6500లు క్లైయిమ్‌లు పరిష్కరించామని అధికారులు తెలిపారు. 5వేలకుపైగా గృహోపకరణాల మరమ్మత్తులకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఎల్జీ, శాంసంగ్ కంపెనీలు త్వరితగతిన మరమ్మత్తులు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాల్లో నీటి కాలుష్యం కారణంగా అంటూ వ్యాధులు తలెత్తకుండా బయో టెక్నాలజీ వినియోగించినట్లు తెలిపారు. నేను అసమర్థుడిని కాదు, ఎవరు తప్పు చేసినా తెలిసేలా వ్యవస్థను ఎస్టాబ్లిష్ చేస్తున్నాం అన్నారు. ఎవరైనా కుట్రలు పన్నితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.

ఇటీవల సంభవించిన విపత్తులో ప్రభుత్వం వైపు నుంచి ఎంత వరకు సాయం చేయాలో అంతవరకు చేసామన్నారు, నాలుగు లక్షల మందికి రూ.602 కోట్లు అకౌంట్లో వేసామన్నారు. ప్రతి ఇంటికి రూ.25వేలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మొదటి అంతస్తులో ఉండే వారికి రూ.10వేలు, ఇళ్లలోకి నీళ్ళు వచ్చిన వారికి రూ.10వేలు, చిరువ్యాపారులకు రే.25వేలు, చొప్పున ఇస్తున్నామన్నారు. ఫిషింగ్ బోట్, నెట్ పాక్షికంగా ద్యామేజీ అయితే రూ.9వేలు, పూర్తి ద్యామేజీ అయితే 20వేలు ఇస్తామన్నారు. సేరి కల్చర్‌కు రూ.6వేలు, పశువులకు రూ.50వేలు, వరికి ఎకరాకు రూ.10 వేలు ఇస్తాన్నమన్నారు. చెరుకు రూ.25వేలు, డ్రాగెన్ ఫ్రూట్‌కు రూ.35000 ఇస్తాన్నమన్నారు. అరటికి రూ35వేలు, పసుపుకు రూ.35వేలు, కూరగాయలకు రూ.25వేలు, బిటిల్‌వైన్ (ద్రాక్ష)కు రూ.75వేలు, యామ్‌కు రూ.35వేలు, మిర్చికి రూ.35వేలు, బొప్పాయికి రూ.25వేలు, టమోటాకు రూ.25వేలు, జామకు రూ.25వేలు, పూదోటలకు రూ.25వేలు, ఉల్లికి రూ.25వేలు, నిమ్మ, మామిడితోలకు రూ.35వేలు, కాఫీ తోటలకు రూ.25వేలు పరిహారం అందిస్తారు. ఇవి కాక పలు పంటలకు ప్యాకేజీ ప్రకటిస్తున్నామన్నారు. రూ.40 లక్షల టర్నోవర్ కంటే తక్కువ ఉన్న ఎంఎస్‌ఎంఈలకు రూ. కంటే తక్కువ ఉన్న రూ.50వేలు ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. రూ.40 లక్షల నుంచి 1.50కోట్లు టర్నోవర్ ఉన్న వాటికి రూ.లక్ష అందిస్తామన్నారు. వరదల్లో నష్టపోయిన చిన్న షాపులయాజమానులకు రూ.లక్ష అందిస్తున్నామన్నారు. అంతకన్నా ఎక్కుక టర్నోవర్ వున్న వాటికి రూ.1.50లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. టూ వీలర్లకు రూ.3వేలు, ఆటో లకు రూ.10వేలు, ఎంతఖర్చయిన తోపుడు బండ్లకు కొత్తవి ఇస్తామన్నారు. చేనేత కార్మికులకు రూ.25 వేలు, పాక్షికంగానష్టపోతే రూ.10వేలు ఇవ్వనున్నామన్నారు. చేపల చెరువులు నష్టపోతే హెకార్టుకు రూ.15వేలు అంవదిస్తామన్నారు ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్. వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, కలెక్టర్ జి.సృజన తదితరులు పాల్గొన్నారు.

# రెండోది రెడీ!

>> ఇచ్చామన్నారు. మీకు అవకాశాలు వచ్చాయి. అంటే మిగిలిన వారు పనిచేయలేదని కాదన్నారు. అర్హత లేదు అని కాదన్నారు. జైలుకు వెళ్లిన వాళ్ళ, ఆస్తులు కోల్పోయిన వాళ్ళ, కేసులు ఎదుర్కొన్న వారు ఉన్నారన్నారు. పార్టీకి ఎవరు ఎలా పని చేసారో తమ దగ్గర పూర్తి సమాచారం ఉందన్నారు.

పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వాళ్లు ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం చెయాలన్నారు. కష్టపడిన ఏ ఒక్కరిని విస్మరించ నన్నారు. సామాజిక న్యాయం పాటించామన్నారు. ఆయా నామినేటెడ్ పదవులు పొందినవారు ముందుగా తమ విభాగం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి అంశంపైన అవగాహన ఉండాలన్నారు. అన్నింటికి మించి అధికారులతో సమన్వయం కలిగిఉండాలన్నారు. ఈ 100రోజుల్లో మనం ఘన విజయాలనే సాధించామన్నారు. అతి స్వల్పకాలంలో అంటే 15 రోజుల్లో వరద బాధితులకు పరిహారం అందజేమన్నారు. ఇంకా పరిహారం కోసం అర్జీలు వస్తున్నాయి. వాటిలో న్యాయమైన వాటికి పరిహారం ఇస్తామన్నారు. ఇవ్వలేని వారికి ఎందుకు ఇవ్వలేదో చెబుతాం, అయితే వారికి తగిన న్యాయం చేస్తామన్నారు.

మన ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో రూ.7600 కోట్లు నష్టం జరిగింది. బాధితులలో మనో స్థయిర్యం నిలిపాం. బాధితులకు సహాయక చర్యలో పదవులతో నిమిత్తం లేకుండా నాతో సహా మంత్రులు, ఎంఎల్‌ఏలు పనిచేసారు. మనం ప్రజాసేవలో ఉండాలన్నారు.

# తిరుమలకు మాజీ సీఎం జగన్

>> ఆడుతున్నారన్నారు. కల్తీ జరుగకుండానే జరిగిందని చెబుతున్నారన్నారు. వైఎస్సార్సీ నేతలంతా ఈ పూజల్లో పాల్గొనాలని జగన్ పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టిటిడి పేరు ప్రఖ్యాతలను, వెంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్దాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్లుగా చంద్రబాబు చెబుతున్నారు. ఈ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్లుగా అసత్య ప్రచారాలతో సిఎం హోదాలో చంద్రబాబు తిరుపతి ప్రతిష్టను దెబ్బతీసారన్నారు. ఈ నెల 28న శనివారం పార్టీ శ్రేణులు ఆలయాల్లో ప్రక్షాళన, పూజలు చేయాలని కోరారు. ఈ నెల 28న జగన్‌సైతం తిరుమలకు కాలినడక వెళ్లనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 609896
2nd Prize Rs.7000/- 40043
3rd Prize Rs.3500/-
11844 24895 48818 49346 53874
55772 70784 86815 90203 97448
4th Prize Rs.200/-
0513 2649 3176 3529 4221
6154 6915 8834 9003 9014
5th Prize Rs.100/-
1490 1821 2456 3423 3792
4976 5153 7903 8926 9662
6th Prize Rs.50/-
0344 1812 3472 5348 7156 8332
0372 1884 3494 5397 7347 8412
0490 1950 3499 5604 7353 8445
0634 1983 3517 5731 7372 8509
0689 1994 3518 5757 7468 8529
0711 2053 4003 5942 7560 8551
0718 2504 4041 6045 7650 8578
0894 2831 4059 6107 7679 8766
1003 2857 4270 6231 7722 8770
1050 2991 4274 6469 7777 8891
1081 3009 4323 6697 7789 9242
1090 3060 4377 6724 7800 9247
1326 3082 4460 6811 7915 9326
1370 3145 4530 6828 7916 9633
1562 3181 4579 6935 7995 9686
1699 3420 5007 7035 7998
1714 3456 5250 7058 8053

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 722320
2nd Prize Rs.7000/- 37343
3rd Prize Rs.3500/-
15878 20397 30373 38497 68721
71453 77019 80401 82435 88420
4th Prize Rs.200/-
0315 0983 1965 3514 5100
6478 6561 7438 8870 8936
5th Prize Rs.100/-
1272 2530 3365 3537 3789
5814 6312 6615 7871 9561
6th Prize Rs.50/-
0063 1661 3193 5051 6853 8504
0273 1939 3209 5154 6927 8905
0337 1969 3383 5170 6999 8957
0418 2028 3472 5273 7254 9036
0477 2209 3502 5308 7267 9039
0622 2255 3503 5311 7351 9092
0633 2295 3599 5440 7403 9095
0773 2303 3679 5471 7451 9142
0955 2307 4101 5504 7610 9254
1045 2312 4331 5545 7736 9356
1079 2321 4345 5576 8131 9402
1127 2351 4410 5597 8239 9553
1274 2577 4503 5754 8244 9593
1305 2833 4544 5795 8252 9717
1358 2922 4552 5998 8312 9832
1412 3103 4866 6550 8364
1475 3148 4930 6618 8428

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 629641
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
04477 08348 43693 45248 58818
65072 71627 72295 76216 95627
4th Prize Rs.200/-
2537 3462 4101 4262 4696
5493 5509 5745 8572 9628
5th Prize Rs.100/-
0716 1051 1593 1766 3123
4289 4892 4940 5004 9079
6th Prize Rs.50/-
0311 1867 3860 5540 7124 8963
0316 2052 4046 5578 7269 9015
0526 2434 4141 5601 7483 9115
0557 2559 4174 5702 7676 9148
0598 2626 4181 5770 7789 9155
0791 2632 4286 6337 7842 9182
0992 2810 4389 6347 7914 9218
1005 2902 4410 6421 8055 9335
1043 2988 4534 6531 8209 9338
1110 3195 4551 6576 8233 9421
1210 3273 4626 6652 8245 9613
1221 3286 4662 6668 8509 9728
1239 3330 4724 6720 8731 9739
1564 3564 4770 6748 8778 9922
1634 3734 4839 6758 8897 9977
1700 3789 4885 6854 8919
1800 3791 5284 6883 8959

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 721602
2nd Prize Rs.7000/- 63108
3rd Prize Rs.3500/-
06181 14254 24028 27908 43800
67317 78654 84615 88281 99934
4th Prize Rs.200/-
1266 2510 3006 4273 4349
5043 5631 6725 6998 8395
5th Prize Rs.100/-
2128 2350 2860 3037 3356
5073 5777 6121 7187 8493
6th Prize Rs.50/-
0169 2143 3765 4838 6758 8487
0510 2344 3768 4930 6896 8509
0627 2406 3779 5050 6912 8526
0766 2497 3816 5104 7030 8662
0850 2515 3851 5157 7050 8678
0909 2749 3895 5220 7149 8727
0987 2845 3987 5310 7273 8826
1016 2942 3999 5446 7375 9089
1138 3102 4126 5565 7440 9136
1223 3214 4182 5587 7458 9216
1234 3230 4226 5702 7600 9360
1463 3361 4232 5882 7802 9374
1822 3365 4352 5924 8066 9547
1825 3386 4360 6023 8248 9595
1864 3491 4491 6097 8258 9863
1892 3606 4666 6145 8384
1913 3717 4825 6511 8406

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 637488
2nd Prize Rs.7000/- 34274
3rd Prize Rs.3500/-
02710 06488 26193 41225 44857
47468 56565 86493 86534 89128
4th Prize Rs.200/-
0293 0652 1621 2337 2735
4815 5841 7268 7447 8982
5th Prize Rs.100/-
0485 1060 1330 1827 2248
4608 7181 7905 8717 9443
6th Prize Rs.50/-
0009 1178 3537 4986 6778 8187
0043 1181 3538 5007 6885 8199
0100 1296 3632 5208 6978 8203
0191 1325 3700 5248 7065 8229
0350 1426 3734 5295 7161 8364
0399 1506 3945 5393 7175 8519
0410 1984 4168 5473 7249 8657
0448 2171 4211 5507 7306 8665
0501 2529 4337 5538 7320 8728
0508 2593 4504 5540 7344 8822
0587 2681 4509 5829 7454 9037
0655 2762 4627 5890 7588 9226
0750 2968 4660 5947 7907 9537
0864 2986 4782 6136 7963 9574
0962 3305 4811 6164 8011 9806
1049 3443 4871 6224 8035
1100 3482 4950 6505 8175

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 598297
2nd Prize Rs.7000/- 24982
3rd Prize Rs.3500/-
05154 06087 08205 14097 22962
28366 37311 48877 93592 97895
4th Prize Rs.200/-
0788 1925 3969 4318 5717
6619 6969 8141 8405 9187
5th Prize Rs.100/-
0259 1660 1881 2488 3153
3322 3736 4458 6024 6435
6th Prize Rs.50/-
0015 1612 2800 4924 7247 8789
0158 1682 2827 4955 7275 8806
0174 1753 3069 5095 7399 8861
0195 1809 3089 5284 7473 8864
0294 1836 3519 5388 7650 8922
0370 1970 3555 5446 7798 8933
0455 2020 3618 5453 7815 9052
0746 2043 3734 5518 7883 9297
0987 2105 3829 5672 7913 9525
1044 2117 3834 5776 8021 9592
1045 2306 4133 5959 8109 9684
1060 2352 4170 6347 8166 9761
1061 2394 4340 6605 8271 9781
1240 2529 4385 6841 8484 9939
1356 2549 4417 7013 8602 9959
1439 2553 4564 7124 8603
1546 2797 4587 7231 8634

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 661149
2nd Prize Rs.7000/- 40353
3rd Prize Rs.3500/-
03339 13132 43302 47897 67594
72141 72419 74094 76782 82164
4th Prize Rs.200/-
1292 1319 1523 1690 1925
3343 4384 5123 7299 9456
5th Prize Rs.100/-
0400 0736 5427 5479 5616
6417 7551 7928 8100 9308
6th Prize Rs.50/-
0085 1500 3143 5092 6098 8076
0101 1732 3325 5120 6330 8154
0146 1791 3344 5197 6581 8307
0197 1858 3403 5361 6668 8477
0214 1922 3419 5374 6763 8520
0340 1943 3567 5423 6887 8577
0371 2016 3578 5451 6930 8625
0377 2110 3669 5626 7267 8706
0738 2182 3719 5792 7300 8850
1028 2271 4303 5799 7310 8958
1123 2475 4305 5832 7346 9517
1168 2561 4335 5867 7432 9581
1202 2577 4520 5889 7521 9840
1263 2592 4600 5944 7549 9945
1289 2669 4785 5970 7596 9971
1439 2721 4862 6006 7727
1472 3101 5072 6086 7808

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 574151
2nd Prize Rs.7000/- 80708
3rd Prize Rs.3500/-
08324 12221 16061 16618 22679
23443 41910 71187 74360 76420
4th Prize Rs.200/-
0646 1277 1339 1657 2518
3046 4846 5541 7586 7753
5th Prize Rs.100/-
0134 0496 0914 1439 1477
5435 7080 8405 9071 9661
6th Prize Rs.50/-
0027 1598 3758 5733 7277 8796
0048 1778 3763 6073 7321 8839
0076 1820 3772 6077 7666 8843
0098 1858 3915 6146 7701 8856
0160 2116 4028 6158 7769 8898
0350 2187 4096 6321 7910 9007
0366 2215 4194 6446 7926 9012
0483 2288 4366 6758 7959 9481
0690 2396 4494 6773 7984 9578
0759 2660 4529 6777 8089 9652
0795 2703 4770 6853 8150 9725
0904 2723 4843 6950 8195 9741
1019 2966 4859 6969 8334 9802
1042 3125 4952 7108 8434 9832
1111 3129 5215 7203 8488 9862
1140 3361 5419 7243 8590
1389 3580 5660 7264 8614

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 768884
2nd Prize Rs.7000/- 82422
3rd Prize Rs.3500/-
03379 07652 11346 15138 19907
28307 36999 64951 75106 91665
4th Prize Rs.200/-
1071 1189 1322 2915 3287
5291 5689 6035 9513 9827
5th Prize Rs.100/-
0169 3023 3080 3364 5238
7489 7703 7725 8063 9712
6th Prize Rs.50/-
0178 2190 4296 5480 7315 8777
0249 2315 4417 5481 7350 8840
0255 2460 4528 5503 7369 8842
0370 2492 4626 5523 7377 8870
0395 2591 4648 5682 7405 8993
0850 2917 4671 5754 7420 9250
0918 2927 4682 5765 7437 9375
0977 2960 4695 5826 7471 9639
1009 3011 4763 5828 7683 9722
1055 3027 4978 5876 7763 9778
1173 3029 5052 6077 7963 9817
1194 3034 5065 6388 7967 9829
1215 3641 5332 6478 8133 9916
1481 3785 5342 6981 8261 9943
1615 4121 5429 6982 8436 9947
2069 4141 5435 7198 8491
2141 4277 5477 7273 8708

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 867363
2nd Prize Rs.7000/- 01889
3rd Prize Rs.3500/-
18304 26662 46627 49731 75359
80907 84737 91496 94874 96888
4th Prize Rs.200/-
0634 1311 2506 3000 3694
3769 4095 4958 5161 6615
5th Prize Rs.100/-
0175 0177 1343 2967 3413
4206 5204 6541 9724 9947
6th Prize Rs.50/-
0065 1420 3488 5034 6150 8606
0086 1870 3810 5045 6248 8612
0151 1901 3820 5078 6326 8773
0225 1910 3852 5100 6338 8835
0314 1981 3987 5229 6384 8865
0463 1984 4005 5237 7009 9151
0515 2092 4032 5292 7081 9153
0574 2480 4146 5305 7187 9222
0720 2701 4333 5421 7320 9305
0818 2709 4359 5479 7331 9378
0862 2820 4456 5580 7457 9485
0904 2822 4612 5620 7475 9618
0943 2824 4659 5791 7625 9672
1006 2954 4762 5830 7903 9776
1331 3158 4881 5942 8445 9968
1351 3213 4971 6071 8496
1401 3305 4981 6119 8591

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 527306
2nd Prize Rs.7000/- 38102
3rd Prize Rs.3500/-
16682 38677 49456 51278 62155
62380 73223 73831 84826 95612
4th Prize Rs.200/-
0438 2029 2696 3868 4267
4642 5734 6051 6345 7607
5th Prize Rs.100/-
0857 1780 2592 3210 4897
5390 6767 6781 8496 8819
6th Prize Rs.50/-
0431 1852 3905 5149 7390 8393
0471 1999 3929 5163 7522 8405
0502 2108 4064 5425 7603 8477
0567 2187 4090 5471 7627 8585
0658 2218 4151 5561 7646 8754
0873 2559 4240 5605 7749 8916
0901 2692 4320 5655 7755 8953
0966 2763 4451 5705 7849 8984
1120 2788 4455 5776 7890 9155
1227 2852 4494 5815 8037 9359
1277 3114 4499 6136 8120 9361
1498 3297 4568 6299 8145 9515
1559 3363 4605 6424 8215 9758
1584 3618 4770 6545 8247 9827
1642 3781 4829 6743 8298 9830
1706 3852 4843 6887 8329
1773 3864 5044 7354 8392

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 859140
2nd Prize Rs.7000/- 72484
3rd Prize Rs.3500/-
15134 26380 37530 48197 48578
59502 61481 83333 94430 94757
4th Prize Rs.200/-
1099 3358 3481 3974 5549
5760 6004 6591 8154 8960
5th Prize Rs.100/-
1276 1541 2188 3522 5586
8392 8797 8921 9716 9722
6th Prize Rs.50/-
0018 1691 3841 5524 6872 8513
0171 2137 3852 5546 6898 8518
0347 2325 4087 5849 6968 8595
0356 2364 4246 5850 7341 8735
0375 2801 4252 5864 7527 8863
0389 2898 4418 6145 7539 9037
0392 2959 4562 6148 7607 9038
0421 3081 4650 6275 7611 9284
0573 3118 4687 6298 7831 9401
0947 3231 4708 6335 8048 9422
1110 3242 4714 6356 8090 9433
1182 3348 4856 6364 8175 9468
1192 3537 4887 6433 8218 9658
1425 3618 5085 6557 8272 9946
1437 3706 5259 6657 8332 9995
1464 3717 5296 6756 8488
1484 3752 5299 6766 8506



వరద బాధితులకు పరిహార పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో హోంమంత్రి అనిత ఉన్నారు

# సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక వేధింపుల కేసును కొట్టేసిన హైకోర్టు

**విజయవాడ, సెప్టెంబరు25, ప్రభాతవార్తప్రతినిధి:** సత్యవేడు తెలుగుదేశం బహిష్కృత శాసనసభ్యుడు కోనేటి ఆదిములానికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తనను బెదిరించి అత్యాచారం చేసారంటూ తిరుపతి జిల్లా కెవిబి పురం మండలానికి చెందిన బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆదిమూలంపై తిరుపతి నార్త్ స్టేషన్‌లో పోలీసులు కేసును నమోదు చేసారు. ఈ కేసును కొట్టేయాలంటూ ఆదిమూలం హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవల జరిగిన విచారణలో ఆయన తరపున సీనియర్ న్యాయవాది రఘు వాదనలు వినిపిస్తూ పోలీసులు ప్రాథమిక విచారణ చేయకుండా కేసు నమోదు చేసారన్నారు. మూడో వ్యక్తి ఒత్తిడితో పిటిషనర్‌పై ఆ మహిళ ఫిర్యాదు చేసారన్నారు. హనీ ట్రాప్‌గా దీనిని న్యాయవాది పేర్కొన్నారు. అత్యాచారం సెక్షన్ చెల్లదని, ఎఫ్ఐఆర్ కొట్టేయాలన్నారు. ఫిర్యాదు చేసిన మహిళ తరుపున న్యాయవాది కె.జితేందర్ వాదనలు వినిపించారు. ఆ మహిళ కుడా స్వయంగా కోర్టుకు హాజరై, ఆదిమూలంపై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోని ఆరోపణలు, ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న అంశాలన్ని అవాస్తవాలంటూ ప్రమాణపత్రం న్యాయస్ధానానికి అందజేసారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని ఎమ్మెల్యేపై కేసు కొట్టివేయాలని కోరారు. ఈ నేపథ్యంలో కేసును కొట్టివేస్తూ హైకోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# భీమిలి ఎర్రమట్టి దిబ్బల వద్ద పనులు నిలుపుదలకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ, సెప్టెంబరు25, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ జిల్లాలోని భీమిలి ఎర్రమట్టి దిబ్బల వద్ద పనులను నిలుపుదలకు హైకోర్టు ఆదేశించింది. ఇక్కడి తవ్వకాలపై ఇటీవల ఉన్నత న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలైంది. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ మత్స్యకార నాయకుడు శంకర్ ఇందుకు సంబంధించి పిల్ దాఖలు చేసారు. దిబ్బలు తవ్వుతున్న ప్రదేశం వారసత్వ సంపద పరిధిలోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. అనుమతులు లేకుండా సొసైటీ పనులు చేస్తోందని పిటిషనరన తరపు న్యాయమూర్తి వాదనలు వినిపించారు. ఈ క్రమంలో పనులు నిలపాలని జీవీఎంసీ, ఇతర సంబంధిత శాఖలకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.

# తిరుమలకు

>> మధ్యాహ్నం ఆయన తిరుపతికి చేరుకుని అలిపిరి కాలినడక మార్గంలో తిరుమలకు వస్తారు. రాత్రికి తిరుమలలోనే బసచేసి మరుసటిరోజు అక్టోబర్ 2వతేదీ బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రాయశ్చిత్త దీక్ష విరమిస్తారు.

3వతేదీ తిరుపతిలోనే వారాహిసభ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే స్వామివారి పవిత్ర లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించి అపవిత్రం చేశారనే అభియోగంపై ఉపముఖ్యమంత్రి దీక్ష చేపట్టిన విషయం విదితమే. దీక్ష విరమణకు తిరుమలకు చేరుకుంటున్నారు. ఆయన రాకకోసం టిటిడి అదికారులు అవసర మైన ఏర్పాట్లు చేపడుతున్నారు.

# ఆర్టీజీఎస్ సిఇఒగా దినేష్ కుమార్

**విజయవాడ సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్టీజీఎస్ సీఈఓ గా బాధ్యతలు చేపట్టిన ఐఎఎస్ అధికారి కె.దినేష్ కుమార్ ఏపీ ఫైబర్ నెట్ ఎండీగా ఉన్న దినేష్ కుమార్‌కు ఆర్టీజీఎస్ సిఇఒగా అదనపు బాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం ఆర్టీజీఎస్‌లో బాధ్యతలు చేపట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 26-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
నవమి మ.12.26,
పునర్వసు రా.11.33
వర్జ్యం : ఉ.8.09-9.52
దు.10.07-10.55,
(2) మ.2.57-3.45
రాహుకాలం - మ.1.30-3.00

# విశాల్ గున్నికి ఊరట

>> కేసులో ముగ్గురు ఐపిఎస్ అధికారులను నిందితులుగా చేర్చారు.

ఏ2గా ఐపిఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు, ఏ3గా కాంతి రాణా తాత, ఏ6గా విశాల్ గున్ని ఉన్నారు. వీరిపై నమోదు చేసిన కేసుల్లో నాన్‌బెయిల్ సెక్షన్లు ఉన్నాయి. దీంతో వీరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులు విచారణ పరిధిలో ఉన్నాయి.

**'దేవర' సినిమా టిక్కెట్లు పెంపు 10రోజులకే**

దేవర సినిమా టిక్కెట్లు పెంపు ఆదేశాలు కేవలం 10 రోజులకే వర్తిస్తోందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈనెల 27న విడుదలవుతున్న దేవరకు టిక్కెట్లు పెంపుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీనిపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసునువిచారించిన హైకోర్టు టిక్కెట్లు పెంపు కేవలం 10రోజులకే వర్తింపచేయాలని ఆదేశించింది.

# అసలెంత! కల్తీ ఎంత?

>> గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో, తిరుపతి అర్బన్ జిల్లాలో ఎస్పీలుగా పనిచేసిన, తిరుమల ఆలయంతో అనుబంధం ఉంది. అంతేగాక డిఐజి గోపీనాథజెట్టీ 2018 నవంబర్ నుండి 2022 ఏప్రిల్ వరకు ఆయన టిటిడి ముఖ్య నిఘాభద్రత అధికారి(సివిఎస్ఒ)గా సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం కలిగివున్నాడు. ఆలయ ఆచారవ్యవహారాలు, పవిత్రత, లడ్డూప్రసాదాల తయారీపై అవగాహన ఉంది. 2015లో తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీగా పనిచేసిన అనుభవం జెట్టీకి ఉంది. ప్రస్తుతం కడపజిల్లా ఎస్పీగా ఉన్న వి.హర్షవర్ధన్ రాజు 2024 మేనెలలో ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు. కొద్దినెలలే తిరుపతిలో ఆయన పనిచేసినా తిరుమల ఆలయంతో అనుబంధం కలిగి ఉన్నాడు. ఆలయంలో భద్రత, పాలనపై కొంతవరకు పట్టుకలిగి వున్నాడు. ఈ నేపథ్యంలో ముగ్గురు ఐపిఎస్ అధికారులు సిట్ బృందం బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో గత ఐదేళ్ళలో జరిగిన పలు రకాల అంశాలపై, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు, ఆలయాల నిర్మాణం, తాజాగా వివాదాస్పదమైన లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఘటనపై టెండర్లు కేటాయించినప్పటి నుండి నెయ్యి సరఫరా చేసిన రోజుల వరకు సమగ్రంగా దర్యాప్తు చేపట్టనున్నారనేది టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది.

ఈ వ్యవహారంలో కీలకంగా గత టిటిడి ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్లతోబాటు కొందరు మాజీ సభ్యులను, టిటిడిలో బాధ్యతగల అధికారులను, కొనుగోళ్ల కమిటీలో ఉన్న అధికారులను విచారణ చేస్తారనేది ఇప్పుడే సంచలనంగా మారింది. మరీ సిట్ బృందం వీరందరికీ నోటీసులు ఇస్తే ఎంత వరకు విచారణకు హాజరై సహకరిస్తారనేది కూడా కొంత ఆసక్తికర అంశంగా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలో కోట్లాదిమంది హిందు భక్తుల మనోభావాలు దెబ్బతీసిన లడ్డూలకు కల్తీనెయ్యి ఘటనపై విచారణ చేస్తారా?అనేది కూడా సందిగ్ధంగా మారింది. పవిత్రంగా భావించే దేవుని లడ్డూప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు, చేపనూనె, ఇతరత్రా శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలపై దర్యాప్తు మొదలుపెడితే ఎంతవరకు డొంక కదులుతుందనేది వేచిచూడాల్సిందే.

**ఎఆర్ డైరీపై తిరుపతిలో పోలీసుకేసు**

ఇప్పటికే లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు నూనె కల్తీచేసి వాడారనే దుమారం రేపిన నేపథ్యంలో కల్తీనెయ్యి సరఫరా చేసిన తమిళనాడులోని ఏఆర్ డైరీపై బుధవారం టిటిడి తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తిరుమలకు ఏఆర్ డైరీ యాజమాన్యం టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరాచేసిందని టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 10లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఎఆర్ డైరీకి ఈ ఏడాది మే 15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20,25 తేదీలతో బాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా చేసిందన్నారు. ఇందుకు జులై 22,23,27తేదీల్లో ఆ డైరీకి షోకాజ్ నోటీసులు జారీచేశామన్నారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ చేయలేదని ఎఆర్ డైరీ సెప్టెంబరు 4వతేదీ టిటిడికి సమాధానం తెలియజేసిందన్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన ఎఆర్‌డైరీపై కేసు నమోదుకు తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేశామని జిఎం మురళీకృష్ణ తెలిపారు. సిట్ బృందం ఏర్పాటుసమయంలో టిటిడి స్పందించడం ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే.

## వార్తాఫలం

**మేషం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలకు శ్రీకారంచుడతారు. శుభవార్తలు.

**వృషభం :** సంతానంనకు నూతన ఉద్యోగ, విద్యావకాశాలు దక్కుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కర్కాటకం :** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** శ్రమకు తగిన ఫలితం కష్టమే. బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెట్టినా జీవిత భాగస్వామి సాయంతో పూర్తిచేస్తారు.

**తుల :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** సంతానం నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. షేర్లు భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** విద్యార్థులకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటా బయటా మీదే పైచేయిగా వుండును.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. వివాహ యత్నాలు కొంతవరకు కలిసివస్తాయి.

**కుంభం:** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మీనం :** కుటుంబంలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. మాట పట్టింపులు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు

## ఇది మంచి ప్రభుత్వం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



మేలచ్చూరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, పక్కన కలెక్టర్ వెంకటేశ్వర్

**శ్రీకాళహస్తి రూరల్,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** ప్రభుత్వం దీపావళి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనున్నట్లు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి మండలంలోని మేలచ్చూరు గిరిజన కాలనీలో 'ఇది మంచి ప్రభుత్వం 'కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వరన్ హాజరయ్యారు. కార్యక్రమాలను మండలాభివృద్ధి అధికారి రఫీఖాన్ ఏర్పాటు చేసారు. పేద ప్రజల ఇంట సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించి బాసట లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కలెక్టర్ వెంకటేశ్వరన్ అన్నారు. ప్రభుత్వం గురించి, పాలకులు అధికారులు కాదు. జనం చెప్పాలని శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి అన్నారు. మేలచ్చూరులో ఉట్టుపక్కల పది గ్రామాలకు సంబంధించిన ప్రజలతో బహిరంగ సమావేశం ఏర్పాటు చేసారు. వంద రోజుల్లో ప్రజలే 'ఇది మంచి ప్రభుత్వం' అని చెబుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు మంచి నాయకుడు అని విశ్వసించి ఆయనకు తిరుగులేని విధంగా 161 స్థానాలతో రాజ్యాధికారం అప్పగించారన్నారు.

శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని దళిత, గిరిజనులు నోరులేని దేవుళ్ళని తన తండ్రి గోపాలకృష్ణారెడ్డి అనే వారని మేలచ్చూరులోని గిరిజనులకు అండగా ఉంటానని సుధీర్‌రెడ్డి వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మండలానికి పంచాయతీల్లో అభివృద్ధి చేయటానికి రూ. 2కోట్లు మంజూరు చేసారన్నారు. గ్రామాల్లో రోడ్లు, శ్మశాన వాటికల ఏర్పాటుకు వినియోగిస్తున్నట్లు వివరించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉంటూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. వంద రోజుల్లో తాను మూడు హాస్టళ్ళకు తన సొంత నిధులతో ఆధునీకరించామన్నారు. తాము అధికారం చేపట్టిన వంద రోజుల్లో విజయవాడలో ఊహాతీతంగా వరదలొచ్చాయని ఏడు పదులు దాటిన దేశం నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బొల్డెజర్ ఎక్కి వరద సహాయక చర్యల్లో పాల్గొనటం ప్రజల పట్ల ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వమేలచ్చూరు గ్రామానికి చెందిన గిరిజనులు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారని వారి భూ సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కరిస్తామని శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అసైన్ భూముల వివాదాలను నెల లోపు పరిష్కరించుటకు కలెక్టర్ భరోసా ఇవ్వటం ఎంతో సంతోషం కల్గించిందన్నారు. ఈ ప్రాంతాల్లో సేవ్ ద క్రాప్ కింద 30 బోర్లు మంజూరు చేయాలని ఎంఎల్‌ఏ కలెక్టర్‌ను కోరారు. ఓ వైపు గ్రామాల అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధిని పరిగణలోకి తీసుకొని నిరుపేదల ఆకలి తీర్చటానికి తక్కువ ధరలకు అల్పాహారం, ఆహారం అందిస్తున్నట్లు వివరించారు. ఏర్పేడు,

రేణిగుంట ప్రాంతాల్లో అన్నా కాంటిన్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డెప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల లక్ష్యం అన్నారు. మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఉచిత బస్సు ప్రయాణాన్ని త్వరలోనే అమలు చేస్తారని ఎంఎల్‌ఏ ప్రకటించారు.

ఈ ప్రాంతంలో ఎస్ ఎస్ కెనాల్‌కు సంబంధించిన 2.38 ఎకరాల భూ సమస్యను కలెక్టర్ పరిశీలించాలన్నారు.



# అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు

## - మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలను సంతృప్తి స్థాయిలో పూర్తి చేయడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం కడప జిల్లా పరిషత్ ప్రాంగణంలో రూ.454.50లక్షల జడ్పీ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జడ్పీఛైర్‌పర్సన్ జేష్టా శారదా, కడప కమలాపురం ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, కృష్ణచైతన్యరెడ్డిలు హాజరయ్యారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో అన్ని రంగాల్లో జరిగిన అభివృద్ధిని విశ్వసనీయంగా ప్రజలకు తెలపడం జరుగుతోందన్నారు. డీఎస్సీ ఉద్యోగాల నోటిఫికేషన్ల మాట నిలుపుకున్న ప్రభుత్వమన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పురోభివృద్ధి వైపు నడిపించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## నాణ్యతతో పెరిగిన లడ్డూల అమ్మకాలు

### భక్తుల నుండి అనూహ్య స్పందన



**తిరుమల,సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన లడ్డూప్రసాదం నాణ్యత,రుచి పెరగడంతో గత నాలుగురోజులుగా లడ్డూల అమ్మకాలు పెరిగాయి. రోజుగా వరుసగా 3.50లక్షలు లడ్డూలను భక్తులు కొనుగోలుచేశారని టిటిడి గణాంకాలు. తెలుగురాష్ట్రాల్లోనేగాక దేశవ్యాప్తంగా హిందూ భక్తులు తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుంటారు. ఇలా దర్శనం చేసుకున్న ప్రతి భక్తుడు తమవెంట లడ్డూలను తీసుకెళ్ళి బంధువులకు, స్నేహితులకు పంచి పెట్టి శ్రీవారి నామం, గోవిందనామం ఉచ్చరణ చేస్తారు. అలాంటిది లడ్డూల తయారీలో నాణ్యతతో నెయ్యి వినియోగం, రుచిగా ప్రసాదాలు తయారుచేయడంతో గత నాలుగురోజుల్లో 14లక్షల లడ్డూలు అమ్ముడుపోయాయని టిటిడి వెల్లడించింది. వరుసగా 19వతేదీ 3.59లక్షల లడ్డూలు, 20న 3.17లక్షల లడ్డూలు, 21న 3.67లక్షల లడ్డూలు, 22న 3.60లక్షల లడ్డూలు. 23న 3.50లక్షలు లడ్డూలు, 24న 3.10లక్షలు, 25న 3.20లక్షల లడ్డూలు ఇలా రోజుకు సరాసరి 3.50లక్షల లడ్డూలు విక్రయాలు జరిగాయి. మరీ రానున్న రోజుల్లో భక్తుల సంఖ్య పెరిగితే ఇంకా అదనంగా లడ్డూలు అవసరమవుతాయి. ఆ దిశగా టిటిడి అధికారులు ఆలోచన చేస్తారా?అనేది భక్తుల్లో వినిపిస్తున్న వాదనలు.

# వంద రోజుల పాలన కంటే, 'వరద' రోజుల పాలన భేష్

## ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు



వరద ముంపు ప్రాంతాల్లో పర్యటన చేస్తున్న ముఖ్యమంత్రి (ఫైల్‌ఫోటో)

**సచివాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 100రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా సాగిన పరిపాలనపై రాష్ట్రంలో జరుగుతున్న చర్చలో వరద రోజుల్లో ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించిన తీరుతో ప్రజాభిమానాన్ని పొందారని తెలుసు_ంది. రాష్ట్ర ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఒక ప్రజా ముఖ్యమంత్రి పనితీరుతో ప్రజాభిమానాన్ని పొందారని తెలుస్తుంది. ముఖ్యమంత్రి హోదాలో వరద నీటిలో వర్షాలు పడుతున్నా స్వయంగా బాధితులకు అండగా ఉంటూ నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. అదే సందర్భంగా అధికారులు తప్పనిసరిగా సహకరించాలి కాబట్టి పరిస్థితి విషమం కాకముందే చర్యలు చేపట్టారు. మరి ముఖ్యంగా చంద్రబాబు నాయుడు ను ఆదర్శంగా తీసుకొంటూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎమ్మెల్యే, నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు చేయూత ఇవ్వడం జరిగింది. దాదాపు పది రోజులపాటు రాత్రి, పగలు తేడా లేకుండా బాధితులు రక్షణ చర్యలు, వారి బాగోగులు చూసుకొంటూ సొంత మనుషులను చూసిన విధంగా ముఖ్యమంత్రి కష్టాలు రాష్ట్ర ప్రజలు చూశారు. బాధితులకు జరిగిన ఆర్థిక, వ్యాపార నష్టాలను తొలగించాలన్న కృషిని రాష్ట్ర ప్రజలు కొనియాడుతున్నారు. గతంలో వరద బాధితులకు తూ తూ మంత్రంగా బియ్యం, పప్పులు ఇచ్చి చేతుల దులుపుకోవడం తెలిసిందే. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు భిన్నంగా ఈసారి అన్ని విభాగాల ద్వారా ఆదుకునే తీరు, ప్యాకేజి ప్రకటించిన విధి విధానాలను ప్రజలు స్వాగతించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హుదూద్ తుఫాన్ ఎదుర్కొన్న అనుభవం ఆకారణంగా దెబ్బతిన్న నగరాన్ని పునరి ్నంచిన తీరు ప్రజలు చూశారు. అందుకే 100రోజుల పాలన కంటే వరద బీభత్సం ఉన్న రోజుల్లో ముఖ్యమంత్రి పాలన భేష్ అంటూ ఆనందాన్ని పంచుకుంటున్నారు.

ఇలా రాష్ట్రాభివృద్ధికి, ప్రజా కష్టాలపై అనునిత్యం తపించే ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో పుట్టడం, ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు. ఇప్పటికే ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి వివిధ రాష్ట్రాల, దేశాల ప్రజాప్రతినిధులు సైతం కితాబిచ్చారు. ఇది ఏపి ప్రజలు చేసుకొన్న పుణ్యఫలితంగా భావించి సన్మానాలు చేసేందుకు

# విభజనం చట్టం కింద పదేళ్లలో రాష్ట్రానికి ఇచ్చిన నిధులు రూ.35,491 కోట్లు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్పెషల్ కేటగిరి పాకేజీకి రూ.15,82కోట్లు, విభజన చట్టం కింద గత పదేళ్ళలో రూ.35,491 కోట్లు విడుదల చేపినట్లు కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. విజయవాడకు చెంది ఆర్టీఐ కార్యకర్త ఇనుగంటి రవికుమార్ అడిగిన పమాచారానికి కేంద్ర ఆర్థికశాఖలోఇ ఎక్స్పెండిచర్ విభాగం ఆ వివరాలు వెల్లడింది, 201‘-19లో ఈఏపీ ప్రాజెక్టుల కింద 2015-20 మధ్య రుణానికి సంబంధించి వడ్డీ కింద రూ.15,18 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొంది, ఏపీఆర్‌ఏ చట్టంలోని రిసోర్స్ గ్యాప్ కింద రూ.16,078 కోట్లు, 7 వెనుకబడిన జిల్లాలకు 2014 నుంచి 2020 వరకు రూ.15,147 కోట్లు ఇచ్చినట్టు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

# తిరుమల విద్యాసంస్థల విరాళం రూ. కోటి 52లక్షలు

## - తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కాతేరుతిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు ఒక కోటి రెండు లక్షల 600 రూపాయల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజయవాడలో అందజేసినట్లు తెలిపారు. తిరుమల విద్యా సంస్థల ఉద్యోగుల వేతనం నుండి మొత్తం రూ.25 లక్షల 49,628 రూపాయలు, తిరుమల విద్యా సంస్థల విద్యార్థులు విరాళంగా ఇచ్చిన మొత్తం 76 లక్షల 50వేల 972, గతంలో తిరుమల యాజమాన్యం 50 లక్షల రూపాయలను అందజేయగా దీనితో తిరుమల విద్యా సంస్థల నుండి సీఎం రిలీఫ్ ఫండ్‌కు మొత్తం ఒక కోటి యాభై రెండు లక్షల 600 రూపాయలు అందించడం జరిగిందన్నారు.

దీనికి సహకరించిన విద్యార్థులకు, సిబ్బందికి, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ డైరెక్టర్లు కె.సత్యనారాయణ, ఎస్.సాయిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటనలో మంత్రి కె.శ్రీనివాస్

## న్యూయార్క్‌లో పలుదేశాల వాణిజ్య ప్రతినిధులతో చర్చలు

**సచివాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** ఏపి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిరూ ్మలన, ప్రవాసాంధ్రుల సాధికారిత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అమెరికాలోని న్యూయారు ్కలో పలు దేశాలకు చెందిన వాణిజ ్య, ఎన్జీవో సంస్థలకు (యుకె, ఆస్ట్రేలియా, అమెజాన్ ఫారెస్టు మొదలైనవి) చెందిన ప్రతినిధులతో సమావేశమయ్యారు. జనరల్ అట్లాంటిక్ ఫౌండేషన్ ప్రతినిధి కారా బారె ్నట్, ములగో ఫౌండేషన్స్ సిఈఓ కెవిన్‌స్టర్, బియాండ్ నెట్ జీరో ఛైర్మన్ లార్డ్ జాన్ బ్రౌన్ తదితరులతో చర్చలు జరిపారు. వివిధ వాణిజ్య, పెట్టుబడి అవకాశాల గురించి వారి మధ్య చర్చ సాగింది. రైతుల సంక్షేమం మరియు వాతావరణ మార్పుల నియంత్రణ కార్యకలాపాల కోసం ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టాల్సిన కార్యాచరణ గురించి వారు ప్రధానంగా చర్చించారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గధామం అని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అన్నిరకాల సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించే దిశగా సాగుతుందని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మెరుగైన

# సూపర్‌సిక్స్ అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

## - వందరోజుల్లో ఏం సాధించారని కాంగ్రెస్ నేతల వినూత్న నిరసన

**తిరుపతి,సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రభుత్వం పథకాల అమలులో ఘోరంగా వైఫల్యంచెందిందని తిరుపతి జిల్లా కాంగ్రెస్‌నేతలు విమర్శించారు. సూపర్‌సిక్స్ పథకాలు ఎత్తిపోయాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చలేదని ఘాటుగా స్పందించారు. ప్రభుత్వం ఏర్పాటై పాలనచేసి వందరోజులపైగా కావస్తున్నా ప్రజలను నమ్మించి మోసం చేయడంలో ఘనకార్యం సాధిస్తున్నారని దుయ్యబట్టారు. సూపర్‌సిక్స్ పథకాలు అమలుచేయకుంటే ప్రజలే తిరగబడుతారని కాంగ్రెస్ నేతలు అన్నారు. పిసిసి రాష్ట్రకమిటీ పిలుపుమేరకు బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు అధ్యక్షతన పిసిసి ప్రధాన కార్యదర్శి ఈదె సుధాకర్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి వెంకటనరసింహులు, ఎస్సీ విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు సింధుజ, మాజీ ప్రధాన కార్యదర్శి భారతి, తిరుపతి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు చేతుల్లో ప్లేట్లను పట్టుకుని వాయిస్తూ రెండు గంటల పాటు వినూత్నరీతిలో థాలీబజావో నినాదంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపి నేతలు జనం ఓట్లకోసం సూపర్‌సిక్స్ పథకాలు హామీ ఇచ్చి గద్దెనెక్కారని, ఇప్పుడు ఏకంగా వాటిని మరచిపోతున్నారన్నారు. అధికార ప్రభుత్వంలోని నేతలకు అవి గుర్తుచేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి కలెక్టర్ కార్యాలయాల వద్ద వినూత్నరీతిలో నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. వందరోజుల్లో సూపర్‌సిక్స్ పథకాలు అమలుచేస్తామని చెప్పిన నేతలు ఇప్పటికీ 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 1,500రూపాయలు , నిరుద్యోగులకు ప్రతినెలా 3వేల రూపాయలు, రైతులకు సంవత్సరానికి




20వేల రూపాయలు ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, చదువుకునే ప్రతి పిల్లవాడి తల్లి అకౌంట్‌కు 15వేల రూపాయలు ఇలా అన్నీ ఉత్తుత్తి హామీలుగానే మార్చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఎన్‌డిఎ కూటమి నేతలు నామినేటెడ్ పోస్టుల కోసం ఆసక్తిచూపుతున్నారేగానీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై గుర్తులేకపోతోందని కాంగ్రెస్‌నేతలు తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు అధ్యక్షతన పిసిసి ప్రధాన కార్యదర్శి ఈదె సుధాకర్‌రెడ్డి ఎద్దేవాచేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలుచేయకపోతే ప్రజల తిరుగుబాటు మొదలవుతుందని అన్నారు.

# వరద బాధితులకు సుప్రీంకోర్టు న్యాయవాదుల విరాళం

**విజయవాడ సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ వరద బాధితులకు విరాళాల వెల్లువ కొనసాగుతోంది. ఇప్పటికే అనేక మంది రాజకీయ సినీ ప్రముఖులు పారిశ్రామికవేత్తలు, పలువురు ప్రముఖులు తమ వంతు సహాయాన్ని అందజేశారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళాల చెక్కులను అందజేశారు కూడా తాజాగా ఏపీ వరద బాధితులకు సుప్రీంకోర్టు తెలుగు న్యాయ వాదులు విరాళం అందజేశారు. దాదాపు రూ.15 లక్షలు విరాళంగా ఇచ్చారు. బుధవారం నాడు డిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్‌ను కలిసి తెలుగు న్యాయవాదులు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది వై .రాజగోపాల్ రావు మాట్లాడుతూ విజయవాడ వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం అందించామని తెలిపారు. డిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్‌ను కలిసి చెక్కులను అందజేశామన్నారు. ప్రభుత్వం వరదల్లో చక్కగా పనిచేసి ప్రజలకు ఆదుకుందని కొనియాడారు. దాదాపు 15 లక్షలరూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధికివిరాళం అందించినట్లు తెలిపారు. విరాళం అందించిన వారిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చల్లా కోదండరాం రూ. 5లక్షలు, వై రాజగోపాలరావు రూ.2 లక్షల, దామా శేషాద్రి నాయుడు లక్ష, ఆర్ ఆనంద్ పద్మనాభన్ రూ.75వేలు, అల్లంకి రమేష్ రూ50 వేలు , ఉదయకుమార్ సాగర్ శెట్టి రూ.50 వేలు విరాళంగా అందజేశారు.

# రథం దగ్ధం కేసులో ఒకరి అరెస్టు

**కణేకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలంలోని హనకనహాళ్ గ్రామంలోని రథానికి నిప్పంటించిన ఘటనను పోలీసులు ఛేధించారు. అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు బొడిమల్ల ఈశ్వర్‌రెడ్డిని అరెస్టు చేశారు. జిల్లాఎస్పీ పి.జగదీష్ జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ ఘటనపై విలేఖర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Rc.No.2205/2024/TO, T.N.No.05/2024-25/TO, తేది: 18.09.2024
... https://tender.apeprocurement.gov.in ... ఫోన్: 9440168997.
DIPR.No.14113/CL/Advt/1/1/2022-23, తేది: 25.09.2024

# తిరుమల ప్రతిష్ట మంట గలిసేలా రాజకీయాల్లోకి లాగారు :మాజీ మంత్రి కొడాలి నాని

## - చంద్రబాబు దేవుని పేరుతో అనుచిత రాజకీయాలుచేస్తున్నారు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ప్రతిష్ట మంట గలిసేలా ఆలయాన్ని రాజకీయాల్లోకి ముఖ్యమంత్రి చంద్రబాబు లాగారని మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యానించారు. చంద్రబాబును దేవుడు క్షమించడన్నారు. చంద్రబాబు హయాంలో కూడ నాణ్యత లేని నెయ్యి ట్యాంకర్లు వెనక్కి వెళ్ళాయని, మా హయాంలో కూడ నాణ్యత లేని నెయ్యి ట్యాంకర్లు వెనక్కు వెళ్ళాయని తెలిపారు. సిఎంగా చంద్రబాబు ఉన్న సమయంలో తాజాగా నెయ్యి ట్యాంకర్లు వెనక్కి వెళ్ళాయని ఈ నెయ్యిని కూడ వాడలేదన్నారు. గతంలో కొన్ని వందలసార్లు ఇలానే నెయ్యిని వెనక్కి పంపడం జరిగిందన్నారు. వైసిపి హయాంలో నెయ్యి క్వాలిటీ లేదని 18 సార్లు ట్యాంకర్లు వెనక్కి పంపడం జరిగిందన్నారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఇదంతా చేస్తున్నారన్నారు. జగన్‌ను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు తిరుమలను రాజకీయాల్లోకి తీసుకువచ్చారన్నారు. చంద్రబాబుకు బుద్ధి రావాలని, ప్రసాదంలో ఏ తప్పు జరుగలేదని భక్తులకు తెలియాలన్నారు. ఇప్పటి వరకు అలాంటివి జరగలేదన్నారు. దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసేందుకు దిగరాజారారని విమర్శలు గుప్పించారు. రాజకీయాల కోసం స్వామిని చంద్రబాబు రోడ్డుకు ఈడ్చారనివ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఎన్నిసార్లు గుండు చేయించుకున్నారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. వేంకటేశ్వర స్వామిని మతాలతో చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జగన్‌ను ఎదుర్కోవాలంటే చంద్రబాబు డైరెక్ట్‌గా రావాలన్నారు. చంద్రబాబు, లోకేష్ సిట్ అంటే సిట్ అనే పోలీస్ ఆఫీసర్‌తో సిట ఏర్పాటు చేశారని ఎద్దేవా చేవారు. మతాలను, కులాలను విచ్ఛిన్నం చేసే పెద్ద కుట్రగా తాము భావిస్తున్నామని, దీనిపై ఎలాంటి ఎంక్వైరీకైనా సిద్ధంగా ఉన్నామన్నారు.

# శివయ్య సన్నిధిలో శాంతి హోమాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం భక్తి శ్రద్ధలతో 'శాంతి హోమాలు, అభిషేకాలు' నిర్వహించారు. ఆలయార్చకులు, అధికారులు అందించిన సమాచారం మేరకు శివయ్య జన్మదిన నక్షత్రం ఆరుద్ర సందర్భంగా శాంతి అభిషేకాలు జరిపారు. ఆలయంలోని 16కాళ్ళ మండపం వద్ద శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు హోమాలు ఏర్పాటు చేసారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు. ఆలయ ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సంకల్పంతో శాంతి పూజలు జరిపారు. ఇక్కడ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పూజలు నిర్వహించగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా కలశ స్థాపన గావించారు. ఉదయం నుంచి 16కాళ్ళ మండపంలో పండగ వాతావరణం ఏర్పాటు చేసారు. అచ్యుత రాయ మండపాన్ని పూలతో ముస్తాబు చేసారు. అరటి చెట్లతో మామిడి తోరణాలతో ముస్తాబు చేసారు. హోమగుండం రూపొందించారు. కలశ స్థాపన గావించారు. వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా పౌరోహితులు, అభిషేక గురుకుల్స్ కార్యక్రమాలను నిర్వహించారు. అయితే శాంతి హోమాన్ని ఎందుకు నిర్వహించారన్నది చర్చనీయాంశంగా మారింది. పది రోజుల క్రితమే ఆలయంలో పవిత్రోత్స వాలను నిర్వహించి ఏడాదిలో జరిగిన తప్పిదాలకు నివృత్తిని కోరారు.

pnb Housing Finance Limited
Ghar Ki Baat
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ... 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద ...

| క్ర. సం. | రుణ ఖాతా నం. | రుణగ్రహీత/లు ... |
| --- | --- | --- |
| 1. | HOU/VJW D/0422/98 4451, B.O.: విజయవాడ | శ్రీ ఆలమంద వీర సత్యనారాయణ S/o ... ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534001 ... 7-173 వినాయక్‌నగర్, చాటపర్రు రోడ్ ... ఆంధ్రప్రదేశ్-534002 ... |

ప్రదేశం : ఏలూరు, తేది: 21.09.2024

వార్త

లోభగుణం, మోహత్వం కారణంగా అవగాహనా శక్తి మరుగునపడుతుంది. తెలివితేటలు తప్పుదారి పడతాయి. జ్ఞాపకశక్తి గందరగోళంగా తయారవుతుంది.

-డిఒ సెన్నెల్

# ప్రజారోగ్యానికి 'కల్తీ'!

దేశంలోకల్తీ అంతకంతకు పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పాలల్లో కల్తీ, తినే పప్పులోకల్తీ, ఉప్పులో కల్తీ, కారంలో కల్తీ, విత్తనాల్లో కల్తీ, ఎరువుల్లో కల్తీ చివరకుప్రాణాపాయం నుండికాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. ఇదిఅది అని కాదు. ఎక్కడ చూసినా కల్తీమయం అయిపోతున్నది. స్వచ్ఛమైన సరుకులు దొరకడం గగనమైపోతున్నది. తాజాగా సాక్షాత్తు కోట్లాది మందికి ఇలవేల్పు దేవుడు తిరుపతి వెంకన్న కూడా ఈ కల్తీ రాక్షసి నుంచి తప్పించుకోలేకపోయారు. ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి ప్రసాదం లడ్డూలో కల్తీ జరిగిన విషయం బయటకు రావడంతో దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కలవరపరిచింది. దానిపై సమగ్ర దర్యాప్తునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది. కారకులు ఎవరైనా కఠినంగా శిక్షించి తీరుతామని పాలకులు ప్రకటించారు. మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్న ఈ కల్తీని అరికట్టేందుకు పాలకులు తీసుకున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వడంలేదు. ఈ యేడాది ఫిబ్రవరిలో బ్రాండెడ్ కంపెనీ పేరుతో నాసిరకం సరుకులతో అందమైన ప్యాకెట్లుగా తయారు చేసి మార్కెట్‌కు విడుదల చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ శివారు ప్రాంతంలో ఈముఠా పేరుమోసిన బ్రాండెడ్ కంపెనీల పేరుతో నాసిరకం సరుకులతో తయారు చేస్తున్న టీపొడి, కొబ్బరినూనె లాంటి వాటిని పోలీసులు సీజ్ చేశారు. దాదాపు రెండు కోట్ల రూపాయలకుపైగా విలువైన ఈ నాసిరకం సరుకులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అదే కాదు, గతంలో ఎన్నోసార్లు అలా పట్టుబడ్డాయి. కల్తీకి, అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండలేదు. అందుకే పెరుగుతున్న అవినీతికి, రెట్టింపు స్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. ఫలితంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వాస్తవంగా ఆహార కల్తీ నిరోధక చట్టం 1994 ప్రకారం కఠిన శిక్షలను నిర్దేశించినా అవి అమలుకు నోచుకోవడం లేదనేచెప్పొచ్చు. ప్రజలకు పరిశుభ్రమైన స్వచ్ఛమైన ఆహారం అందేలా చూడడం పాలకుల బాధ్యత. నిత్యావసర ధరలు అదుపు లేకుండా పెరుగుతుండడంతో కొందరు దుకాణుదారుల మధ్య పోటీపెరిగి కల్తీకి పాల్పడుతూ తక్కువ ధరలకే సరుకులువిక్రయిస్తున్నారు. మరోవైపు సిద్ధంచేసిన ఆహారంవైపు ఎక్కువ మంది మొగ్గుచూపుతున్నారు. ఈ ఆహార పదార్థాల తయారీలో ముఖ్యంగా తినుబండారాలలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనికాల రంగులను ఉపయోగిస్తున్నారు. మొత్తం మీద కల్తీ కారణంగా భారత్‌లో పదికోట్ల మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల వెల్లడించింది. 2030నాటికి ఆ సంఖ్యపదిహేను కోట్లకు చేరుకుంటుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పదిమందిలో ఒకరు కలుషిత ఆహారంవల్ల అనారోగ్యానికి గురవుతున్నట్లు డబ్ల్యుహెచ్ఒ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అంతేకాదు కల్తీకారణంగానే దాదాపునాలుగు లక్షల ఇరవై వేలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అందులో ఎక్కువగా ఐదేళ్లలోపు చిన్నారులే ఉండడం ఆందోళనకరం. కల్తీతో ప్రధానంగా అతిసారం, కేన్సర్లు దాదాపు రెండువందల రకాలసమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సమస్య ఇంత తీవ్రరూపం దాల్చి విలయతాండవం చేస్తున్నా పాలకులు అవసరం మేరకు శ్రద్ధపెట్టి చర్యలు తీసుకోవడంలేదు. అప్పుడప్పుడు పోలీసుల దృష్టికి వచ్చిన సందర్భాల్లో దాడులు జరుగుతున్నాయి. ఇది రానురాను పెరగడం ఆందోళన కలిగించే అంశం. పశువుల్లో కృత్రిమంగా పాల ఉత్పత్తిని పెంచేందుకు అత్యంత ప్రమాదకరమైన ఆక్సోడోసిన్ ఇంజెక్షన్‌లు విచ్చలవిడిగా వాడుతున్నవైనం అప్పుడప్పుడు బయటపడుతూనే ఉంది. గతంలో ఒకటి, రెండుసార్లు పెద్దఎత్తున బయటపడినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీమళ్లీ పునరావృతం అవుతుంది. ఈ ఇంజెక్షన్ చేయడంవల్ల గేదెలు, సహజంగా ఇచ్చేపాలకంటే రెట్టింపుస్థాయిలో పాలు ఇస్తాయని అంటున్నారు. ఈ ఇంజెక్షన్‌లిచ్చిన గేదెల పాలుతాగితే హార్మోన్ల సమతుల్యం దెబ్బతింటుందని, చిన్నతనంలోనే మోకాళ్ల సమస్యలు తదితర శారీరక రుగ్మతలు సంభవించే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెపుతున్నారు. ఇక నూనెల్లో కల్తీగురించి ఎంత తక్కువ మాట్లాడితే అంతమంచిదేమో. పశుకళేబరాల నుంచి తీసిననూనె నిరాటంకంగా సరఫరా అవుతున్న విషయం అనేకసార్లు బయటపడింది. రంగారెడ్డిజిల్లా శంషాబాద్ మండలపరిధిలో ఏకంగా కర్మాగారాన్నే నిర్మించి పశుకళేబరాల నుంచి నూనెతీసి సరఫరాచేస్తున్న ముఠాను గ్రామస్తులే పోలీసులకు పట్టించారు. నిరుపేదల దగ్గర నుంచి కోటీశ్వరుల వరకు నిత్యంవాడే కాఫీ, టీపొడుల్లో కూడా భారీఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. ఇందులో జీడిమామిడి కాయ పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టిన పొడిని కలుపుతున్నారు. కొన్నిప్రాంతాల్లో ఇనుపరజను కూడా కలుపుతున్నట్లు సమాచారం. అందువల్ల తూకం బాగా పెరిగే అవకాశముంది. ఇలాంటి టీపొడులు వాడితే దానివల్ల తొలి దశలో అజీర్ణంతోప్రారంభమై క్రమంగా అల్సర్‌గా మారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదముందని డాక్టర్లు చెబుతున్నారు. నిత్యావసర వస్తువుల్లో కూడా కల్తీ అదుపు లేకుండాపోతున్నది. నకిలీ నాసిరకంమందులు కూడా విస్తరించిపోతున్నాయి. వీటి నియంత్రణ విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇప్పుడు తాజాగా కల్తీ సాక్షాత్తు తిరుపతి వెంకటేశ్వరస్వామినే చుట్టుముట్టింది. ఇప్పటికైనా పాలకులు ఈకల్తీని నిరోధించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. ఈభారమంతా పాలకుల పైనే వేయకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు ఈకల్తీని నిరోధించేందుకు నడుం కట్టాలి. సమష్టిగా కల్తీపై పోరాటం చేస్తేతప్ప అరికట్టడం సాధ్యం కాదు.

ప్రయత్నించండి, ఆపేక్షించండి, అన్వేషించండి, కానీ లొంగిపోకండి.



మహాత్మాగాంధీ

అపజయం అంచుల వరకు పోకుండా లభించే విజయంతో పులకింత ఉండదు.



విలియం పెటర్

# ప్రజావాక్కు



### మద్యం పాలసీలో మార్పులు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న మద్యం పాలసీ ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో కొత్త లిక్కర్ పాలసీ రూపకల్పనపై ప్రభుత్వ మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుచేసిన సందర్భంగా రాష్ట్రప్రజల ప్రయోజనాల దృష్ట్యా పాలసీ రూపకల్పనలో మార్పులు చేస్తూ పూర్తి పారదర్శకత కలిగిన మద్యం పాలసీ తయారు చేసి నియమ నిబంధనలు వందశాతం అమలు జరిగేలా చూడాలి. ముఖ్యంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేటప్పుడు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. విద్యాలయాలు, దేవాలయాలు, ఆస్పత్రులకు కనీసం ఒక కిలో మీటర్ దూరంలో ఉండేలా చూడాలి. జనావాసాలు, రద్దీ ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలు తీవ్రసమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈవిషయంలో కచ్చితంగా ప్రజాభిప్రాయ సేకరణ జరిగేలా చూడాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### యదార్థవాది లోక విరోధి

ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన వారు పాలన సక్రమంగా చేయడం లేదు. అసలు ఎన్నికలనేవే సక్రమంగా జరగడంలేదు. అన్నీఅవకతవకలు, మోసాలు, నిత్యావసర ధరలు, నిరుద్యోగం, అత్యాచారాలు, ఆరాచకాలు, ప్రభుత్వ ఆస్తులఅమ్మకాలు, ప్రతిపక్ష నాయకులకు వేధింపులు, నిర్బంధాలు, ఘరానా మోసగాళ్ల దోపిడీలు, రోజురోజుకి పెరిగిపోతున్నాయి. వీటితోపాటు దేశానికి అప్పులా పెరిగిపోతున్నాయి. వీటికి తోడువర్షాలు, వరదలు, ఆస్తినష్టం, ప్రాణనష్టం ఇవన్నీ మనకళ్ల ముందు కనబడుతున్న సమస్యలు. పరిస్థితులు ఇలాఉంటే పాలకులు మాత్రం దేశంలో సమస్యలే లేవని, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అంటున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### తమకోనీతి, పరులకోనీతి

ఆ రాష్ట్రం, ఈరాష్ట్రం అనికాదు. అన్నిరాష్ట్రాలలోను మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాలలోఅయితేమరింత ఎక్కువ. అయినా బిజెపి నాయకులు నోరు విప్పి మాట్లాడరు. అదే ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలయితే పెద్ద గొడవచేస్తారు. రాష్ట్రపతి పాలన విధింపునకు ముఖ్యమంత్రి రాజీనామా కు డిమాండ్ చేస్తారు.

-మిథునం, హైదరాబాద్

### బాధ్యతను విస్మరిస్తున్నారు

రెండు జాతుల మధ్య జరుగుతున్న అల్లర్లలో మణిపూర్ అగ్నిగుండంగా మారి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. సంవత్సరాలు గడుస్తున్నా ఆ జ్వాలలు ఆరటం లేదు. ఉవ్వెత్తున ఎగిసిపడుతూనేఉన్నాయి. ఆ జ్వాలలను చల్లార్చేబాధ్యత దేశానికి ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్రమోడీకి ఉంటుంది. కాని ఆయన ఇంతవరకు ఒక్కసారి అయినా మణిపూర్‌లో పర్యటించలేదు. బాధితులను కలుసుకోలేదు. వారిని ఓదార్చలేదు. ఆ రాష్ట్రంలో అసలు ఏ గొడవలు జరగనట్టు అంతా బాగానే ఉన్నట్టుగా ఉన్నారు. దీన్నిబట్టి మోడీ తనబాధ్యతను విస్మరించినట్టు అర్థమవుతోంది. తెలుగు రాష్ట్రాలను వరదలు ముంచేసిన సమయంలోనూ ఆయన తీరుఇలానే ఉంది. బాధిత రాష్ట్రాలకు ప్రధానమంత్రి హోదాలో ఆయన రావాల్సి ఉంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### స్పామ్‌కాల్స్‌కు అడ్డుకట్ట వేయాలి

ఫోన్లు ఉపయోగిస్తున్న వారిని ఇటీవల కాలంలో స్పామ్ కాల్స్ తెగ విసిగిస్తున్నాయి. అలాగే స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతో పాటు ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్ పెరుగుతున్నాయి. రకరకాలుగా బయపెట్టి టెలికం యూజర్లను దోచుకుంటున్నారు. ట్రాయ్ పేరుతో కాల్స్ చేస్తూ మీ నెంబర్‌ను బ్లాక్ చేస్తున్నామని బెదరించి 'ఈడీ' పేరుతో అందినంత దోచుకుంటున్న సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కాల్స్‌ను నిరోధించడానికి ఉన్న అవకాశాలను టెలికం సంస్థలు అన్నీ కలిసి ట్రాయ్ ద్వారా వెంటనే చర్యలు తీసుకుంటే మునుముందు ఎంతో మంది అమాయకులు స్పామ్ కాల్స్‌కు గురికాకుండా ఉంటారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### డిఎస్సీ ఫలితాలు విడుదల చేయాలి

పదకొండువేల అరవైరెండు టీచర్ పోస్టులకు జులై 18 నుండి ఆగస్టు ఐదు వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించిన విద్యాశాఖ పరీక్షలు ముగిసి మూడు నెలలు కావస్తున్నా, ఫైనల్ కీ ఇచ్చి 20రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఫలితాలు విడుదల చేయలేదు. డి.ఎస్సీ ఫలితాలపై నాన్చివేత ధోరణి వల్ల లక్షల మంది అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. వెంటనే పరీక్ష ఫలితాలు విడుదల చేసి వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నియామక ప్రక్రియ పూర్తి చేసి సియం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి నియామక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ హైడ్రోజన్

*భారతదేశం 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా, భారత్ కార్బన్ ఉద్గారాలను 50 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర తగ్గించుకోవచ్చని అంచనా. అదేవిధంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ద్వారా దేశీయంగా ఆరు లక్షలకిపైగా నూతన ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, వంద బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ రంగంలో ప్రగతిని సాధించడానికి ఇతర దేశాలతో కూడా వ్యూహాత్మక సహకారాలను కలిగిస్తుంది. ముఖ్యంగా యూరోప్, అమెరికా వంటి దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాలను, పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. తద్వారా భారత్ గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిదారుగా నిలవాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడం సులభమవుతుంది.*

డా. చిట్యాల రవీందర్

ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 26న జరుపుకుంటారు. ఈరోజు మానవ ఆరోగ్యం, పర్యావరణం మధ్య ఉన్న సంబంధాన్ని ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. 2024 సంవత్సరానికి సంబంధించి ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం థిమ్ 'ఆరోగ్యకరమైన భవిష్యత్ కోసం ఆరోగ్యకరమైన పర్యావరణాలు'. పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలనే కృషితోనే భారతదేశం శక్తిస్వావలంబనవైపు దూసుకెళ్తుతోంది. వాతావరణ సంబంధిత సమస్యల్ని అధిగమించి పునర్వినియోగశక్తులపై ఆధారపడే మిషన్లకు పెద్దపీట వేస్తోంది. ఈ కోవలో కీలకమైనది నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్. ఇది శక్తిరంగంలో విప్లవాత్మక మార్పులకు నాందిపలికే ఒక గొప్ప ప్రయాణం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వాడకం ద్వారా భారత్ పర్యావరణ పరిరక్షణకు పాటుపడటంతోపాటు, ప్రపంచంలోనే శక్తి దిగ్గజంగా ఎదగాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ప్రపంచంలోని అత్యంత శుద్ధి కలిగిన ఇంధన వనరుగా నిలిచే హైడ్రోజన్ గురించి ఆలోచించినప్పుడు ఈ గ్యాస్‌ను ఉత్పత్తి చేయడానికి వివిధ పద్ధతులు ఉన్నాయి. అందులో వాతావరణానికి హానికరమైన గ్యాస్ ఉద్గారాలు ఉన్న ఫాసిల్ ఇంధనాలను వాడకుండా, పునర్వినియోగశక్తి వనరులైన సౌరశక్తి, గాలి శక్తి వంటి వనరుల ద్వారా ఉత్పత్తి చేయబడే గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడానికి ప్రధానంగా ఎలక్ట్రోలిసిస్ అనే ప్రక్రియను ఉపయోగిస్తారు. ఇందులో నీటిని విభజించి, ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువులను విడగొడతారు. ఈ ఎలక్ట్రోలిసిస్ ప్రక్రియకి అవసరమైన విద్యుత్ పునర్వినియోగ శక్తుల ద్వారా పొందినట్లయితే అప్పుడు అది గ్రీన్ హైడ్రోజన్ అవుతుంది. ఈ విధానంలో కార్బన్ ఉద్గారాలు లేకుండా శక్తి ఉత్పత్తి సాధ్యమవుతుంది. భారతదేశం 2070 నాటికి 'కార్బన్-న్యూట్రల్' లక్ష్యాన్ని సాధించాలనే ఆలోచనతో ముందుకు సాగుతోంది. ఈ భారీ లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రధానమైనది గ్రీన్ హైడ్రోజన్. భారత ప్రధాని నరేంద్రమోడీ 2021లో గ్లాస్గోలో జరిగిన సిఒపి26 శిఖరాగ్ర సదస్సులో చేసిన ప్రకటనలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడమే కాకుండా కొత్తగా పునర్వినియోగ శక్తి వనరులను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం. భారత ప్రభుత్వం ఈ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని, పరిశ్రమలను, ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ మిషన్‌ను రూపొందించింది. ఈ పథకం కింద పునర్వినియోగశక్తి వనరుల వినియోగంతో గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తిచేసి, వివిధ పరిశ్రమలలో వాడుకునేందుకు పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా స్టీల్, రసాయన పరిశ్రమలు, రవాణా రంగం వంటి విభాగాల్లో గ్రీన్ హైడ్రోజన్ వినియోగం వాతావరణాన్ని కాపాడే మార్గం అవుతుంది.



గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి వల్ల భారతదేశానికి వివిధ రకాల ప్రయోజనాలుంటాయి. వాటిలో ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, శక్తి స్వావలంబన, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉద్యోగాలు, పెట్టుబడులు వంటి అంశాలు ముఖ్యమైనవి. పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ హైడ్రోజన్ కీలక పాత్ర పోషిస్తుంది. సాధారణంగా ఇంధన ఉత్పత్తిలో భారీగా కార్బన్ ఉద్గారాలు వాతావరణానికి హాని చేస్తాయి. కానీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రక్రియలో వాతావరణాన్ని కలుషితం చేసేవాటిని దారుణంగా తగ్గించుకోవచ్చు. భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతుల ద్వారా కొత్తగా ఆర్థిక అవకాశాలను సృష్టించుకోవచ్చు. ప్రపంచంలోని వివిధ దేశాలు కూడా గ్రీన్ హైడ్రోజన్ వనరులను ఆకర్షించుకునే ప్రయత్నంలో ఉండగా, భారత్ ఈ రంగంలో ముందంజలో ఉండాలని ఆశిస్తోంది. తద్వారా భారత్ హైడ్రోజన్ ఎగుమతిదారుగా కూడా ఎదగడానికి ఆస్కారం ఉంది. భారతదేశంలో గ్రీన్ హైడ్రోజన్‌రంగంలో పెట్టుబడులు పెరిగిన కొద్దీ, ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయి. కొత్తగా శక్తి రంగంలో ఉద్యోగాలను సృష్టించడం వల్ల అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పునర్వినియోగశక్తి రంగంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాలపై శిక్షణలు ఇవ్వడం, పరిశ్రమలను స్థాపించడం వంటి చర్యల ద్వారా యువతకు అవకాశం కల్పించవచ్చు. గ్రీన్ హైడ్రోజన్ పథకం సమర్థవంతంగా అమలు కావడానికి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. ముఖ్యంగా శక్తి నిల్వ సాంకేతికత, మౌలిక వసతులు, పెట్టుబడులు, సరైన విధానాల రూపకల్పన వంటి అంశాలు ప్రధాన అవాంతరాలు. హైడ్రోజన్‌ను నిల్వ చేయడం పెద్దసవాల్. ఇది అధికంగా పేలుడు ప్రమాదాన్ని కలిగించే వాయువుగా ఉండటంతోపాటు, దాని ఉత్పత్తి, నిల్వ, రవాణా ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయి. దీనిని సరైన విధానంలో ఉత్పత్తిచేసి వినియోగించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అవసరం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కావాల్సిన మౌలికవసతుల కొరతఉంది. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి, నీటి అందుబాటు వంటి అంశాలు కూడా పునర్వినియోగ శక్తివనరులపై ఆధారపడి ఉంటాయి. ఈ వనరులను సక్రమంగా ఉపయోగించడానికి కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు అవసరం. గ్రీన్ హైడ్రోజన్ పథకంలో పెట్టుబడులు పెట్టడానికి కార్పొరేట్ రంగం, ప్రభుత్వాల నుంచి మరింత ఆర్థిక సహాయం అవసరం. దీని వలన పెట్టుబడులు వచ్చినప్పటికీ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, మార్కెట్‌లో పోటీగా నిలబడటం కోసం మరింత ప్రణాళిక అవసరం. భారతదేశం 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా, భారత్ కార్బన్ ఉద్గారాలను 50 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర తగ్గించుకోవచ్చని అంచనా. అదేవిధంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ద్వారా దేశీయంగా ఆరు లక్షలకిపైగా నూతన ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, వంద బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ రంగంలో ప్రగతిని సాధించడానికి ఇతర దేశాలతో కూడా వ్యూహాత్మక సహకారాలను కలిగిస్తుంది. ముఖ్యంగా యూరోప్, అమెరికా వంటి దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాలను, పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. తద్వారా భారత్ గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిదారుగా నిలవాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడం సులభమవుతుంది.

# ఉద్యోగ కల్పనతోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ

డాక్టర్ ఎనుకొండ నాగరాజ నాయుడు

అంతర్జాతీయ నివేదికలపై అంతర్జాతీయ కార్మిక సంస్థ, అనేక దేశీయ సర్వేలు మనదేశంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, నిరుద్యోగం పెరిగిపోతున్నదని గణాంక వివరాలతోసహా తెలియచేస్తుంటే పాలకులు మాత్రం భారతదేశంలో అన్ని రంగాలలో అభివృద్ధి శరవేగంగా పరుగులుపెడుతున్నదని ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అవుతున్నదని, ఉపాధి అవకాశాలు పెరిగాయని, పేదరికం తగ్గిందని చేసే ప్రచారం ఆశ్చర్యం వేస్తుంది. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగం. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తుసేవల ఉత్పత్తి అవసరం ఇంకా పెరిగి ఉద్యోగకల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. తద్వారా ప్రజల ఆదాయాలు దేశ ఆదాయం పెరిగి ఆర్థికవ్యవస్థ స్థాయి ఐదవదా, నాలుగోవదా అనేది నిర్ణయించబడుతుంది. అంతేగాని దేశంలో పేదరికం నిరుద్యోగిత విపరీతంగా ఉండి ఆర్థిక వ్యవస్థ ఎంత పెద్దదైనా ఏమి ప్రయోజనం. నిరుద్యోగంతో ఉపాధి అవకాశాలు (మేనేజ్రియల్ పోస్టులే కాకుండా స్వయం ఉపాధి కార్యక్రమాలు, ఔత్సాహిక పెట్టుబడిదారులు ఉత్పత్తి కార్యక్రమాలు మొదలైనవి) లేనందున మొత్తం మార్కెట్ పతనం అవుతుంది. ఆర్థిక వ్యవస్థలో వస్తూ సేవల సప్లయ్ డిమాండ్ సమానంగా ఉంటే ఆర్థిక మాంద్యం లేకుండా ఉద్యోగిత ఉత్పత్తులు, ఆదాయాలు తమంతటతామే పురోగతిలో ఉంటాయి. స్వదేశీ, విదేశీ పెట్టుబడులు పరుగులుతీస్తాయి. దేశంలో మూడోవంతు ప్రజలునిరుద్యోగంతో మార్కెట్లోకి పోలేకపోను గోలు శక్తిలేకుండాఉంటే ఆర్థికమాంద్యం ఏర్పడి మూలధన పెరుగుదల జరగదు. నేడు మనదేశంలో నిరుద్యోగం విశ్వరూపం దాల్చడంతో విదేశీ పెట్టుబడులు 46 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా మన పెట్టుబడులు 50 శాతానికి పడిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా కూడా వస్తు సేవల డిమాండ్ పడిపోయి ఉద్యోగంతో ఆర్థిక మాంద్యం ప్రభలమవుతున్నది. ఇండియా ఎంప్లాయ్మెంట్ రిపోర్టు అంతర్జాతీయ కార్మిక సంస్థ కలిసి సంయుక్తంగా రూపొందించిన వివరాల ప్రకారం భారతదేశ శ్రామిక జనాభా 2011లో 61 శాతంగా ఉంటే 2024లో 64శాతంగా ఉంది. యువత ఉపాధి37శాతం తగ్గిపోయింది. భారతదేశం ఉపాధి నివేదిక 2024 ప్రకారం నిరుద్యోగ శ్రామిక శక్తిలో దాదాపు 83శాతం యువత ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలు కూడా భర్తీ చేయడం లేదు. ఫలితంగా నిరుద్యోగం పెరుగుతూ ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా నిరుద్యోగుల సంఖ్యపెరుగుతున్నది. దేశంలో 2014లో బిజెపి పాలన ప్రారంభంలో 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 16.9 లక్షల ఉద్యోగాలుండగా 2022నాటికి 14.6 లక్షలకు తగ్గింది. ఈవిధంగా కేంద్ర ప్రభుత్వ పాలనతో ఉపాధి తగ్గి నిరుద్యోగం పెరిగింది. స్వదేశీ పారిశ్రామిక విధానాలంటూ లేవు. బడా పెట్టుబడిదారుల కనుసన్నల్లో పారిశ్రామిక రంగం పర్యవేక్షణ జరుగుతున్నందున నిరుద్యోగం దేశంలో పెరగడానికి కారణంగా చెప్పవచ్చు. మన దేశాభివృద్ధికి తోడ్పడే పారిశ్రామిక విధానాలు మనకు ఉన్నప్పుడే దేశంలో ఉపాధి కల్పన జరుగుతుంది. 2047 కల్లా దేశాన్ని ప్రపంచంలోనే వృద్ధిరీత్యా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలి అనుకుంటున్న పాలకులు, ఉద్యోగరీత్యా మాత్రం కాదు. 2014లో ప్రధాని బాధ్యతలు చేపట్టినప్పుడు యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీఇచ్చారు. ఇప్పుడుమరలా ఉద్యోగ కల్పన కోసం వివిధ పథకాల నిర్వహణ కోసం రెండు లక్షల కోట్లు కేటాయించి 4.1 కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేస్తానని అంటున్నారు. కానీ మొదటి ఎనిమిది సంవత్సరాల కాలంలో 7.2లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని లోక్‌సభలో మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ అఫైర్స్ తెలియచేసినారు. పాలకుల ప్రకటనకు చేపట్టివిధానాలకు పొంతన లేకుండాపోయింది. ఖాళీగా ఉన్న పదిలక్షలకుపైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఉద్యోగ కల్పన పేరుతో ప్రైవేటు పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు నిరుద్యోగులు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సబ్సిడీలిస్తే ఉద్యోగ కల్పన సాధ్యమా? పెట్టుబడిదారుల మూలధన సాంద్రత ఆర్టిఫిషియల్ ఇంటె లెజిన్స్ టూల్స్ ప్రాతిపదికన ఉత్పత్తి కార్యక్రమాలు చేపట్టడం వలన నిరుద్యోగ సమస్య తీరదు. శ్రమ సాంద్రతఉత్పత్తి పద్ధతులకు వాళ్లు ఎప్పుడో మంగళం పాడారు అనే విషయం పాలకులకు తెలియదా? ఇక ఉద్యోగ కల్పన ప్రభుత్వాలు ఎలా చేయగలవు. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన చేయాలంటే గాంధేయ మార్గమే శరణ్యం.

# కొత్త టిపిసిసి ముందు పెద్ద సవాళ్లు!



శ్రీనివాస్ గుండోజు

కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూపు రాజకీయాలకు పెట్టింది పేరు. సీనియర్లు, జూనియర్లు, రెడ్డి సామాజిక వర్గ నేతలు, ఇతర సామాజిక వర్గాలపరంగా కాంగ్రెస్‌కు విచ్చలవిడి రాజకీయ స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వాన్ని నడిపే ముఖ్యమంత్రి, పార్టీని నడిపే పిసిసి కాంగ్రెస్‌కు చాలా కీలకం. వీరిద్దరూ సమన్వయంతో సాగితేనే పార్టీ తన బలాన్ని ఎప్పటికప్పుడు నిలుపుకోగలుగుతుంది. లేదంటే శత్రువుకు తావిచ్చినట్టే అవుతుంది. ఇందుకు ఉదాహరణగా గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, డి.శ్రీనివాసుల బంధాన్ని, అలాగే వైయస్సార్ ద్వయాన్ని చూడవచ్చు. ముఖ్యంగా వైయస్సార్, డిఎస్ ఇద్దరూ వ్యూహాత్మకంగా వ్యవహరించి అటు ప్రభుత్వం, ఇటు పార్టీ వ్యవహారాలను విజయవంతంగా నడిపారు. పార్టీని వ్యూహాత్మకంగా బలపరిచారు. గత దశాబ్దకాలంలో చివరి ఐదేళ్లు తప్ప పార్టీకి సరైన సారథి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. ఎప్పుడైతే రేవంత్‌రెడ్డి టిపిసిసి పగ్గాలు చేపట్టారో అప్పటి నుంచి కాంగ్రెస్ తన పూర్వ వైభవాన్ని పొందుతూ వచ్చింది. మళ్ళీ అధికార పీఠాన్ని చేజిక్కించుకుంది. రేవంత్ టిపిసిసి అధ్యక్షునిగా ఎలాంటి పాత్ర పోషించి తెలంగాణలో వేళ్లూనుకుపోయినా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎలా కూలగొట్టారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక జాతీయ పార్టీకి అధ్యక్షునిగా వ్యవహరించే నేత దగ్గర ఉండాల్సిన వ్యూహాలు, ధైర్య సాహసాలతో కూడిన నిర్ణయాలు, వాక్ చాతుర్యం, నాయకత్వలక్షణాలు రేవంత్‌రెడ్డిలో ప్రస్ఫుటంగా ఉన్నాయి కాబట్టే టిపిసిసిగా 100కు 100శాతం సక్సెస్ అయి, పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చాడని భావించవచ్చు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి టిపిసిసి పదవి నిర్వహించడం సరికాదనే నేపథ్యంలో టిపిసిసికి అధ్యక్షుడిని నియమించింది అధిష్ఠానం. ఈ నేపథ్యంలో గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలఫలితాల్లో టిపిసిసి ఇంచార్జ్‌గా, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కృషిని ప్రస్తుతం నియమితులైన కొత్త టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. అయితే, కొత్తగా కాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్ష పగ్గాలు చేపట్టడంతో మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మహేష్ కుమార్ గౌడ్ 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయన ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి 2018లో నిజామాబాద్ అర్బన్‌టికెట్ ఆశించినప్పటికీ ఆయనకు పార్టీ ఆ స్థానాన్ని కేటాయించలేదు. 2014 సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేని ఫెస్టో కమిటీ కన్వీనర్‌గా, 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్ 20న టిపిసిసి ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. 2024 జనవరి 29న శాసనమండలిలో ఎమ్మెల్యే కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టిపిసిసి అధ్యక్షుడిగా సెప్టెంబర్ 6న కాంగ్రెస్ అధిష్ఠానం నియమించగా, సెప్టెంబర్ 15న బాధ్యతలు చేపట్టారు. క్లుప్తంగా ఇదీ మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానం. మరి అలాంటి నాయకుడు గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న మహా సముద్రం లాంటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవిని ఎంత వరకు సమర్థవంతంగా నిర్వహించగలడనే ప్రశ్నలు ప్రస్తుతం నెలకొన్నాయి. చిన్నపాటి ప్రోటోకాల్ సమస్యతోనే బజారున పడే ఉదంతాలు కాంగ్రెస్ పార్టీలో కోకొల్లలు. పార్టీలో సీనియర్లు, జూనియర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, వీరందరి మధ్య సమన్వయం కుదుర్చుకొని ఏకతాటి మీదికి తీసుకురావడం ఒక పెద్ద టాస్క్ అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎటాకింగ్‌ను తట్టుకొని, అందుకు తగ్గట్టు సమర్థవంతమైన, వ్యూహాత్మక ఎత్తుగడలతో పార్టీని ముందుకు నడిపించాల్సి ఉండటం మరో అతిపెద్ద టాస్క్‌గా భావించాలి. మరి కొత్త టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ రెండు అతి పెద్ద టాస్కులను సమర్థవంతంగా నిర్వహించగలడా అనేది ప్రస్తుతం మిలియన్ డాలర్ క్వశ్చన్. ఇక గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పర్ఫామెన్స్ రాష్ట్రంలో చెప్పుకోదగ్గట్టుగా నమోదు కాలేదు. చెప్పుకోదగిన ఎమ్మెల్యేల సంఖ్యలేని బిజెపికి సమానంగా మాత్రమే కాంగ్రెస్ ఎంపీ స్థానాలు గెలిచియావరేజ్‌గా నిలిచింది. రాష్ట్రంలో ప్రధాన శత్రువైన బీఆర్ఎస్ క్రమక్రమంగా తిరిగి తన పూర్వ వైభవాన్ని పొందేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలు కాని హామీలపై బీఆర్ఎస్ గట్టిగానే ఫోకస్‌చేస్తోంది. ప్రజాక్షేత్రంలో రుణమాఫీ నుంచి పాక్షికంగా అమలైన కొన్ని పథకాలపై, ఇంతవరకు అసలు అమలు కాని పథకాల హామీలపై బీఆర్ఎస్ ఫోకస్ చేస్తోంది. ఈ నేపథ్యంలో కాకలుదీరిన బీఆర్ఎస్ ఎత్తుగడలను కొత్త టిపిసిసి అధ్యక్షుడు సమర్థవంతంగా ఎదుర్కోగలరా అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఇరు పార్టీలకు ప్రధానమైనవి. స్థానికసంస్థల ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ తిరిగి బస్సుయాత్రను ప్రారంభించే అవకాశాలున్నాయి. గత కొంతకాలంగా వ్యూహాత్మక మౌనం పాటిస్తున్న గులాబీ బాస్ తిరిగి ప్రారంభించబోయే ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలపై ప్రధానంగా ఫోకస్‌చేసే అవకాశాలున్నాయి. అలాగే సంపూర్ణంగా అమలు కాని రుణమాఫీతో పాటు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయని తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ ముందుకు దూసుకుపోయే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ ఎన్నికలు కేంద్రానికి సంబంధించినవి ప్రధానమంత్రి ఎంపికకు సంబంధించినవి అని తమ ఫెయిల్యూర్‌ను సమర్థించుకున్న బీఆర్ఎస్, స్థానిక సంస్థల ఎన్నికలను మాత్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కాంగ్రెస్‌కు ధీటుగా స్థానాలను తెలుసుకోవాలని భావిస్తోంది. ఫలితంగా స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తాజా తీర్పుగా భావించేలా చిత్రీకరించేందుకు గులాబీ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే కాకుండా టిపిసిసి అధ్యక్షుని మొదటిటాస్క్‌గా భావించాల్సి ఉంటుంది. మరి అంతకు ప్రధాన వార్తల్లో ఎటాకింగ్‌గా ఉపన్యాసాలు ఇవ్వని కొత్త టిపిసిసి ఎంత వరకు ఈ టాస్క్‌ను విజయవంతంగా పూర్తి చేయగలరనే విషయంపై ప్రస్తుతం అనుమానాలు నెలకొన్నాయి. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీలో తనకంటే సీనియర్లను, జూనియర్లను, ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న నేతలను, సామాజిక వర్గాలపరంగా ముఖ్య నేతలను కలుపుకొని బీఆర్ఎస్ పార్టీని వ్యూహాత్మకంగా ఎలా ఎదుర్కొంటారు? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను ఎలా గెలుపొందగలరు అనేది ప్రస్తుతానికి అతి పెద్ద సవాలుగా భావించవచ్చు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు ఆశాజనకంగా రాబట్టగలిగితే.. మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ మొదటి పరీక్షలో పాస్‌అయినట్టే.

## తమిళనాడులో ఘోర ప్రమాదం..
### ఆరుగురు మృతి, 14 మందికి తీవ్ర గాయాలు

**చెన్నై, సెప్టెంబరు 25:** తమిళనాడులోని ఉలుందూరుపేట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మెట్టటూరు సమీపంలో టూరిస్ట్ వాహనం రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 16 మంది గాయపడ్డారు. వీరిని వెంటనే విల్లుపురం ముండియంబాక్కం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురికి తీవ్ర గాయాలు కావడంతో వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య ఇంకాపెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. టూరిస్ట్ వాహనంలో ఉన్నవారు తిరుచెందూర్ మురుగన్ ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. వాహనం డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని అనుమానిస్తున్నారు. చనిపోయిన వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. వీరు ఆరణి సమీపంలోని మంబాక్కం నుంచి తిరుచెందూర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు, కళ్లకురిచ్చి జిల్లా సూపరింటెండెంట్ రజత్ చతుర్వేది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# 'ముడా' స్కాంపై విచారణకు ప్రత్యేక కోర్టు ఆదేశం

## విచారణకు సిద్ధమన్న సిద్దరామయ్య



**బెంగళూరు, సెప్టెంబరు 25:** 'ముడా' కుంభకోణంలో తానువిచారణ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన విచారణను కర్ణాటక లోకాయుక్తకు అప్పగిస్తూ బెంగళూరు ప్రత్యేక కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కర్ణాటక లోకాయుక్త మైసూరు పోలీసులు ముడా స్కామ్‌పై విచారణ జరిపి మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సంతోష్ గజానన్ భట్ ఆదేశించారు. సిద్ధరామయ్య భార్య పార్వతికి 14 స్థలాలను చట్ట విరుద్ధంగా 'ముడా' కేటాయించిందనే ఆరోపణలను సిద్ధరామయ్య ఎదుర్కొంటున్నారు. తనపై విచారణకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ సిద్ధరామయ్య వేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు తోసిపుచ్చింది.

ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టును పిటిషనర్ స్నేహమయి కృష్ణ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సిఎం తాజాగా స్పందించారు. నేను ఈ కేసులో పోరాడతాను. దేనికి నేను భయపడను. విచారణను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను. న్యాయపరంగా ఎదుర్కొంటాను అని పేర్కొన్నారు. ఈ కేసులో సిద్ధరామయ్యకు హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలిన విషయం తెలిసిందే.

ఈ కుంభకోణానికి సంబంధించి తనను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సిఎం హైకోర్టులో సవాల్ చేయగా ఆ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ చర్యలు చట్టప్రకారం ఉన్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఆయన చర్యల్లో ఎలాంటి లోపాలు లేవని, ఈ కేసులో పేర్కొన్న అంశాలు విచారణ చేయాల్సి ఉందని స్పష్టం చేసింది. మరోవైపు సిఎం సిద్ధరామయ్యపై బిజెపి విరుచుకుపడింది. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించి ముఖ్యమంత్రి స్థానానికి రాజీనామా చేయాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ముడా అక్రమాల నేపథ్యంలో ముఖ్యమంత్రిని విచారించేందుకు గవర్నర్ గెహ్లాట్ అనుమతినివ్వడం సబబేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని తెలిపారు.

కొద్ది నెలలుగా ప్రభుత్వ వైఫల్యాలు, అక్రమాలపై నిరంతర పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. ముడా స్థలాల కేటాయింపుల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుటుంబసభ్యులు లబ్ధి పొందటం, అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు రుజువులతో సామాజిక కార్యకర్త టిజె అబ్రహాం గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు స్నేహమయి కృష్ణ, ప్రదీప్‌కుమార్ ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదుల మేరకు ఆగస్టు 16న సిఎంను విచారించాలంటూ గవర్నర్ ఆదేశించారు. ఈ ఆదేశాలను రద్దు చేయాలని మంత్రవర్గం తీర్మానించగా దానిని గవర్నర్ తోసిపుచ్చారు. దాంతో సిఎం హైకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్‌ను కొట్టివేసింది.



'ముడా' స్కాంలో సిఎం సిద్దరామయ్య రాజీనామా డిమాండ్ చేస్తూ బుధవారం బెంగళూరులో నిరసన ప్రదర్శన జరిపిన జెడి (ఎస్) కార్యకర్తలు

## లెబనాన్‌పై బాంబుల వర్షం..
### 550 మంది మృతి



**బీరుట్, సెప్టెంబరు 25:** ఇజ్రాయెల్, హెజ్బొల్లా పూర్తిస్థాయి యుద్ధం దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. ఇజ్రాయెల్ కూడా దక్షిణ లెబనాన్‌పై దాడులు కొనసాగించింది. దీంతో దాడుల్లో దాదాపు 558 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. మరోవైపు లెబనాన్‌లోని బీరుట్, సిడాస్ నగరాల్లో నిర్వాసితుల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేశారు. హోటళ్లన్నీ పూర్తిగా బుక్ అయిపోయాయి. గదుల ధరలను హోటల్ యాజమాన్యాలు విపరీతంగా పెంచేశాయి. వసతి దొరకని యుద్ధ బాధితులు పార్కులు, కార్లలోనే నిద్రపోతున్నారు. లెబనాన్ ఆరోగ్యశాఖ మంత్రి ఫిరాస్ అబియాద్ విలేకరులతో మాట్లాడుతూ ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 558 మరణించారని, 1,835 మంది గాయపడ్డారని చెప్పారు. గాయపడిన వారిని 54 మందిని ఆసుపత్రుల్లో చేర్పించినట్లు తెలిపారు. మృతుల్లో నలుగురు పారామెడిక్స్ ఉన్నారని, గాయపడిన వారిలో 16 మంది పారామెడిక్స్, ఫైర్‌ఫైటర్స్ ఉన్నారని వివరించారు. లెబనాన్‌లో ఓ జర్నలిస్టు లైవ్ టివిలో ఇంటర్వ్యూ ఇస్తున్న సమయంలో ఓ మిస్సైల్ వచ్చి అతని ఇంటిపై పడింది. ఆ సమయంలో జర్నలిస్టు ఫాది బౌదయా వెనుక ఉన్న నిర్మాణ భాగం కూలిపోయింది. మిరాయా ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఎడిటర్ అయిన ఫాది బౌదయా ఒక్కసారి కిందపడిపోయారు. స్క్రీన్ కూడా ఊగిపోయింది. ఇంటిపై మిస్సైల్ పడిన క్షణం లైవ్ టివిలో కవర్ అయింది. ప్రస్తుతం ఆ ఫుటేజి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. వార్తలు చదువుతున్న బౌదయా ఒక్కసారిగా మూగబోయాడు. పేలుడుతో పాటు అతను కూడా గట్టిగా అరిచాడు. ఈ ఘటనలో అతనికి స్వల్ప గాయాలు అయ్యాయి.

# కాశ్మీర్ ఎన్నికలకు 15 మంది విదేశీ దౌత్యవేత్తలు

## జమ్ముకాశ్మీర్‌లో రెండో విడత పోలింగ్ ప్రశాంతం



**శ్రీనగర్, సెప్టెంబరు 25:** జమ్మూకశ్మీర్‌లో దశాబ్దం తరువాత జరుగుతున్న ఎన్నికలు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు. బుధవారం ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రారంభమైంది. పీర్ పంజాల్ పర్వత శ్రేణికి ఇరువైపులా ఉన్న శ్రీనగర్, బడ్గామ్, రాజౌరీ, పూంఛ్, గండేర్‌బల్, రియాసీ జిల్లాల్లోని 26 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఈ విడతలో 25.78 లక్షల మంది ఓటర్లు 239 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. 3,502 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరుగుతోంది. వాటిలో 1,056 పోలింగ్ కేంద్రాలు పట్టణాల్లో, 2,446 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను 15మంది విదేశీ దౌత్యవేత్తల బృందం పరిశీలిస్తుంది. అందులో భాగంగా ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఈ ప్రతినిధుల బృందం పర్యటిస్తున్నది. ఆ క్రమంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కు వినియోగించుకొనేందుకు బారులు తీరిన ప్రజలతో ఈ ప్రతినిధుల బృందం మాట్లాడింది. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించేందుకు 15 మంది విదేశీ దౌత్యవేత్తల బృందం ఈ రోజు ఉదయం శ్రీనగర్ చేరుకుంది. ఈ ప్రతినిధి బృందానికి యుఎస్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ జోర్గాన్ అండ్రూస్ నేతృత్వం వహిస్తున్నారు. మరో రెండు రోజులపాటు రాష్ట్రం ఈ దౌత్యవేత్తల బృందం పర్యటించనుంది.

ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజలతో ఈ బృందం భేటీ కానుంది. ఈ ప్రతినిధి బృందం వెంట భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలపట్ల విదేశీ ప్రతినిధుల బృందం హర్షం వ్యక్తం చేసిందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. జమ్మూకశ్మీర్‌లో రెండు, మూడు విడతల్లో ఎన్నికల పోలింగ్ జరగనుందని వాటిని పరిశీలించేందుకు న్యూఢిల్లీలోని వివిధ రాయబార కార్యాలయాల ద్వారా వివిధ దేశాల నుంచి 20 మంది దౌత్యవేత్తలను ఆహ్వానించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి తెలిపారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలున్నాయి. ఈ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలి విడత పోలింగ్ పూర్తయింది. రెండో విడత నేడు జరుగుతుంది. ఇక మూడో విడత అక్టోబరు 1వ తేదీన జరగనుంది. తొలి విడతలో 61 శాతానికిపైగా పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబరు 8న వెలువడనున్నాయి.



## గుజరాత్‌లో కారును ఢీకొన్న లారీ
### ఏడుగురి మృతి

**గుజరాత్, సెప్టెంబరు 25:** గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సబర్‌కాంతా జిల్లాలోని హిమ్మత్‌నగర్ వద్ద కారు - లారీ ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. కారు పూర్తిగా ధ్వంసమైంది. కారు శ్యామలజీ నుంచి అహ్మదాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 82 కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి చెప్పారు. ఆయన బుధవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ టెంపుల్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఒడిశా గంజాం జిల్లా బెరూ ్యల్‌బాడినకు చెందిన బభ్రుబెహన్ స్వైన్ మరియు మహారాష్ట్ర నాసిక్ జిల్లా భజరంగ్‌నగర్‌కు చెందిన లలిత్ ప్రదీప్ ఖైనర్ అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కిలో గంజాయికు 500రూపాయలు కిరాయి తీసుకుని వీటిని తరలిస్తున్నట్లు చెప్పారు వీరిద్దరు సునీల్ పొలాట వద్ద ఆరు బ్యాగుల్లో గంజాయిని తీసుకుని తరలిస్తున్నట్లు చెప్పారు.

## హర్యానాలో బిజెపికి మద్దతు పెరుగుతోంది: మోడీ

**చండీగఢ్, సెప్టెంబరు 25:** హర్యానాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపికి ప్రజల మద్దతు పెరుగటంతో కాంగ్రెస్‌కు ఆశలు సన్నగిల్లుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా, బంధుప్రీతితోనే వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి పురుడు పోసుకుందని దుయ్యబట్టారు. ఆ పార్టీ హర్యానాను వారి వారసులకు, మధ్యవర్తులకు అప్పగించిందని మండిపడ్డారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో దేశం అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధితోనే దళితులు, పేదల సాధికారత ముడిపడి ఉందని అంబేద్కర్



పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో ఓ బాలుడు తాను గీసిన మోడీ చిత్రాన్ని చూపుతుండటం ఆయన గమనించారు. తన చిరునామా రాసి, ఆ చిత్రాన్ని భద్రతా సిబ్బందికి అందించాలని బాలుడిని కోరారు. కాగా, కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతులకు బిజెపి ద్రోహం చేసిందని, వారు తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తే పోలీసులతో లాఠీచార్జ్ చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021లో వ్యవసాయ సాగుచట్టాలు రద్దు చేసిన తర్వాత కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నించారు.

రైతుల డిమాండ్లు తీరుస్తామని హామీ ఇచ్చిన బిజెపి నేతలు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారంటూ దుయ్యబట్టారు. మోడీ సర్కార్‌పై హర్యానా రైతులు పూర్తిగా నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. 90 స్థానాలున్న హర్యానా శాసన సభకు అక్టోబరు 5న పోలింగ్ జరగనుండగా, జమ్మూకాశ్మీర్‌తో పాటే అక్టోబరు 8న ఫలితాలు వెల్లడించనున్నారు.

# మళ్లీ శాంతి సదస్సు జరుపుతాం

## ఐరాస సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**న్యూయార్క్, సెప్టెంబరు 25:** రెండేళ్ల నుంచీ కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఎప్పుడు ముగిసిపోతుందా అని యావత్ ప్రపంచం ఎదురుచూస్తోంది. సంపూర్ణంగా యుద్ధాన్ని ముగించేందుకు రెండోదఫా శాంతి సదస్సును నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నామని, దానికి ఇప్పటికే భారత్‌ను ఆహ్వానించామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. ఐరాస భద్రతా మండలి సమావేశంలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఎన్నో అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతోన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ తనంతట తాను ఆగరని ఎద్దేవా చేశారు. "రష్యా యుద్ధాన్ని ఆపాలని నిజంగా కోరుకుంటే ఏం చేయాలో అందరికీ తెలుసు. అందుకోసం ఎలాంటి అనవసర విభజనలు సృష్టించకుండా ఐక్యతతో పనిచేయడం ఆవశ్యకం. యుద్ధాన్ని పూర్తిగా ముగించడానికి రెండోదఫా శాంతి సదస్సు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆ సదస్సుకు యూఎన్ ఛార్టర్‌ను గౌరవించే అన్ని ప్రధాన దేశాలకు మేం ఆహ్వానంపంపాం. చైనా, బ్రెజిల్‌ను ఆహ్వానించాం. భారత్‌కు ఇప్పటికే ఆహ్వానం పంపాం. ఈ విషయమై ఆఫ్రికా, లాటిన్, మధ్యప్రాశ్చ, ఐరోపా, సెంట్రల్ ఆసియా, ఉత్తర అమెరికా, పసిఫిక్ దేశాలతో పనిచేస్తున్నాం. శాంతి ప్రక్రియలో అన్ని దేశాలకు సమాన ప్రాముఖ్యం ఉంది. మొత్తంగా కావాల్సింది శాంతి మాత్రమే. శాంతి సాధనకు అవసరమైన శక్తి ఉంది. కానీ కావాల్సింది సంకల్పమే" అని జెలెన్‌స్కీ మాట్లాడారు. రష్యాతో చర్చలు అనే ఆలోచనను తిరస్కరించిన జెలెన్‌స్కీ, ఆ దేశాన్ని బలవంతంగా శాంతి ఒప్పందంలోకి తీసుకురావాలని వ్యాఖ్యానించారు. "రష్యా అధ్యక్షుడు పుతిన్ అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతున్నారు. ఎన్నో నిబంధనలను ఉల్లంఘించారు. ఆయన తనంతట తాను ఆగరు. అందుకే ఈ యుద్ధం ఆగదు. ఇది చర్చల ద్వారా సద్దుమణగదు" అని ఉక్రెయిన్ అధ్యక్షుడు అన్నారు. ఏదో ఒకరోజు యుద్ధం ముగిసిందని ఇదే హాల్‌లో మాట్లాడుకుంటామన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సైనికచర్య మగింపుదిశగా ఐరాస పనిచేస్తుందనే విశ్వాసం ప్రకటించారు. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు ఎలాంటి తోడ్పాటు అవసరమైనా అందించేందుకు సిద్ధమని భారత ప్రధాని నరేంద్రమోడీ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ఐరాస సమావేశాలకు వచ్చిన వీరిద్దరు సోమవారం న్యూయార్క్‌లో 45 నిమిషాలసేపు ద్వైపాక్షికంగా భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి, స్థిరత్వాలు నెలకొనడానికి అన్ని విధాలా మద్దతునిస్తామని తాను భరోసా ఇచ్చినట్లు మోడీ 'ఎక్స్'లో వెల్లడించారు. గత నెలలో ఉక్రెయెన్‌కు తాను వెళ్లినప్పుడు తీసుకున్న నిర్ణయాల అమలుపైన సమీక్షించినట్లు చెప్పారు. దీర్ఘకాలం నిలిచేలా శాంతియుత పరిష్కారం కుదిరేందుకు సంపూర్ణంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

యుద్ధం ఎప్పుడు ముగిసేది కాలమే చెబుతుందని, ఘర్షణకు ముగింపు పలకడంపైనే ప్రపంచ నేతలందరి దృష్టి ఉందని చెప్పారు. భారత్‌తో వివిధ రంగాల్లో సంబంధాలు బలోపేతం చేసుకోవడా నికి తాము చురుగ్గా ప్రయత్నిస్తున్నామని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. తమ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు స్పష్టమైన భరోసా ఇచ్చి నందుకు భారత్‌కు రుణ పడి ఉంటానని అన్నారు. ఇరువురు నేతలు భేటీ కావడం గత మూడు నెలల్లో ఇదిమూడోసారి.

## పూరీ జగన్నాథ ఆలయంలో నెయ్యి నాణ్యతపై పరిశీలన



**ఒడిశా, సెప్టెంబరు 25:** తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు పలు నివేదికలు స్పష్టం చేశాయి. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. పూరీ జగన్నాథుడికి నైవేద్యంగా సమర్పించే పదార్థాల్లో వినియోగించే నెయ్యి నాణ్యతను పరీక్షించాలని నిర్ణయించింది. ఈ మేరకు పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ శంకర్ స్వైన్ బుధవారం పూరీలో వెల్లడించారు. శతాబ్దం నుంచి జగన్నాథుడికి వివిధ రూపాల్లో ప్రసాదాలు సమర్పిస్తున్నామని తెలిపారు. అయితే ఏ నాడు విమర్శలు అయితే రాలేదన్నారు. జగన్నాథుడి ప్రసాదం తయారీలో ఒడిశా మిల్క్ ఫెడరేషన్ సంస్థ తయారు చేసిన నెయ్యినే వినియోగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేవలం సందేహాన్ని నివృత్తి చేసుకునేందుకే ఈ నెయ్యి నాణ్యతను పరీక్షించాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో గుడి ఆవరణలో దీపాలు వెలిగించేందుకు కల్తీ నెయ్యి వినియోగించినట్లు గుర్తించామని, జగన్నాథస్వామి దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న జగన్నాథ స్వైన్ మహాపాత్ర ఈ సందర్భంగా గుర్తుచేశారు.

దీంతో ఆ నెయ్యి సరఫరాను దేవాలయ ఉన్నతాధికారులు నిలిపి వేశారన్నారు. భక్తుల విశ్వాసమే తమకు ముఖ్యమని ఈ సందర్భంగా మహాపాత్ర గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో వెంకన్న లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డిడిబి నివేదిక వెల్లడించింది. దీంతో చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసిన విషయం విదితమే.

## ఆత్మరక్షణకే కాల్పులు
### బద్లాపుర్ నిందితుడి ఎన్‌కౌంటర్‌పై సిఎం షిండే

**ముంబయి, సెప్టెంబరు 25:** మహారాష్ట్రలోని ఠాణె జిల్లా బద్లాపుర్‌లో ఇటీవల ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. నిందితుడు రెండు రోజుల క్రితం పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే స్పందిస్తూ, నిందితుడి పట్ల పోలీసుల చర్యను సమర్థించారు. 'పోలీసులు ఆత్మరక్షణ కోసమే నిందితుడిపై కాల్పులు జరిపారని' సిఎం శిండే పేర్కొన్నారు. "షోపీస్‌లా పోలీసుల వద్ద తుపాకీలు లేవు. వారు ఆత్మరక్షణ కోసమే ప్రతిస్పందించారు. ఈ ఘటనపై ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి.

అతడిని కావాలనే పారిపోయేలా చేసినట్లు ఆరోపిస్తున్నాయి. ఒకవేళ అతడు తప్పించుకుని ఉంటే ఏం జరిగేది? దురదృష్టవశాత్తు ఎన్‌కౌంటర్‌లో పోలీసులకు గాయాలయ్యాయి. మనమంతా వారికి మద్దతివ్వాలి" అని ఏక్‌నాథ్ శిండే వ్యాఖ్యానించారు. "నలుగురు భార్యల్లో ఒక మహిళ నిందితుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతడు రాక్షసుడంటూ తన ఆవేదనను తెలిపింది. తన కుమార్తెలతో సమానమైన చిన్నారులపై అతడు ఏ విధంగా ప్రవర్తించి ఉంటాడో ఒక్కసారి ఊహించండి. ఇదొక దురదృష్టకర ఘటన" అని పేర్కొన్నారు. కాగా, బద్లాపుర్ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన సంచలనంగా మారింది. ఈ క్రమంలోనే



నిందితుడిపై మొదటి భార్య పెట్టిన కేసులో భాగంగా అతడిని ప్రశ్నించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. తలోజా జైలు నుంచి బద్లాపుర్‌కు తీసుకొస్తున్న సమయంలో పోలీసులపై నిందితుడు తిరగబడ్డాడు. వారి వద్ద తుపాకీ లాక్కుని కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరపటంతో నిందితుడు తీవ్రంగా గాయపడ్డాడు. నిందితుడిని ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటన ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది. మృతుడి తండ్రి వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసులకు న్యాయస్థానం పలు ప్రశ్నలు సంధించింది. నిందితుడు కాల్చిన ఆ రెండు బుల్లెట్లు ఎక్కడ? అంటూ ప్రశ్నించింది. పోలీసుల చర్యకు స్పందించిన సిఎం వ్యాఖ్యలు చేశారు.

# మంచి ప్రభుత్వంతో అంతా మంచే

**- పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**



**గోపాలపట్నం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**

మహా విశాఖ 89 వార్డు పరిధి చంద్రనగర్‌లో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో శాసనసభ్యుడు పి.గణబాబు ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో గత వంద రోజులుగా రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు చేపట్టామన్నారు. గత వైకాపా ప్రభుత్వం అన్ని రంగాలను, వ్యవస్థలను సర్వనాశనం చేసిందని, వాటిని తిరిగి గాడిలోకి పెడుతున్నామన్నారు. ముందుగా హామీ ఇచ్చిన మేరకు రానున్న దీపావళి పండుగ నుంచే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని కూడా ప్రారంభిస్తామని తెలిపారు. కలక్టరు హరీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలలను ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులు అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకురాలు అంగ దుర్గాప్రసాద్ ప్రశాంతి, 89 వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 8వ జోన్ కమీషనర్ హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాల బారినపడకుండా అవగాహన సదస్సు



**కూనవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**

విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాల బారిన పడకూడదని వాటి వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పోలీసుశాఖ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కూనవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కన్నపురాజు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వలన అనేక దుష్ఫలితాలున్నాయని వీటి బారిన పడకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కూడా వారు విద్యార్థులను కోరారు. కళాశాల ఆవరణలో కంప్లైంట్స్ బాక్స్‌ను ఏర్పాటు చేశారు. ఎస్సై శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, పోలీసుశాఖ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టెవా అగ్రిసైన్స్ బోల్డ్ న్యూ ప్రోగ్రాం

**ఆరిలోవ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

అంతర్జాతీయ వ్యవసాయ సంస్థ కోర్టెవా అగ్రిసైన్స్ భారతదేశంలో అగ్రి వేల్యూ చెయిన్‌లో 2030 నాటికి రెండు మిలియన్ వుమెన్ మద్దతు ఇవ్వడానికి సమగ్రమైన ప్రోగ్రాను ప్రారంభిస్తోంది. లక్ష్యభరితమైన మద్దతు, సాధనాలు, వ్యవస్థలను కేటాయించడం ద్వారా, కోర్టెవా మహిళలను రైతులు, పరిశోధకులు ఔత్సాహికులుగా ప్రారంభించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఈ ప్రోగ్రాం సంప్రదాయబద్ధమైన కార్పొరేట్ బాధ్యతను అధిగమించింది. లింగ సమానత్వాన్ని సమీకృతం చేసే ఉద్యమాన్ని, సుస్థిరమైన అభివృద్ధి, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహిస్తోంది. ఈ సందర్భంగా కోర్టెవా అగ్రిసైన్స్ ప్రతినిధి సుబ్రొటో గీడ్ మాట్లాడుతూ మహిళలు గ్రామీణ జీవితం, వ్యవసాయం యొక్క వెన్నుముక అన్నారు. మెరుగైన వ్యవసాయ పద్ధతులు, విద్య, సుస్థిరమైన వ్యవసాయ పద్దతులు వారికి అందుబాటులో ఉంచడం ద్వారా వారి ఆదాయాలు, జీవితాలను మెరుగుపరచడానికి కోర్టెవా కట్టుబడిందన్నారు.

# వీఎంఆర్డీఏ సీయూపిగా శిల్ప బాధ్యతల స్వీకరణ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

వీఎంఆర్డీఏ సీయూపిగా వి.శిల్ప బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అధికారుల బదిలీలలో భాగంగా ఇంతకు ముందు సీయూపిగా వున్నా సంజయ్ రత్నకుమార్ ని వేరే విభాగానికి బదిలి చేసి నూతన సీయూపిగా శిల్పని నియమించడం జరిగింది. ఉద్యోగ భవనంలోని ఆమె కార్యాలయంలోకి వచ్చి స్టాఫ్ ని పలకరించారు. గతంలో వుడా ప్లానింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. గతంలో విశాఖ, కాకినాడ, పెట్రో విభాగంలో ప్రాజెక్టు డైరెక్టర్ గా కూడా శిల్ప బాధ్యతలు నిర్వహించారు. ఎటువంటి ఆరోపణలకు తావులేకుండా సిబ్బందిని కలుపుకుంటూ పనులు వేగవంతంగా జరిపిస్తామని ఈసందర్భంగా ఆమె తెలిపారు.

# రచ్చతో మొదలైన చర్చ



- గందరగోళం, తోపులాటతో రెండో రోజు కౌన్సిల్ సమావేశం
- జీరో అవర్‌లో సమస్యలపై నిలదీసిన కార్పొరేటర్లు
- జీవీఎంసీ అధికారులు స్థానిక సమస్యలను పరిష్కరించడం లేదంటూ ఫిర్యాదు
- రోడ్లు కాలువలు, వీధిలైట్లు ,పారిశుద్ధ్యం , టౌన్ ప్లానింగ్ సమస్యలపై ప్రస్తావన
- మూర్తియాదవ్ ను క్రిమినల్ అంటూ సంబోధించిన వైఎస్ఆర్‌సీపీ కార్పొరేటర్ బాణాల
- మేయర్ పోడియంను చుట్టుముట్టిన కూటమి కార్పొరేటర్లు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

జీవీఎంసీ కౌన్సిల్ రెండో రోజు సమావేశం రసాభాసగా మారింది. ప్రశ్నలు, చర్చ ఇరువర్గాల తోపులాటతో గందరగోళంగా జరిగింది. ఆయా వార్డులలోని సమస్యలపై కార్పొరేటర్లు కౌన్సిల్లో జీవీఎంసీ మేయర్ నిలదీశారు. దీంతో ఉదయం ప్రారంభమైన జీరో అవర్ రాత్రి వరకు కొనసాగింది. జీరో అవర్‌లో ఒకటి నుంచి 98 వార్డులకు సంబంధించిన కార్పొరేటర్లు, వార్డుల్లో నెలకొన్న సమస్యలపై మాట్లాడారు. ప్రధానంగా వీధిలైట్లు , రోడ్లు కాలువలు, పారిశుధ్యం, టౌన్‌ప్లానింగ్ సమస్యలకు సంబంధించి సమస్యలను లేవనెత్తారు. మంగళవారం నిరసనలతో నినాదాలతో హోరెత్తిన సమావేశం బుధవారానికి వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో బుధవారం ఉదయం 11 గంటలకి ప్రారంభమైన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లకు సంబంధించి అధ్యక్షస్థానంలో ఉన్న మేయర్ హరివెంటక కుమారి సమస్యల గురించి వారంతా తెలియజేశారు. కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలకు సంబంధించి పదిహేను రోజుల్లో వాటి పురోగతి గురించి నివేదిక ఇవ్వాలని ఆమె జీవీఎంసీ కమిషనర్ ను కోరారు. అలాగే సమస్యలను త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా ఆయా విభాగా అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ సమావేశంలో మొత్తం 75 అంశాలతో అజెండా రూపొందించగా అందులో ప్రధానంగా 48 అంశాలతో తొలి అజెండాను రూపంలో పొందుపరిచారు. నగర అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. కొండవాలు ప్రాంతాల్లో వీధిలైట్లు లేకపోవడంతో పాములు బెడద ఎక్కువగా ఉందని కొంత మంది కార్పొరేటర్లు కౌన్సిల్లో ప్రస్తావించారు. ముఖ్యంగా వీధిలైట్లు, కాలువలు, రోడ్లు లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది గురువుతున్నారని, వెంటనే వీటిని ఏర్పాటు చెయ్యాలని కోరారు.

**కూటమి వైసీపీ కార్పొరేటర్ల మధ్య తోపులాట ...**

మధ్యాహ్నం ప్రారంభమైన కౌన్సిల్ సమావేశంలో జీరో అవర్‌రాత్రి వరకు కొనసాగింది. అనంతరం కౌన్సిల్ సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్, జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి పై క్రిమినల్ అంటూ సంబోధించడంతో ఇరు వార్గాల మధ్యతోపులాట జరిగింది. జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,98 మంది కార్పొరేటర్ల మధ్య పీతల మూర్తిని క్రిమినల్ అనడంతో అందరూ అవాక్కయ్యారు. బాణాల శ్రీనివాస్ మూర్తియాదవ్‌కు క్షమాపణ చెప్పాలని కూటమి కార్పొరేటర్లు పట్టు బట్టారు. మేయర్ పోడియంను కూటమి కార్పొరేటర్లు చుట్టుముట్టి భైఠాయించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. వైఎస్ఆర్ సీపీ కార్పొరేటర్లు జైన్ పీవీ సురేష్, కూటమి కార్పొరేటర్లు మూర్తి యాదవ్, బొమ్మిడి రమణ, లేళ్ల కోటేశ్వరరావు, మధ్య తోపులాట జరిగింది. అనంతరం పలువురు కార్పొరేటర్లు తమ వార్డులలో ఉన్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు.

# విశాఖ జాయింట్ సీపీ...డీసీపీ 2లకు బదిలీ

**-ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఫకీరప్ప - అనకాపల్లి ఎస్పీగా తుహిన్‌సిన్హా -నూతన డీసీపీ-2గా మేరీ ప్రశాంతి**

**విశాఖక్రైమ్ సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

రాష్ట్రంలో 16మంది ఐపీఎస్ అధికారులు బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.విశాఖ నగర జాయింట్ సీపీ ఫకీరప్పను ఇంటెలిజెన్స్ ఎస్పీ గా బదిలీ అయ్యారు డిసిపి-2 తుహిన్ సిన్హాను అనకాపల్లి ఎస్పీగా బదిలీ చేసారు. ఈయన స్థానంలో వెయింటిగ్ లో ఉన్న మేరీ ప్రశాంతిని నియమించారు. సీఐడీ ఐజీగా వినీత్‌బ్రిజ్ లాల్ పీ అండ్ ఎల్ ఐజీగా వినీత్‌బ్రిజ్ లాల్ పీ అండ్ ఎల్ ఐజీగా ఎం రవిప్రకాష్, పీహెచ్‌డీ రామకృష్ణను ఇంటెలిజెన్స్ ఐజీగా బదిలీచేశారు. ఆర్ ఎన్ అమ్మిరెడ్డికి డీజీపీ కార్యాలయంలో డీఐజీ అడ్మిన్‌గా పోస్టింగ్ ఇచ్చారు. సీహెచ్ విజయరావుకి రోడ్డు స్టేఫ్టీ ఆథారిటీగా డీఐజీ అడ్మిన్‌గా పోస్టింగ్ ఇచ్చారు. సీహెచ్ విజయరావుకి రోడ్డు సేఫ్టీ ఆథారిటీ గా డీఐజీ పోస్టింగ్ ఇచ్చారు. సిద్ధార్ధ్ కౌషల్‌కి శాంతి భద్రతల ఏఐజీగా పోస్టింగ్ ఇచ్చారు. ఎం. దీపికను ఏపీస్పీ 3బెటాలియన్ కమాండెంట్‌గా జి రాధికకు ఒంగోలులోనిపోలీసు ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఆరిఫ్ హాఫీజ్‌కి ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. కేవస్‌ఎస్‌వీ సుబ్బారెడ్డిని పీటీఓ ఎస్పీగా నియమించారు. బాపూజీ అట్టాడను పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు కే.తిరమలేశ్వర్‌రెడ్డిని ఎన్టీఆర్ కమిషనరేట్‌లో క్రైమ్ డీసీపీగా కేవీ శ్రీనివాసరావును పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# పెదమామ..కూతురు, అల్లుడు మధ్య వివాదం

**గొలుగొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం శ్రీరాంపురంలో దారుణమైన సంఘటన చోటు చేసుకుంది. రెండు కుటుంబాల మధ్య వివాదం ఒక వివాహిత ప్రాణాలు బలి తీసుకుంది. పెద మామ కూతురు అల్లుడు మధ్య వివాదం కత్తితో దాడి సంఘటన లో కూతురు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. అల్లుడు రామకృష్ణ తీవ్ర కత్తిపోట్లతో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నాడు, వివిరాల్లోకి వెళ్తే గొలుగొండ పంచాయితీ శివారు శ్రీరాంపురం గ్రామానికి చెందిన చిటికెల తాతీలు(65) తో తన తమ్ముడు కూతురు రుత్తల వరలక్ష్మి (40) భర్త రామ్మృష్ణ (45) మధ్యపొలంలో చెలరేగిన వివాదంలో ఇంటిదగ్గర కత్తితో ఇరువురు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో తాతీలు మెడపై గాయం కాగా తిరిగి జరిపిన దాడిలో వరలక్ష్మికి రెండు చేతులు తెగిపోగా రామకృష్ణకు తల నుండి మెడ భుజం చెవు దగ్గర కత్తి నరకలు పడ్డాయి. ఈ సంఘటన లో ప్రాథమిక చికిత్స పొందుతూ వరలక్ష్మి మృతి చెందిదని బంధువులు తెలిపారు. రామకృష్ణ ప్రస్తుతం వైద్యం పొందుతున్నాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన గొలుగొండ ఎస్సై పి రామారావు వివరాలు అందజేశారు. ఫిర్యాదు నమోదు చేశామని ముద్దాయి తాతీలపై హత్యాప్రయత్నం కేసు నమోదు చేశామని అన్నారు. మృతి సంఘటనపై అయితే తాతీలను రిమాండ్‌కు తరలిస్తున్నామని అన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం

7వ పేజీ తరువాయి..

పెద్దఎత్తున ఐటీ పెట్టుబడులు తీసుకువస్తాం ఎమర్జింగ్ టెక్నాలాజీస్‌పై దృష్టిసారిస్తున్నాం డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాం గతంలో ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం. దాదాపు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. భూమి కూడా ఇచ్చి శంకుస్థాపన కూడా చేశాం, వైసీపీ ప్రభుత్వంలో నీరుగారిపోయింది.వారందరితో సామవేశమై త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం.

**గత ఐదేళ్లలో విధ్వంసం చేశారు**

పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న రాయితీలను అందజేస్తాం వారం రోజుల్లో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తాం పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం గత ఐదేళ్లలో విధ్వంసం చేశారు. ఈడీబీ (ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు)ని రద్దు చేశారు దీనిని పునరుద్ధరించాం. గతంలో ఐటీ మంత్రి ఎప్పుడూ ఐటీ పరిశ్రమలతో సమావేశం నిర్వహించలేదు మేం ఫోకస్డ్‌గా వెళ్తున్నాం...టాటా చైర్మన్ స్వయంగా వచ్చారు. ఇప్పుడు వైజాగ్ గురించి ఏపీ గురించి మాట్లాడుకుంటూన్నారు గతంలో లులుకు బాబు రెడ్‌కార్పెట్ వేసి తీసుకువచ్చారు. 20వలే మందికి ఉద్యోగాలు వచ్చేవి జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ఏపీలో తప్ప అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామన్నారు. పొరపాటున మళ్లీ సైకో వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు.

**విశాఖ ఉక్కుపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది**

చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై వారిపై న్యాయబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది మేం ఎవరం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. ప్రజలకు అందుబాటులో ఉన్నాం. ఎన్నికలకు ముందు విశాఖ ఉక్కు కర్మాగారపైవేటీకరణకు వ్యతిరేకంగా మేం మాట్లాడాం గత ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమలను పట్టించుకోలేదు. వారికి కావాల్సిన రాయితీలు ఇవ్వలేదు. మైనింగ్ రద్దు చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చేర్చే లేదు వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని మా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టంగా చెప్పారు. కేంద్రం ఇటీవల రూ.500కోట్ల గ్రాండ్ కూడా ఇచ్చింది.

**తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయి**

బాబాయి హత్యకేసులో జగన్‌రెడ్డి ఎందుకు సీబీఐ విచారణ కోరలేదు సీబీఐ కోర్టుకు వెళ్లకుండా ఎగ్గొడుతున్నారు. తిరుమల లడ్డూపై ప్రమాణానికి నేను సిద్ధమని సవాల్ చేస్తే...వైవీ సుబ్బారెడ్డి పారిపోయారు. నెయ్యిని మార్కెట్ ధర కంటే 40 శాతం తక్కువ ధరకు ఇచ్చారు. సిట్‌లో అన్ని విషయాలు బయటకు వస్తాయి. వైసీపీ కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఇవాళ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. రాజకీయాలు కాదు కావాల్సింది.

# నెం.1 రాష్ట్రంగా ఏపి అభివృద్ధికి రూట్ మ్యాప్..!

7వ పేజీ తరువాయి..

కృషిచేస్తాం. అయితే కేవలం పోర్టులు ఎయిర్‌పోర్టులు ఉంటే మౌలిక సదుపాయాలు అభివృద్ధి ద్వారా వచ్చిన సంపద సమాజంలో అన్ని వర్గాలకు పంపిణీ చేయడమే అసలైన అభివృద్ధి దేశంలో 2వ అతిపెద్ద ఎయిర్‌పోర్టుగా నేడు హైదరాబాద్ ఎయిర్‌పోర్టు అభివృద్ధి చెందింది. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం ద్వారా విశాఖలో దేశంలోనే మెరుగైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తాం ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మహా విశాఖ తయారుచేయడమే , ఆర్థిక రాజధానికి విశాఖ అభివృద్ధి చేస్తాం. త్వరలో విశాఖలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ రాబోతోంది విశాఖ చెన్నయ్ ఇండస్ట్రీయల్ కారిడార్ పనులను వేగవంతం చేస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతున్నాం. ఇండస్ట్రీఫ్రెండ్లీ విధానాలతో త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీ ఐటీ ఎలక్ట్రానిక్స్ పాలసీలు ప్రకటిస్తాం. ముఖ్యమంత్రి నేతృత్వ ంలో ఈడిబి క్రియాశీలకంగా పనిచేయబోతుంది. ప్రస్తుతం దేశంలో 9వ అతిపెద్ద ఎకనమిక్ సిటీగా ఉన్న విశాఖ పట్నాం రాబోయే అయిదేళ్లలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా తీర్చిదిద్దుతాం దేశంలో 9వ అతిపెద్ద ఎకనమిక్ సిటీగా ఉన్న విశాఖ రాబోయే అయిదేళ్లలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా తీర్చిదిద్దుతాం రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు జిఎంఆర్ చేస్తున్న కృషి అభినందనీయం రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యసాధనలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి. వికసిత్ ఏపీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని మంత్రి నారా లోకేష్ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వాన వేగవంతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసికుంటున్నట్లు రాష్ట్ర రోడ్డు భవనాలు మౌలిక సదుపాయాలుపెట్టుబడులు మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఇన్‌ఫ్రా అభివృద్ధిలో భాగంగా విశాఖ చెన్నయ్ ఇండస్ట్రీయల్ కారిడార్ హైదరాబాద్, చెన్నయ్ ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. 18నెలల్లో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పూర్తి ఎంపీ భరత్ రాబోయే 18నెలల్లో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విశాఖ ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో విశాఖ దేశంలో 10వ నగరంగా ఉండగా, ఎయిర్ కనెక్టివిటీ విషయంలో మాత్రం 27వ స్థానంలో ఉందని అంటూ ఈగ్యాప్‌ను సరిదిద్దాల్సి ఉందని చెప్పారు. దీనిద్వారా విప్లవాత్మక మార్పులు రావడంతోపాటు చౌకగా విద్యుత్ లభిస్తుంది విశాఖ నగరంలో ఇప్పటికే ప్రారంభమైన ఇన్ ఫ్రా ప్రాజెక్టులపై మంత్రి లోకేష్ దృష్టిసారించి వేగంగా పూర్తిచేసేందుకు సహకరించాలి షీలానగర్ సబ్బవరం రోడ్డు విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయి. అనకాపల్లి భీమిలి రోడ్డు విశాఖ నగరం గుండా వెళ్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది,. ఈ సమస్య పరిష్కారానికి 12ప్లై ఓవర్ ప్రతిపాదించాం ఎలివేటెడ్ హైవే రోడ్డు నిర్మించే అంశాన్ని పరిశీలిస్తున్నాం ట్రాఫిక్ నియంత్రణకు స్వల్పకాలిక దీర్ఘకాలిక మార్గాలను అన్వేసిస్తున్నాం అధునాతన టెక్నాలజీతో హౌసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకురావాలి మంత్రివర్గంలో యువనాయకత్వంతో విశాఖనగరం వేగవంతంగా అభివృద్ధి సాధించబోతోంది ఇందుకు పారిశ్రామిక వేత్తలు తమవంతు సాహ సహకారాలు అందించాలని ఎంపి భరత్ విజ్ఞప్తిచేశారు. సిఐఐ విశాఖ జోన్ చైర్మన గ్రంధి రాజేష్, ప్రతినిధులు ఈ. శంకరరావు వి. అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అపార్టుమెంట్‌లో జీవీఎంసీ ఓపెన్‌జిమ్ పరికరాలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

పెదవాల్తేరు విశాఖ ఆసుపత్రి దారిలో ఉన్న ఓషియానా అపార్ట్‌మెంటులో జీవీఎంసీ పార్కులో ఉండాల్సిన ఓపెన్ జిమ్ పరికరాలు ప్రత్యక్షమయ్యాయి. అయితే వీటని ఎవరు తరలించారో తెలియక అపార్ట్‌మెంట్ వాసులు విస్మయం వ్యక్తవ చేస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన ఈ పరికరాలను ఓ ప్రైవేట్ అపార్ట్‌మెంట్ లో భద్రపరచడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరికరాలు పాడైతే జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం పరిధిలోనిస్టోర్ లకు తరలించాల్సి ఉంది అలా కాకుండా దాచిపెట్టడం వెనుక ఎవరి హస్తం ఉందో తెలియాల్సి ఉంది. ఈమేరకు అపార్టుమెంట్ వాసులు జీవీఎంసీ కమిషనర్‌గా ఫిర్యాదు చేశారు. ఈనేపధ్యంలో జిమ్ పరికరాలను మంగళవారం ఉదయం జీవీఎంసీ అధికారులు వచ్చి శివాజీపార్కుకు తరలించారు. ఫిర్యాదు మేరకు క్రైం ఏడీసీపీ ఎం మోహన్ రావు సీఐ బంగారు పాప దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లోకేష్‌కు విరాళాలు అందజేసిన ప్రముఖులు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

వరద బాధితుల సహాయార్థం మంత్రి లోకేష్ కి పలువురు చెక్కులను అందజేసారు. బుధవారం ఐటీ సదస్సు కోసం నగరానికి చేరుకున్న లోకేష్‌ని వీరు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం విశాఖకు చెందిన పీఎస్ మస్తాన్ రావు (హిందుస్థాన్‌ఎంటర్‌ప్రైజెస్) రూ.10లక్షల విరాళం, హైదరాబాద్‌కు చెందిన సురేష్( శ్రీనివాస ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ) 10లక్షల రూపాయల చెక్కును, విశాఖకు చెందిన ఎన్ రవికిషోర్ (ఆమ్‌జుర్‌ఇన్ఫోటెక్ ప్రైవేట్ లమిటెడ్ ) రూ.3లక్షల విరాళం అంజేశారు. విశాఖకు చెందిన శ్రీహరిరావు (క్వాంట్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) 2లక్షల విరాళం అందజేశారు. విశాఖకు చెందిన వెంచర్ ఆఫ్ షోర్ ఇన్ఫోమాట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు రూ.లక్ష రూపాయల చెక్కు అందజేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు తమవంతు సాయం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు మంత్రిలోకేష్ తెలిపారు.

# అట్టహాసంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

ఈనెల 27న జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో వివిధ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్ తెలిపారు. టూరిజం పీస్ థీమ్‌తో వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం స్థానిక ఆర్‌కెబీచ్ రోడ్లు అందరి భాగస్వామ్యంతో టూరిజం వాక్ జరుగుతుందని ఉదయం నుంచి 12గంటలకువరకు వివిధ అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. ఈ మేరకు సబందిత అధికారులను ఆదేశిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. పటిష్ఠ ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజలు అధికారులు భాగస్వామ్యమై వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విక్టరీ సీ వరకు టూరిజం వాక్ నిర్వహణకు సంబందించిన ఏర్పాట్లు చేయాలని టూరిజం జీవీఎంసీ వీఎంఆర్డీఏ అధికారులను ఆదేశించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎస్సే రైటింగ్ ఆర్ట్ ఫెయింటింగ్ పోటీలను జాగ్రత్తగా నిర్వహించాలని డీఈవో ఆర్ఐవో డీవీఈవోలను ఆదేశించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మూడు విభాగాల్లో బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆ రోజు సాయంత్రం 6 గంటల నుంచి స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని టూరిజం పీస్ అనే థీమ్‌తో వేడుకలు జరుగుతాయనీ విద్యార్థులు కళాకారులు ఆద్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టూరిజంకు సంబందించిన ఆవిష్కరణలు చేయనున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

# నారా లోకేష్‌ను సత్కరించిన బుద్ధ నాగజగదీష్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విశాఖలలో ఐటీ సదస్సుకు విచ్చేసిన సందర్భంగా మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ విశాఖ విమానాశ్రయంలో కొలుసుకుని లోకేష్‌ను శాలువా వేసి సత్కరించారు. ఈ సందర్భంగా మంచి ప్రభుత్వం కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని ప్రజల్లో మంచి స్పందన వస్తుందని పార్టీ కార్యకర్తలు, నాయులు మహిళలు రైతులు పాల్గొన్నారు అని నాగజగదీష్ వివరించారు.

# హిందువుల్లారా ఏకం కండి..ప్రతి ఒక్కరూ కదిలి రండి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

పపంచ ప్రజల ఆరాధ్యదైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరునికి తీరని దుర్మార్గ చర్యలతో అపవిత్రతనిచ్చిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తల నేలకు అనించి తిరుమలేశునికి మన్నించాలని వేడుకోవాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. దేవదేవుని ప్రసాదాన్ని ధనకక్కుర్తి తో తన మత ఆపేక్షతో హిందుత్వాన్ని కించపరుస్తూ చేసిన దుర్మార్గపు చర్యలకు జగన్ తోపాటు సహకరించిన వారందరూ ప్రతి హిందువుకు పేరు పేరునా క్షమాపణలు చెప్పి ఆ వేంకటేశుని పేరు గుండు కొట్టించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నేతృత్వంలో జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఏర్పాటు చేసిన నిరసన సభలో తెలుగుశక్తి అధ్యక్షుడు రామ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కానీ ఏ హిందువూ కానీ ఏనాడు ఏమతాన్ని కించపర్చలేదన్నారు. అన్నదమ్ముల్లా మెలిగే హిందువుల సౌమ్యతను లూకువగా తీసుకుని మనం గొప్పగా తల్లిగా భావించే గోమాత పణం పెట్టి అపవిత్రంగా ఆవు నెయ్యి పేరుతో ఇతర మూగ జీవాల అవశేషాల తైలాలను ఉద్దేశపూర్వకంగా వినియోగించి పవిత్రతకు ఒడిగట్టి పాపాన్ని భక్తులకు అంటగట్టి జగన్ రెడ్డి అతని బృందానికి తగిన బుద్ధి చెబుతామని ఆయన పిలుపునిచ్చారు.

# వార్డులో సమస్యలపై గళం విప్పిన కార్పొరేటర్ రోహిణిరామన్

**ఆరిలోవ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

జీవీయంసీ కౌన్సిల్ ప్రారంభం రోజున నిరసనలతో దద్దరిల్లిన కౌన్సిల్ హాల్, బుధవారం స్థానిక సమస్యల చర్చలతో మొదలైయింది. ఇందులో భాగంగా స్థానిక 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ తన వార్డు సమస్యలపై కౌన్సిల్‌లో గళంవిప్పారు. వార్డులో పలు చోట్ల వీధి దీపాల వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అదే విధంగా పెదగదిలి నుండి ఆరిలోవ అంబేద్కర్ విగ్రహం వరకు ప్రారంభం అయిన రోడ్లును మధ్యలోనే నిలిచిపోయాయని, క్రాంతినగర్ నందు కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఆరిలోవ పోలీసుయ స్టేషన్ వెనుక జరిగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు మధ్యలోనే నిలిచిపోయిందని కౌన్సిల్‌లో ప్రస్తావించారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని, నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను పూర్తి చేయాలని కౌన్సిల్‌లో కోరారు.

# పిఎం విశ్వకర్మ యువజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జగదాంబ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

విశాఖ జిల్లా , సిటీ నాయిబ్రాహ్మణ సేవా సంఘం గాజువాక నియోజకవర్గం నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పిఎం విశ్వకర్మ యోజన పథకం లోన్స్ బిహెచ్‌పివి జోనల్ సంతోష్‌మాత గుడిలో ఆన్లైన్ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విశాఖ జిల్లా అధ్యక్షుడు నరవపైడిరాజు సిటీ అధ్యక్షులు ఆతవ సుబ్బారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరవపైడిరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతి వృత్తిదారులను ఉద్దేశించి పిఎం విశ్వకర్మ లోన్స్‌ని పెట్టడం జరిగింది.మంగళవారం గాజువాకలో ఉన్న సుమారు 300 మంది నాయిబ్రాహ్మణులంతా ఆన్లైన్‌ద్వారా పిఎం విశ్వకర్మ లోన్స్‌కి దరఖాస్తు చేసారన్నారు. ఆతవ సుబ్బారావు మాట్లాడుతూ సుమారు సిటీలో వెయ్యిమంది అప్లై చేసి ఉన్నారు. ఈ కార్య క్రమాన్ని నిరుపేద నాయిబ్రాహ్మణులు అందరూ ఉపయోగించుకోవాలని లోను సుమారు లక్ష రూపాయలు, సామాన్లకు 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అప్పలరాజు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో ఉన్న సుమారు 40 జోన్లు ట్రిజోన్‌లో ఆన్‌లైన్ చేయబడుతుందన్నారు. గాజువాక నియోజకవ్గ సభ్యులు సిహెచ్ పోలారావు, శ్రీనివాసరావ,కె.పాపారావు, బంగారయ్య, ఎ.రమణ, కె.గోవింద్, కె.చిరంజీవి, ఎం.సత్యనారాయణ, కృష్ణకన్నబాబు, జి.కృష్ణ,పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 27న మధురవాడ సబ్‌స్టేషన్ ఏరియాలో విద్యుత్ అంతరాయాలు

**మధురవాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

ఈనెల 27న శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మధురవాడ సబ్ స్టేషన్ నందు గల 11కెవి చంద్రపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని, ఆ ఏరియాలు చంద్రపాలెం మధురవాడ మెయిన్‌రోడ్డు, దుర్గనగర్ 1, దుర్గనగర్ 2, కృష్ణనగర్ పోర్ట్ కాలనీ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు అని కావున ప్రజలకు తెలిపారు. సహకరించవలసిందిగా ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్3, విశాఖ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# మెక్‌డోవెల్స్ నుంచి నూతన శ్రేణి ప్రీమియం లెజెండరీ బ్రాండ్ విస్తరిస్తోంది

**విశాఖపట్నం సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ అనంతరం సామాజిక క్రమంలో పలు మార్పులు విధానాలు వచ్చాయి. సాంఘికీకరణ సంబంధాలు వేడుకల విషయానికి వస్తే జీవితాన్ని ఉత్సాహంగా చురుకుగా జీవించాలనే కొరిక ప్రజల్లో పెరుగుతోంది. భారతదేశంలో దీనికి భిన్నంగా ఏమీ లేదు వృద్ధి చెందుతున్న మధ్య భారతదేశం అలాగే జెన్‌జి యుక్తవయస్సులోకి అడుగుపెట్టడం పరిణితితో కూడిన అనుభవాల కోసం చూస్తున్న మిలీనియల్స్ కొత్త స్థితి చిహ్నాల ఆవిర్భావానికి దారితీయడంతో ఈ మార్పు మరింత ఊపందుకుంది. సంప్రదాయం విస్కీ కి మించిన దృష్టికోణంతో మెరుగైన మధ్యపాన అనుభవాల కోసం కోరిక పెరుగుతోంది కాక్‌టెయిల్ సంస్కృతి వృద్ధి కూడా అదే విషయాన్ని ధృవీకరిస్తోంది. వినియెగదారులు యువకులు పెద్దలు మరింత ప్రయోగాత్మకంగా వ్యవహరిస్తున్నారు. మెరుగైన నాణ్యత మద్యపాన అనుభవాలకు ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి. దాని ప్రత్యేకమైన ఫ్లేవర్ ప్రొఫైల్‌లతో మెక్‌డోవెల్స్ కో నుంచి సిరీస్ ప్రయోగాలు చేయాలనుకునే వారి కోసం మిక్స్‌బిలిటీ ఇన్వెంటిక్ కాక్‌టేయిల్‌ను మెరుగుపరచేందుకు సెట్ చేయబడింది. కొత్త ఊహించని కనెక్షన్‌లు వేడుకులకు ఇది మార్గ్యం సుగమం చేసు్తుంది. అని వివరించారు. ఆధునికతను కదిలించే సాహసోపేతమైన దూకుడుతో దీన్ని సరికొత్తగా పునర్నిర్మించారు. ప్రతి మార్పు వివిధ సందర్భాలలో అభిరుచి ప్రొఫైల్స్‌కు అనుగుణంగా రూపొందించగా ఇది సాహసోపేత కోసం రుచుల సింఫొనీని ప్రదర్శిస్తుంది.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..!

**రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి**



**కూనవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు వృద్ధాప్య పింఛన్లు రూ.3వేల రూపాయల నుండి రూ.4వేల రూపాయలకు పెంచడం, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటలింగ్ చట్టాన్ని రద్దు చేయడం జరిగిందని, ఇంకా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించనున్నట్లు రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరిషాదేవి అన్నారు. కూనవరం మండలంలో బుధవారం 'ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పెదార్కూర్, అభిచర్ల గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలకు దీపావళి నుండి వంటగ్యాస్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలకు నెలకు రూ.1500 రూపాయలు ఇచ్చే కార్యక్రమం కూడా త్వరలో అమలు కాబోతున్నట్లు ఆమె తెలిపారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం ఈ ప్రభుత్వం పనిచేస్తుందని కూడా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గిరిబాబు, ఎంపిడీఓ కెఆర్ విజయ, తెలుగుదేశం మండల అధ్యక్షులు బరపాటి ప్రకాష్, కూటమి నాయకులు నోములల రామారావు, పాయం వెంకయ్య, జనసేన నాయకులు నరేంద్ర, సర్పంచ్ నాగమణి, జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపిపి పాయం రంగమ్మ, సిఐ కన్నపరాజు, ఎస్సై శ్రీనివాస్, టిడిపి రంపచోడవరం అబ్జర్వర్ శ్రీనివాసరావు, పొడియం అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా రైల్వే బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**జ్ఞానాపురం , సెప్టెంబరు 25 , ప్రభాతవార్త**

అఖిల భారత ఇంటర్ రైల్వే బాక్సింగ్ పోటీలు రెండో రోజు పోటా పోటీగా సాగాయి. రైల్వే మైదానంలో నిర్వహిస్తున్న ఈ క్రీడలు 78వ పురుషులు, 17వ మహిళలు బాక్సింగ్ ఛాంపియన్ షిప్ కోసం నిర్వహిస్తున్నారు. పలు జోన్ల నుంచి 30 బౌట్స్ ఆటగాళ్ళు పాల్గొన్నారు. 63 కిలోల మహిళా కేటగిరిలో వాక్‌ఓవర్‌గా, ఈస్ట్రన్ -నార్త్ వెస్ట్రన్ రైల్వే మధ్య పోటీలో 4-1 తేడాతో గెలుపొందారు. 52 కిలోల్లో నార్లరన్ రైల్వే ఈస్ట్‌కోస్ట్ రైల్వే మధ్య సాగిన పోరులో నార్తరన్ రైల్వే 4-1 తేడాతో గెలుపొందింది. ఇలా 17 బౌట్స్‌లో నిర్వహించిన పోటీల్లో పలు రైల్వే విభాగాలు విజయపరంపర మోగించాయి.

# ఏజెన్సీలో ఇసుక విధానం అమలు చేయాలి

**పాడేరు,సెప్టెంబర్25,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీ ఏజెన్సీలో అమలు చేసి గిరిజన ప్రాంత ఇసుక రవాణాదారులు,కూలీలు,వాహన యమానులకు వెసులు బాటు కల్పించాలని డిమాండ్ చేస్తూ పాడేరు డివిజన్‌కు చెందిన ట్రాక్టర్లు,మినీ టిప్పర్లు గిరిజనయజమానులు గత నాలుగు రోజులుగా పాడేరు మండలం చింతలవీధి రోడ్డులు వాహనాలను నిలుపుదల చేసి ప్రభుత్వ అధికారుల చర్యలకు నిరసన తెలియజేస్తున్నారు.ట్రాక్టర్లు,మినీ టిప్పర్లు వివిద గృహ నిర్మాణాలకు,రహదారుర్లు నిర్మాణాలకు, ఇంజనీరింగ్ పనులకు ఇసుక రావాణా చేయకుండా వాహనాలు నిలుపుదల చేసి బంద్ పాటించడంతో ఇసుక అందుబాటులో లేకపోవడంతో వివిద నిర్మాణా పనులను బ్రేక్‌పడింది.గత ఆదివారం నుంచి వాహనాలను నిలిపివేసి నిరసన తెలయజేయడమే కాకుండా బుధవారం వాహన యజమానులు,డ్రైవర్లు రోడ్డుపైనే వంటా వార్పు చేసి రోడ్డుపైనే బోజనాలను చేసారు.చింతలవీధి జంక్షన్ నుంచి కాటేజీల వరకూ రోడ్డు ప్రక్కనే టిప్పర్లు,ట్రాక్టర్లు నిలిపివేయడంతో సుమారు రెండు కిలో మీటర్లు వరకూ వాహనాలు కనిపిస్తున్నాయి.పాడేరు డివిజన్ శ్రీ కనకమహాలక్ష్మి మోదమాంబట్రాక్టర్స్ మరియు వేన్స్ ఓనర్స్ వేల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు సీదరి మంగ్లన్నదొర.కార్యదర్శిటి.నాగబాబు మాట్లాడుతూ ఇసుక పాలసీ విధానం ఏజెన్సీలో అమలు చేసి తమకు న్యాయం చేయాలన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం, 26 సెప్టెంబరు, 2024




మంత్రి లోకేష్‌ను కలిసిన విరాళాలు

## అందజేసిన పలువురు ప్రముఖులు



6లో



6లో

## విమానాశ్రయంలో లోకేష్‌ను సత్కరించిన బుద్ధ నాగజగదీష్

# నెంబర్ 1 రాష్ట్రంగా ఏపి

- చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు.. ఆ దిశగా రూట్‌మ్యాప్
- 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంలో పారిశ్రామిక వేత్తలు భాగస్వామ్యం కావాలి
- సిఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌లో మంత్రి నారా లోకేష్





విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి దేశంలో నెం 1 రాష్ట్రంగా అభివృద్ధి చేయడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేశామని రాష్ట్ర విద్య ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఏపీ శాఖ ఆధ్వర్యన నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌కు మంత్రి లోకేష్ ముఖ్య అతిధిగా హాజరుకాగా ఆర్‌అండ్‌బి మౌలిక సదుపాయాలు పెట్టుబడులు మంత్రి జనార్ధన్ రెడ్డి, సిఐఐ ఏపి శాఖ చైర్మన్ వి మురళీకృష్ణ జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ బిజినెస్ చైర్మన్ జిబిఎస్ రాజు అతిధులుగా హాజరయ్యారు. లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సదస్సుకు జాతీయ స్థాయి ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సులో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పన అత్యధిక ప్రాధాన్యత నిస్తోంది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వ చర్యల కారణంగా అయిదేళ్లగా స్పీడ్ బ్రేకర్లు పడ్డాయి. అన్ని విధాలా నిర్లక్ష్యానికి గురైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడానికి అన్ని చర్యలూ తీసికుంటున్నాము. అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి చంద్రబాబు నేతృత్వంలో ప్రధానం మేం దృష్టిసారించాం అందులో భాగంగా ప్రతిజిల్లాలో ఒక రంగంపై దృష్టిసారించి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నాం కర్నూలు జిల్లాలో రెనుయవబుల్ ఎనర్జీ అభివృద్ధిపై దృష్టి సారిస్తాం... రాబోయే అయిదేళ్లలో 72గావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం ఇందులో భాగంగా హైడ్రో విండ్, సోలార్ విద్యుతు ఉత్పత్తిల ప్రాజెక్టులు అక్కడకు వస్తాయి. అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్ మ్యాను ఫ్యాక్చరింగ్ చిత్తూరు, కడప జిల్లాలో ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్ ప్రకాశం బయోఫ్యూల్ కృష్ణా గంటూరు జిల్లాల్లో క్యాపిటల్‌రీజియన్, గోదావరిలో ఆక్వా ఉత్పత్తుల పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం. రోడ్లు మౌలిక సదుపాయలు గత అయిదేళ్లుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. దేశంలోనే అతిపెద్ద పెట్రో కెమికల్ కారిడార్ అక్కడ రాబోతోంది. విశాఖలో అంతర్జాతీయ స్థాయి డాటా సెంటర్ విశాఖ పట్నాన్ని ప్రపంచంలోనే నెం.1 ఐటి హాబ్‌గా తయారు చేయాలన్నాది మా లక్ష్యం. ఉత్తరాంధ్రను ఫార్మా హబ్ తీర్చిదిద్దుతాం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభయ్యాక విశాఖతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు విప్లవాత్మ కమైన అభివృద్ధి సాధిస్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎయిర్ కనెక్టివిటీ ఏర్పాటుకు - మిగతా 6లో

## ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం

- అసలు చర్చే లేని అంశంపై వైసిపి దుష్ప్రచారం
- విశాఖను ఐటి కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- గత వైసిపి పాలనలో వెనుకబడిన ఏపిని ముందుకు తీసుకెళ్తాం
- విశాఖలో సిఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సు అనంతరం మీడియాతో మంత్రి నారా లోకేష్





విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చే లేదని...వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని స్పష్టం చేశారు. విశాఖ నోవాటెల్ లో సీఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత ఏపీలో పెద్దఎ త్తున పెట్టుబడులు పేట్టేందుకు అనేకమంది పారిశ్రామికవేత్తలు అందుకు కావా ల్సిన ఫైనాన్షియర్స్ విశాఖకు ఏం చేయాలి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎలాముందుకు తీసు కెళ్లాలి. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణంతో పాటు భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో పాటు భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో పాటు భోగాపురానికి రోడ్డు మెట్రో కనెక్టివిటీపై చర్చించడం జరిగింది. అభివృద్ధి వికేంద్రీకరణ భాగంలో ఒక్కో జిల్లాకు ఒక్కో ఫోకస్ ఏరియా గతంలోనే టీడీపీ ప్రభుత్వం రూపొందించింది. గతంలోనే అనేక పెట్టుబడులు వచ్చాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్పీడ్‌బ్రేకర్‌లా అవి ఆగిపోయాయి వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు ఏం చేయాలనే అంశాలపై కూడా చర్చించడం జరిగింది.

**గత వైసీపీ పాలనలో వెనుకబడిన ఏపీని ముందుకు తీసుకెళ్తాం**

గత ప్రభుత్వం రోడ్లు నిర్మించలేదు. కనీస గుంతలు కూడా పూడ్చలేదు దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు పారిశ్రామికవేత్తలు కూడా వెనక్కి వెళ్లిపోయారు ఎకనామిక్ యాక్టివిటీ మొత్తం రివైజ్ చేయాలని మౌలిక సదుపాయాలపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలి. వెనుకబడిన ఏపీని మళ్లీ ముందుకు తీసుకుళ్లేందుకు సమ్మిట్ ద్వారా చర్చిస్తున్నాం వారి సలహాలతో వాటిని ముందుకు తీసుకెళ్తాం 20లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం ఎవరెక్కువ ఉద్యోగాలు కల్పిస్తే అందుకు తగ్గట్లుగా రాయితీలు కల్పిస్తే అందుకు తగ్గట్టుగా రాయితీలు కల్పిస్తాం... పెట్టుబడులను పెద్దఎత్తున ఆహ్వానిస్తున్నాం. విశాఖను ఐటీ డెస్టినేషన్ గా తీర్చిదిద్దుతాం గతంలో అనేక డేటా సెంటర్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాం.. గత ప్రభుత్వం పక్కనపెట్టేసింది. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున విశాఖలో పెట్టుబడులు రాబోతున్నాయి విశాఖను ఇతర రాష్ట్రాలతో పోటీపడే విధంగా చేస్తాం. నిరుద్యోగ యువతకు సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. ఇప్పటికే అనే ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీతో మేం చర్చించాం. ఇప్పటికే విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలతో సమావేశమై వారికున్న సమస్యలపై చర్చించడం జరిగింది. అవన్నీ పరిష్కరించడం జరిగింది. ఓ పెద్ద ఐటీ కంపెనీ 1500మందికి ఉద్యోగాలు కల్పించనుంది. వచ్చే ఐదేళ్లలో 20 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. ఆ కంపెనీకి గతంలో వీధిదీపాలు కల్పిస్తాం ఆ కంపెనీకి గతంలో వీధిదీపాలు కూడా వేయలేదు వారికి కావాల్సిన బస్ సౌకర్యాలు అందజేయాలేదు. అవన్నీ క్లియర్ చేశాం. కొంతమంది పారిశ్రామికవేత్తలు కూడా వచ్చారు. ఫీల్డ్ విజిట్స్‌కి కూడా వెళ్తున్నాం.

**రాబోయే వంద రోజుల్లో ఐటీ పాలసీ తీసుకువస్తాం**

రాబోయే వంద రోజుల్లో ఐటీ జీసీసీ పాలసీ తీసుకువస్తాం రాబోయే రోజుల్లో - మిగతా 6లో

## అపార్ట్‌మెంట్‌లో జివిఎంసి ఓపెన్ జిమ్ పరికరాలు



6లో



6లో

## వీఎంఆర్డీఏ సీయూపిగా శిల్ప బాధ్యతల స్వీకరణ





టీడీపీ ప్రభుత్వంలో ఆధాని డేటా సెంటర్‌కు కేటాయించిన ప్రాంతాన్ని పరిశీలించి తిరిగి వెళ్తున్న ఐటీ శాఖ మంత్రి లోకేష్, విశాఖ ఎంపీ శ్రీభరత్ - విశాఖపట్నం, ప్రభాతవార్త

రేపు అట్టహాసంగా

## ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

- ఉదయం బీచ్ రోడ్‌లో టూరిజం వాక్, సాయంత్రం ఉడా చిల్డ్రన్ ఎరీనాలో సంబరాలు
- పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ హరేందిరప్రసాద్



6లో

## ఆపరేషన్ ... మయన్మార్

- సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న మరొకరిని కాపాడిన సిపి శంఖబ్రత బాగ్చి
- సురక్షితంగా విశాఖకు చేరుకున్న చిన ముషిడివాడకు చెందిన బాధితుడు





11లో

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం పాతర్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వైసీపీ హాయాంలో నిర్మించి అసంపూర్తిగా వదలేసిన పాఠశాల భవనం స్లేడ్ కూలి కృష్ణంరాజు అనే పదో తరగతి విద్యార్థి చనిపోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మరో విద్యార్ది ఈ ఘటనలో గాయపడటం



బాదాకరం పాఠశాలల్లో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం విద్యార్ది కుటుంబాన్ని ఆదుకుంటాంఅని విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.

విశాఖపట్నం, ప్రభాతవార్త

## వైసిపికి ఎస్‌ఏ రహమాన్ రాజీనామా



విశాఖపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వా నికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి వుడా మాజీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ రహమాన్ రాజీనామా చేశారు. బుధవారం డాబాగార్డెన్స్ లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమానికి పెద్దపేట వేస్తానని చెప్పడంతో స్థానిక ముస్లిం నేతల కోరికతో ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. మైనారిటీ శాఖ మంత్రి ఫరూఖ్ వచ్చే నెలలో విశాఖ వస్తున్న నేపథ్యంలో ఆయనతో మాట్లాడాక ఇందుకు సంబంధించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా స్థానిక ముస్లింల పెద్దల అభిప్రాయం తీసుకుంటామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ముస్లిం ల ప్రయోజనాలను ఏమాత్రం పరిరక్షించలేకపోయిందని వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడంలో విఫలమైందన్నారు. ముస్లిలం సమస్యలను పలుసార్లు వైసీపీ ముఖ్యనేతలకు నివేదించినప్పటికీ ఫలితం లేకపోయిందని చెప్పారు. ముస్లింల ఆస్తులను పరిరక్షిస్తామని హామీ ఇవ్వడంతో తాను వైసీపీకి రాజీనామా చేసినట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు విశాఖ విఐపి రోడ్డులో రాకపోకలకు ఆంక్షలు బీచ్ రోడ్డులో వ్యూపాయింట్ పేరు మార్పు వంటివి వద్దని తాను చెప్పినా వారెవరూ పట్టించుకోలేదని తెలిపారు. ముస్లిం నేతలు రహంతలు రహంతుల్లా బేగ్ ఎస్కే అహ్మద్ అలీ, ఎస్ కె మునీర్ బాబా, మునీర్ ఎస్ జె బుఖారి, తదితరులు పాల్గొన్నారు.

## పెద మామ, కూతురు , అల్లుడు మధ్య వివాదం

- కత్తితో దాడి ఘటనలో అల్లుడికి తీవ్ర గాయాలు ..
- చికిత్స పొందుతూ కేజీహెచ్‌లో కూతురు మృతి





6లో

ఉద్దండపురం జాతీయ

## రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు యువకులు మృతి.. మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు
- కేసు నమోదు చేసిన పోలీసులు



8లో

## కత్తితో దాడి ఘటనలో అల్లుడికి తీవ్ర గాయాలు..

### కూతురు చికిత్స పొందుతూ కేజీహెచ్ లో మృతి
### కేసు నమోదు చేసిన పోలీసులు ...


దాడి చేసిన తాతీ లు

గొలుగొండ సెప్టెంబర్, 25 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం శ్రీరాంపురంలో దారుణమైన సంఘటన చోటు చేసుకుంది. రెండు కుటుంబాల మధ్య వివాదం ఒక వివాహిత ప్రాణాలు బలి తీసుకుంది. పెద మామ.. కూతురు అల్లుడు మధ్య వివాదం కత్తితో దాడి సంఘటన లో కూతురు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. అల్లుడు రామకృష్ణ తీవ్ర కత్తిపోట్లతో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే గొలుగొండ పంచాయితీ శివారు శ్రీరాంపురం గ్రామానికి చెందిన చిటికెల తాతీలు(65)తో.... తన తమ్ముడు కూతురు రుత్తల వరలక్ష్మి(40) భర్త రామకృష్ణ(45) మధ్య పొలంలో చెలరేగిన వివాదంలో ఇంటిదగ్గర కత్తితో ఇరువురు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో తాతీలు మెడపై గాయం కాగా, తిరిగి జరిపిన దాడిలో వరలక్ష్మికి రెండు చేతులు తెగి పోగా, రామకృష్ణ కు తల నుండి మెడ భుజం చెవు దగ్గర కత్తి నరకలు పడ్డాయి. ఈ సంఘటనలో ప్రాథమిక చికిత్స గొలుగొండ ఆసుపత్రిలో అందించగా.. అత్యవసర వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా...అక్కడినుండి విశాఖ కేజీహెచ్ కు తరలించాలని వైద్యులు సూచించారు. విశాఖలో చికిత్స పొందుతూ వరలక్ష్మి మృతి చెందిందని బంధువులు తెలిపారు. రామకృష్ణ ప్రస్తుతం వైద్యం పొందుతున్నాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన గొలుగొండ ఎస్సై పి రామారావు వివరాలు అందజేశారు. ఫిర్యాదు నమోదు చేశామని ముద్దాయి తాతీలపై అత్యా ప్రయత్నం కేసు నమోదు చేశామని అన్నారు. మృతి సంఘటనపై వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ పేర్కొన్నారు. అయితే తాతీలను రిమాండ్కు తరలిస్తున్నామని అన్నారు.

## రైతులకు మినుము విత్తనాలు పంపిణీ



మోతుగూడెం(డొంకరాయి), సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

వై రామవరం మండలం బొడ్డగండి గ్రామపంచాయతీ పరిధిలో వివిధ గ్రామాల గిరిజన రైతులకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా 90 శాతం సబ్సిడీ తో విబిఎన్ 8 వెరైటీ 5 క్వింటాల్ మినుము విత్తనాలు దాదాపు 100 మంది రైతులకు బొడ్డగండి గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమారి వేమ సంధ్యారాణి ఎం.పి.టి.సి కరకా వెంకటరమణ చేతులమీదగా గిరిజన రైతులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు వ్యవసాయం చేయాలని తద్వారా ప్రభుత్వం నుండి రైతుభరోసా పంటలా భీమా పొందాలని రైతులను కోరారు అలా కాకుండా కొందరు రైతులు భూమిసాగు చేయకుండానే రైతుభరోసా కి ఆశపడుతున్నారని అది సరైనది కాదని ఈ విధమైన పనివలన రైతు ఆర్థికంగా బలపడలేదని కష్టపడి వ్యవసాయం చేసుకుంటూ ప్రభుత్వ సహాయం పొంది రెండు విధాలా లాభంతో రైతు ఆర్థికంగా బలపడాలని ఆయన కోరారు ఈ కూటమి ప్రభుత్వం ప్రతి రైతు భూమిని జియో మ్యాపింగ్ చేసి సదరు భూమినందు ఏ పంట వేసినది చూసి సదరు రైతులకు రైతుభరోసా పంటల బీమా లాంటి ప్రభుత్వ సహాయం అందజేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు నీలాపు సత్యనారాయణ కిముడు మూర్తి స్థానిక వ్యవసాయ అధికారిని సుస్మా,పలువురు రైతులు పాల్గున్నారు

## హైందవ రాష్ట్ర సిద్ధాంత కర్త దీన దయాళ్

ఆనందపురం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



బీజేపి హైందవ రాష్ట్రం సిద్ధాంత కర్తగా పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ మహోన్నత మైన సేవలు అందించారని జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు చెప్పారు. మండలంలోని వెల్లంకి లో బుధవారం దీన దయాళ్ జయంతిని నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన గల ఆర్థిక వ్యవస్థలు గ్రామాభి వృద్ధికి ప్రధాన ఆధారమని చెప్పిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల రాము నాయుడు, బోర శ్రీను,మల్లారపు కృష్ణ, నిమ్మకాయల అప్పలరాజు బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన పూర్వవిద్యార్థులు



నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

మండలంలోని పెదబోదుగల్లం హైస్కూలులో 1997 లో చదువుకున్న పూర్వ విద్యార్థులు కమిడి రమణ, ఖాలీషా, ఈశ్వరరావు తదితరులు పాఠశాలలో ఒక తరగతి గది మరమ్మత్తులకయ్యే ఖర్చులకు గాను రూ 50000/- భరిస్తామని ముందుకు రావడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ, అన్నారు. దీనికి సంబంధించిన నగదును సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం, హెచ్.ఎమ్ సత్యనారాయణ, గ్రామపెద్దలు బషీర్ , హుస్సేన్ , లక్ష్మణరావు లకు పూర్వ విద్యార్థుల చేతులమీదుగా అందించారు.పాఠశాలలో గత కొంత కాలంగా సరైన వసతులులేక విద్యార్థులు పడే అవస్థలను చూచి మా పూర్వవిద్యార్థులు చలించిపోయామని వెంటనే అందరినీ సమీకరించి నిధులు సేకరించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆలోచన చేశామన్నారు.దీనిలో భాగంగానే బుధవారం 50000/ నగదును అందజేశామని వారు తెలిపారు.మొత్తం పాఠశాల తరగతి గది మరమ్మత్తునకు క ఎనభైవేలు రూపాయలు అవసరమైయుండగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ వెంటనే పదివేలరూపాయలు వీటికి అవసరమయ్యే ఖర్చులను భరించడానికి ముందుకు వచ్చి ఈ నగదును ఆయన అందజేశారు.గ్రామ పెద్దలు బషీర్, ఇమామ్ హుస్సేన్ తదితరులు తో పాటు ఉపాధ్యాయులు ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, చిన్నారావు, రమేష్ బాబు తదితరులు దాతలను అభినందించారు. మరికొంత మంది ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

## 'బోడపాటి'ని సత్కరించిన రేషన్ డీలర్లు

నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన పాయకరావుపేట నియోజకవర్గం చెందిన బోడపాటి శివ దత్తును బుధవారం మర్యాదపూర్వకంగా మండలంలోని రేషన్ డీలర్లు కలిశారు. రేషన్ డీలర్ సంఘం నాయకులు నల్లల ఈశ్వరరావు, ఆధ్వర్యంలో విష్ణు ,నున్న గుప్త, కొత్త శ్రీనివాసరావు, హరి, కొత్త సందీప్ తదితరులు కలిసి ఘనంగా సత్కరించారు.

## ఘనంగా పండితు దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



కసింకోట సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109 వ జయంతి కార్యక్రమం అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, తాళ్లపాలెం లో "" రన్ వే 5 హోటల్ దగ్గర బుధవారం ఘనంగా జరిపారు. ఈ జయంతి కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు, మండల అధ్యక్షులు కరక సత్యనారాయణ , మండల ప్రధాన కార్యదర్శి అప్పికొండ అప్పారావు , జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్. చిరంజీవి, బిజెపి అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ పంచాద గంగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు నక్కా సాయి, S.నాగరాజు , N.శ్రీనివాసరావు, R. తలుపులు రాజు,పాల్గొన్నారు

## 28న జనసేన నాయకులు "బోడపాటి" పాదయాత్ర

నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పాయకరావుపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు 20 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టేందుకు సిద్ధమయ్యారు ఈ మేరకు నక్కపల్లి పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మన మతాన్ని ప్రేమిస్తూ పర మతాన్ని గౌరవించాలి అనే పవన్ కళ్యాణ్ సిద్ధాంతంతో ఈ పాదయాత్ర పెట్టెందుకు సిద్ధమయ్యామని చెప్పారు ఈనెల 28 శనివారం ఉదయం 8.30 గంటలకు పాయకరావుపేట పాండురంగ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం పాండురంగస్వామి ఆలయం నుండి నక్కపల్లి మండలం ఉప్మాక టీటీడి దత్తత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు 20 కిలోమీటర్లు పాదయాత్ర, జరుగుతుందని తెలిపారు జనసేన పార్టీ కార్యకర్తలు వందలాది మంది నడుమ భారీగా జనసైనికులు ఈ యాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన, టీడీపి, బీజేపీ కూటమి శ్రేణులకు శివదత్ పిలుపునిచ్చారు. ఈ మ సమావేశంలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవింద రావు, సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యుడు పిక్కి స్వామి, ఉపమాక జనసేన అధ్యక్షుడు పాము గణేష్, చంద్రరావు, జోగారావు, దవరసింగి రాజా, బంగారి రాజు, అర్జెల్లి శ్రీను, ఎరిపల్లి చిన్నా, చేపల మాధవ, తులసి, సుంకర సాయి, యజ్జల నాగరాజు, సూర్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి లక్ష్మి



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

రైతన్నలకు ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న విత్తనాలను రైతులందరు సద్వినియోగం చేసుకో ఎంపిపి కారం లక్ష్మి పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని రామవరం రైతు భరోసా కేంద్రంలో,ఎంపిపి కారం లక్ష్మి, స్దానిక సర్పంచ్ కారం బుచ్చమ్మల చేతుల మీదుగా, రైతులకు విత్తనాలు మినుములు, పెసర్లను అందించారు.ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న ఈ విత్తనాలను రైతులు తీసుకొని, సకాలంలో విత్తనాలు వేసుకోవాలని సూచించారు. ఇప్పటికే గోదావరి వరదల కారణంగా సమయం చాలా వృధా అయిపోందన్నారు. ఉన్న సమయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోని, పంటలు పండించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యాదర్శి తాతారావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు సంఘం నాయకులు వడ్లాది రమేష్, రైతులు పాల్గొన్నారు.

## శిధిలావస్థకు చేరిన రహదారి..

### ఆందోళన గురవుతున్న ప్రయాణికులు ...



నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

మండలం లోని రాజయ్యపేట గ్రామం నుంచి నక్కపల్లి వెళ్లే పంచాయతీరాజ్ రహదారి కొన్ని చోట్ల శిథిలావస్థకు చేరడంతో ఆందోళనకు గురవుతున్నారు ఆ రహదారిలో కల్వర్టు రంధ్ర%శీ% పడి శిథిలావస్థకు చేరింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా రోడ్డు పూర్తిగా దెబ్బతిని రాకపోక లకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ రహదారి శిధిలవస్తుకు చేరడంతో గర్భిణీ స్త్రీలు హాస్పటల్ కు వెళ్లవలసి వస్తే అవస్థలు పడుతున్నారని దీనిపై అధికారులు స్పందించాలనిలిజనసేన పార్టీ రాజయ్యపేట అధ్యక్షులు పిక్కి స్వామి కోరారు. స్పందించి,మండల అభివృద్ధి అధికారి సీతారామరాజు, పిఓపిఆర్డి సత్యనారాయణ లకు తెలియజేయడం జరిగిందని స్వామి చెప్పారు. స్పందించిన అధికారులు పరమతులు చేపట్టటం అని చెప్పారని తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడుకుందాం : ఎంపిపి లక్ష్మి పిలుపు



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

ప్రజలు విచ్చల విడిగా వినియోగిస్తున్న ప్లాస్టిక్ వినియోగంతో, పర్యావర్ణానికి పెను ప్రమాదం పొంచివుందని,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడుకుందామని, ఎంపిపి కారం లక్ష్మి ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని రామవరం పంచాయితీలో స్వచ్ఛతే హై సేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని, ఎంపిపి కారం లక్ష్మి, సర్పంచ్ కారం బుచ్చమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి తాతారావులు పారిశుధ్య కార్మికులతో కలిసి, గ్రామ పంచాయతీ కార్యాలయం పరిసరాల్లో చెత్తా, చెదారం, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం వి.ఆర్.పురం, చింతూరు ఆర్. అండ్.బి రహదారి వెంబడి అక్కడ పేరుకొనిపోయిన ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. వీధులు, రోడ్ల వెంబడి ఇబ్బడి,ముబ్బడిగా పేరుకునిపోయిన ప్లాస్టిక్ కవర్లను చూసి ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛతే హై సేవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17.ప్రధాని మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, అక్టోబర్ 1.గాంధీ జయంతి వరకు కొనసాగుతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్లాది రమేష్, టిడిపి నాయకురాలు ఆకోజు భాగ్యలక్ష్మి, సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు, స్దానిక ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక వ్యాపారంపై హెూం మంత్రి అనితకు ఫిర్యాదు..

నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



మండలంలోని డిఎల్ పురం, అమలాపురం ప్రాంతాల్లో తీర ప్రాంతాలను ఆసరాగా చేసుకుని అక్రమంగా జరుగుతున్న సముద్ర పు ఇసుక వ్యాపారంపై రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అమ్మకు ఆ ప్రాంతానికి చెందిన మత్స్యకార యువకుడు ఫిర్యాదు చేశారు. ఈ ఇసుక దిబ్బలు అర్ధరాత్రి సమయంలో తరలించకపోవడం వలన భవిష్యత్తులో చాలా నష్టాలు ఉన్నాయని ఎన్ని కేసులు నమోదు అవుతున్న భయపడకుండా ఇసుకను తరలించబోతున్నారని తక్షణమే అడ్డుకట్ట వేయాలని ఆ యువకుడు కోరారు. స్పందించిన రాష్ట్ర హెూం మంత్రి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజా ప్రతినిధుల ఫిర్యాదుతో ఆక్రమిత స్థలాలపై జేసీ విచారణ



ఆనందపురం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

ఆనందపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, జూనియర్ కళాశాలకు కేటాయించిన స్థలాలు అన్యాక్రాంత మయ్యాయని ఇటీవల పలువురు ప్రజాప్రతినిధులు చేసిన ఫిర్యాదు మేరకు జెసి మయూర్ అశోక్ బుధవారం విచారణ జరిపారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగావిస్తరించడంతోపాటు స్టాప్ కు క్వార్టర్స్ నిర్మించడానికి ఆనందపురం సర్వే నంబర్లు 281, 276లో 2.40 ఎకరాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు కేటాయించారు. అలాగే 2017 లో ఇక్కడే సర్వే నంబరు 276లో జూనియర్ కళాశాల భవనాల నిర్మాణం కోసం నాలుగు ఎకరాల కొండ పోరంబోకు స్థలాన్ని కేటాయించారు. కాగా ఆసుపత్రికి కేటాయించిన స్థలాన్ని పరిరక్షించడానికి కొంతవరకు ప్రహరీ నిర్మించారు. నిధులు లేకపోవడంతో పనులు అర్ధాంతరంగా నిలిచి పోయాయి. దీంతో కొంతమంది ఆసుపత్రికి కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి నివాస గృహాలను నిర్మించేశారు. కాగా దీనిపై అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా స్పందించక పోవడంతో లొడగలవాని పాలెం మాజీ సర్పంచ్ బమ్మిడి సూర్యనారాయణ హైకోర్టులో ప్రజావాజ్యం దాఖలు చేశారు. ఈ మేరకు ఆసుపత్రి స్థలానికి రక్షణ కల్పించాలని ఆదేశాలు వచ్చినా అమలుకు నోచుకోలేదు. ఇదిలా ఉండగా జూనియర్ కళాశాల కోసం కేటాయించిన స్థలానికి ఇప్పటికీ హద్దులు నిర్ణయించకపోవడంతో ఆక్రమితదారులు ఆ స్థలంలోకి చొచ్చుకొని రావడంతో చాలా స్థలం ఆక్రమణల పాలైంది. దీంతో ఇటీవల జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు బమ్మిడి ఉమా, ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కొట్యాడ రమాదేవి బంటుపల్లి అప్పలస్వామి తదితరులు స్పందనలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జేసి మాయూర్ అశోక్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, తహసిల్దార్ శ్యాం ప్రసాద్ తదితరులు స్థలాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బందితో సమావేశమై పలు విషయాలు చర్చించారు. స్థలాలపై పూర్తి నివేదిక అందజేయాలని తహసిల్దార్ ను జేసీ ఆదేశించారు.

## సీఐల బదిలీ

### కంచరపాలెం సిఐగా చంద్రశేఖర్ - టాస్క్ ఫోర్స్ జోన్ వన్ సిఐ గా భాస్కరరావు

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలువురు సిఐ లను బదిలీ చేస్తూ బుధవారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఉత్తర్వులను జారీ చేశారు.. రేంజ్ లో ఉన్న వి చంద్రశేఖర్ ను కంచరపాలెం శాంతిభద్రతల విభాగానికి, అక్కడ ఉన్న ఎస్ భాస్కరరావును సిటీ టాస్కోర్స్ జోన్-1 కు, రేంజ్ లో ఉన్న జి అప్పారావును సోషల్ మీడియా సెల్ తో పాటుగా సీఎంఎస్ కు, అక్కడ ఉన్న బి లక్ష్మణరావు విశాఖ రేంజ్ కు, స్పెషల్ బ్రాంచ్ (పొలిటికల్) లో ఉంటూ కంచరపాలెం శాంతిభద్రతల విభాగానికి అటాచ్ చేయబడిన వి రామారావు విశాఖ రేంజ్ కు బదిలీ చేశారు.

## కసింకోట తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అనారోగ్యంతో మృతి

కసింకోట సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



కసింకోట మండలం తాసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జవ్వాది వెంకట సత్యనారాయణ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. సత్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని శ్రీ మిత్ర క్రిటికల్ కేర్ హాస్పిటల్ యందు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఏ అన్నది అల్లూరి సీతారామరాజు జిల్లా, జి మాడుగుల మండలం,వంతల గ్రామానికి చెందినవారు. సత్యనారాయణ ఉద్యోగరీత్యా గత కొంతకాలంగా కసింకోట తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్గుంగా విధులు నిర్వహిస్తున్నారు. కసింకోట తాసిల్దార్ జి సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్ కే సురేష్ నాయుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, మండల సర్వేయర్ దినేష్, కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ మృతదేహాన సందర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## చెత్త పన్నును రద్దు చేసిన మంచి ప్రభుత్వం



అనకాపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

: వైసిపి ప్రభుత్వం లో ప్రజలను పట్టి పీడించి బలవంతంగా వసూలు చేసిన చెత్త పన్నును ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రద్దు చేశారని దసరా కానుకగా మహిళలకు శుభవార్త చెప్పారని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీష్ అన్నారు. బుధవారం 84 వ వార్డులో పాత 13వ వార్డులో సాంబమూర్తి కోవెల వద్ద జరిగిన మా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకంలో ఇప్పటికే పెన్షన్ పథకాన్ని 3000 నుండి నాలుగు వేలకు పెంచి ఇంటి వద్దనే ఇస్తున్నారని, నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అందులో భాగంగా మెగా డీఎస్సీ 16,816 ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. డిసెంబర్లో పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి పంపిణీ చేస్తారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూములను జగన్ రెడ్డి ప్రభుత్వం దోచుకోవడానికి ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేస్తామని చెప్పిన ప్రకారం రద్దు చేసి రైతులకు న్యాయవాదులకు బాసటగా నిలిచారని అన్నారు. సూపర్ సిక్స్ పథకంలో వంద రోజుల్లో నాలుగు పథకాలు అమలు చేసినప్పటికీ, పులివెందుల శాసనసభ్యుడు వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్ రెడ్డి సూపర్ సిక్స్ పథకాలు అమలు కావటం లేదని, తిరుమలలో లడ్డు ప్రసాదం పై జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలు పాపాలు శ్రీ వెంకటేశ్వర స్వామి బయట ప్రపంచానికి బట్టబయలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు కోట్ని రామకృష్ణ, బోడి వెంకటరావు, కాండ్రేగుల సత్యనారాయణ, బొడ్డేడ మురళి, వానపల్లి త్రినాధరావు, అయిత అప్పలనారాయణ, పందూరి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాపాత్ములను శిక్షించి సనాతన ధర్మాన్ని కాపాడండి

అనకాపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



పాపాత్ములను శిక్షించి సనాతన ధర్మాన్ని కాపాడాలని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీష్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని అపచారం చేసిన వైసిపి దోషులను కఠినంగా శిక్షించాలని బుధవారం స్థానిక 81 డివిజన్ లో శ్రీవారి భక్తులు చేపట్టిన నిరసన శిబిరంలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. పరమ పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం రివర్స్ టెండర్ లో కాసులకు కక్కుర్తి పడి హిందూ మనోభావాలను దెబ్బతీసారని, ఇటువంటి నీచ నిక్రుష్టులను చరిత్ర హీనులుగా నిలబెట్టే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుమలలో అన్య మతస్తులు ఉద్యోగాలు చేస్తున్న వారిని తిరుపతి పరిపాలన పరిపాలన కార్యాలయాలకు పరిమితం చేయాలని, తిరుమలలో దళారీలను లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డేడ అయ్యప్ప, పోలమరశెట్టి చందు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లోనే గ్రామాల్లో వెలుగులు

### తెలుగుదేశం పార్టీ ముంచంగిపుట్టు మండల క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి చిన్నిబాబు
### సెల్లూమ్ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం..

మోతూగూడెం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



వంద రోజుల్లోనే గ్రామాల్లో వెలుగులు నింపిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం తమదని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ముంచంగిపుట్టు మండల క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి. చిన్నిబాబు అన్నారు. గ్రామాల్లో 80% వైఎస్ఆర్సిపి మద్దతుదారులే గెలిచినా గ్రామాలు బాగుండాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కేవలం 100 రోజుల్లోనే గ్రామాలకు జవసత్వాలు వచ్చాయన్నారు. ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామ పంచాయతీ సెల్లూమ్ గ్రామంలో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 100 రోజుల పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా ఇంటింటికి వెళ్లి వందరోజుల పాలనలో ప్రభుత్వం చేసిన పనులపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థ గొంతుపై కత్తి పెట్టి నిధులను రాకుండా చేసి పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. కనీసం బ్లీచింగ్ చల్లేందుకు వీలు లేకుండా చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలంతా జగన్ కు బుద్ధి చెప్పారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కేంద్రం నుంచి పంచాయతీలకు నిధులు రాబట్టగలిగారన్నారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి పంచాయతీలకు ఇచ్చిన నిధులను తీసేసుకుంటే ఈ ప్రభుత్వం పంచాయతీల కోసం ప్రత్యేకంగా నిధులను రాబట్టిందన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగుల నింపాలన్న ఉద్దేశంతో డీఎస్సీ పై తొలి సంతకం చేశారన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా 13,326 పంచాయితీలలో ఏకకాలంలో గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డును పవన్ కళ్యాణ్ తిరగరాయడం జరిగిందన్నారు. ఇక మన భూమి పాసు పుస్తకంపై హక్కుదారుని ఫోటో ఉండాలన్న ప్రజల ఆకాంక్షల నెరవేరుస్తూ జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి రాజముద్రతో ప్రస్తుతం పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం ప్రారంభమైందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు లేక ఇబ్బందులు పడే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రతి నెలలో 1తేదీ నాటికి జీతాలు అందుతున్నాయి అన్నారు. పింఛన్ పెపు, పేదలకు 5రూ"కె భోజనం అన్న క్యాంటిన్, ఇటీవల తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు అనేక విధాలుగా నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం చెలించే కార్యక్రమం కూటమి ప్రభుత్వ చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకుడు మజ్జి సాధురామ్,సెల్యూమ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్దండ పురం జాతీయ రహదారిపై
## ఘోర రోడ్డు ప్రమాదం ఇరువురు యువకుల మృతి...

నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త


ఆవాల నవీన్


కిల్లాడ నాగేశ్వరరావు

మండలంలోని ఉద్దండ పురం జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు యువకులు మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గొడిచర్ల గ్రామానికి చెందిన ఆవాల నాని బాబు (22)(నవీన్) ,కిల్లాడ నాగేశ్వరరావు(25) తో పాటు నామవరం వయా దేవవరం గ్రామానికి చెందిన మరో యువకుడు కలిసి బైక్ పై వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది వ్యవసాయ కూలీ పని చేసుకునే నవీన్, నాగేశ్వరరావు లతో పాటు మరో యువకుడు కలసి నక్కపల్లి నుంచి తుని వైపు బైక్ పై వస్తుండగా శంకర్ దాబా వద్దకు వచ్చేసరికి పక్కనే వెళుతున్న లారీని ఢీకొట్టిన ప్రమాదంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నవీన్, నాగేశ్వరరావు అక్కడక్కడ మృతి చెందగా..! మరో యువకులు తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటన విషయం తెలిసిన వెంటనే సిఐ కె. కుమార్ స్వామి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యక్తి ఎదుగుదలకు నిజాయితీ కీలకమైనది - "వీసం, కొప్పిశెట్టి"



**నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**

ఏ వ్యక్తి ఎదుగుదల కైనా తన పని చేసే వృత్తిలో నిజాయితీ ఉంటే ఆ నిజాయితీ తన చుట్టూ ఉన్న సాటి ఉద్యోగులను ప్రభావితం చేస్తుందని ఆ వ్యక్తి తో పాటు మిగతావారు కూడా ఉన్నతగా ఎదిగేందుకు ఉపయోగపడుతుంది అనడానికి నక్కపల్లిలో పనిచేసిన సబ్ రిజిస్టర్ నిదర్శనమని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. నక్కపల్లి సబ్ రిజిస్టర్ గా సిలార్ గౌసి బేగం ఉన్నతగా ఇక్కడ పనిచేసి సబ్బవరం సబ్ రిజిస్టర్ గా బదిలీపై వెళ్లిన సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సంఘం కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామకృష్ణ ,వెంకటేష్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. సబ రిజిస్టర్ తో పాటు జూనియర్ అసిస్టెంట్ అటెండర్ లను సత్కరించారు. డాక్యుమెంటరీ రైటర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణమూర్తి రమణాచార్యులు, కుమార్, గోవిందు, సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

## ట్రైకార్ సభ్యుడు కృష్ణారావుని సన్మానించిన ఏఎస్ఆర్ జిల్లా బీజేపీ నేతలు

**పాడేరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ బోర్డు సభ్యుడు గా నియమితులైన పాడేరు బీజేపీ అసెంబ్లీ కన్వినర్ కూడ కృష్ణ రావు ని బీజేపీ అల్లూరి జిల్లా పాడేరు కార్యాలయంలో బుధవారం ఘనంగా దుస్సాలువాలు పూల మాలలుతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక,జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రరావు,బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రైకార్ సభ్యుడు కూడా కృష్ణా రావు మాట్లాడుతూ బీజేపీ అధిష్టానం తనను గుర్తించి తనకు వచ్చిన ఈ పదవి తో గిరిజనులు కు అన్ని విధాలుగా గిరిజన ప్రాంతాల్లో యువతకు రైతులకు అవసరమైన నిధులను తెచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కలిగేలా తాను కృషి చేస్తానని తెలిపారు,ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరవు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సెరభ వేమనబాబు,బీజేపీ పాడేరు సభ్యత్వ ప్రముఖ్ లు కుడుముల వెంకట రమణ, లకే అబ్బాయిదొర (రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి) , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మఠం శాంత కుమారి, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాస పాపిటి రాజు,యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, నందోలి ఉమామహేష్, మత్యకొండబాబు, తదితరులు కృష్ణా రావు ట్రైకార్ సభ్యుడు గా కృష్ణా రావుని కూటమి ప్రభుత్వం ఎంపిక పట్ల బీజేపీ జిల్లా నాయకత్వం హర్షం వ్యక్తం చేశారు.

## కసింకోటకు ఇద్దరు ఎస్ఐలు





**కసింకోట సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**

సబ్ ఇన్స్పెక్టర్లు బదిలీల్లో భాగంగా కసింకోట పోలీస్ స్టేషన్కు ఇద్దరు తపై ఇన్స్పెక్టర్లు బదిలీపై వచ్చారు. కొత్తకోట నుండి కే లక్ష్మణరావు బదిలీపై రాగా, మరొకరు పెద్దబయలు నుండి మనోజ్ కుమార్ బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు కసింకోట పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ అల్లు స్వామినాయుడు విధులు నిర్వహిస్తుండగా మరో ఇద్దరూ సబ్ ఇన్స్పెక్టర్లు బదిలపై కసింకోట వచ్చారు. మీరు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తామని, అలాగే గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.

## 28న ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైయస్సార్సీపి ప్రత్యేక పూజలు వైయస్సార్సీపి రాష్ట్ర నేత "వీసం"

**నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**



గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తయారీలో జంతువ కొవ్వు కలిసిందని కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ తిరుమల ఆలయ పవిత్రతను కాపాడాలంటూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 28న మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ స్థానికు విలేకరులకు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి



**నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**

రైతులు సకాలంలో రుణాలు తిరిగి చెల్లించాలి అని నర్సింగబిల్లి సహకార బ్యాంకు పర్సన్ ఇన్ చార్జ్ ఏ. సుబ్రహ్మణ్యశ్వేరి అన్నారు. మండలం లో నర్సింగబిల్లి సహ కార బ్యాంకు సర్వ సభ్య సమావేశం సంఘ అవరణ లో బుధవారం జరిగింది, ఈ సందర్భంగా ఆమె మాటలుడుతూ ప్రతి రైతు సంఘ కార్యక్రమం లో పాలు పంచుకోవాలి అన్నారు, సంఘము ద్వారా పంట సాగు కు రుణాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు, 2013 సవత్సరము 4, 5 విడత రుణ మాఫీ కి, గత బకాయలు ఒన్ టైమ్ సెటల్ మెంట్ కు తీర్మానం చేశారు 2023u 24 జమా ఖర్చులు ఆమోదం, 2024u 25 అంచనా బడ్జెట్, అడిట్ నివేదిక సమావేశం లో వివరించారు, ఈ సమావేశం లో , కలిగేట్ల సింహాద్రి, మాజీ ఏం. పి. టి. సి మజ్జి నిరంజన్ కుమార్, కోన నాగేశ్వరరావు, మజ్జి కన్న బాబు, కోన సత్య నారాయణ, కోన సురేష్, కార్యదర్శి నక్క అచ్చయ్య నాయదు రైతులు పాలుగున్నారు

## సిపిఎం కార్యకర్తలు ప్రజా సమస్యల పై పోరాటంలో ముందుండాలి

**వి.ఆర్.పురం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**



సిపిఎం నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యల పై పోరాటంలో ముందుండాలని, సిపిఎం సీనియర్ నాయకులు సున్నం రాజులు పార్టీ శ్రేణులకు దిశా, నిర్దేశం చేశారు. బుధవారం మండలంలోని అడవివెంకన్నగూడెం గ్రామంలో కారం సుందర్ రామయ్య అధ్యక్షతన సిపిఎం శాఖ మహాసభ జరిగింది. ముందుగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి నాయకులు పూల మాలలు వేసి, నివాళి అర్పించారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు కుంజా నాగిరెడ్డి అమరవీరుల స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. మహాసభ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న సున్నం రాజులు, నేటి రాజకీయాల పై సుధీర్ఘ ఉపన్యాసం చేశారు.గత మూడు ఏళ్లుగా పార్టీ చేపట్టిన కార్యక్రమాలను చర్చించి, భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, వడ్లాది రమేష్, పులి సంతోష్ కుమార్, కుంజా సుధీర్ తదితరులు నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు డప్పులు పంపిణీ



**నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాలకు చెందిన డప్పు కళాకారులకు మంగళవారం సాయంత్రం 12 మంది లబ్ధిదారులకు తేజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డప్పులను పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు దూలపల్లి నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు.

## టిడిపి సీనియర్ కార్యకర్త మృతి.. పరామర్శించిన కొప్పిశెట్టి.

**నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**



మండలంలోని ముకుందరావుపేట గ్రామం టీడీపి సీనియర్ నాయకులు నందిక చిన్నఅప్పారావు. మంగళవారం రాత్రి అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండదండలుగా నిలబడి ఉంటామని కొప్పిశెట్టి వెంకటేష్ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## పిట్స్ తో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి

### ఎస్ ఐ ఎఫ్ డిమాండ్:

**పాడేరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**




..పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం బిఏసి చదువుతున్న మువ్వల సూర్యం అనే విద్యార్థి పిట్స్ మృతి చెందారని ఆ కుటుంబానికి విద్యార్థి కుటుంబనికి 10లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జీవన్ కృష్ణ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం బిఏసి చదువుతున్న మువ్వల సూర్యం అనే విద్యార్థి పిట్స్ రావడంతో అద్దె భవనంలో ఉంటు సోమవారం రాత్రి సిల్వర్ నగర్ ఉంటూ మృతి చెందారు. విద్యార్థిన్ని కుటుంబానికి 10లక్షలు ఎక్స్ గ్రేసియా ఇచ్చి వారి కుటుంబన్ని ఆదుకోవాలని,హాస్టల్ లలో పౌష్టికాహారం అందించాలని, పౌష్టికాహారం లోపం వల్లనే ఇటువంటి మరణాల సంభవిస్తున్నాయని, హాస్టల్స్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, హెల్త్ వాలంటరీ నియమించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన గిరిజన విద్యార్థుల మరణాల పట్ల అధికారులకు చీమకుట్టినట్లు లేదు. గిరిజన విద్యార్థుల మృతి పట్ల టిడిపి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి గా వ్యవహార్సిస్తుంది. గిరిజన ప్రాంతంలో రోజురోజుకు విద్యార్థులు చనిపోతున్న కనీసం విచారణ చేయడానికి కూడా అధికారులకు, ప్రభుత్వనికి పట్టదు.. విద్యార్థులు మృతి పట్ల సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని, ఎస్ ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్..మస్ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పి. సింహాద్రి,ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.గోపాల్, వి,విష్ణు,కె. రవి తదితరులు పాల్గొన్నరు..

## ఉపాధి హామీ పనులపై ఎండిఓ సమీక్ష...



**నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**

మండలం జరుగుతున్న ఉపాధి హామీ పనులు విషయమై ఎండిఓ దెందుకూరు సీతారామరాజు బుధవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం టెక్నికల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ సిబ్బంది వీఆర్పీలతో సమీక్ష నిర్వహించారు. అన్ని విభాగాలను అనుసంధానం చేసుకుంటూ పనులు నిర్వహించాలని ఆదేశించారు ఏపీఓ భాగ్యవతి ఉన్నారు.

## తిరుపతి లడ్డు వ్యవహారంపై నిగ్గుతేల్చాలి

### టీడీపీ నాయకులు కోరాడ శ్రీనివాసరావు

**నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**



ప్రస్తుతం దేశవ్యాప్తంగా తిరుపతి లడ్డు అంశం హాట్ టాపిక్ గా మారిన నేపథ్యంలో ప్రభుత్వం నిజనిర్ధారణ కమిటీ వేసి నిగ్గు తేల్చాలని జీవీఎంసీ 58వ వార్డు టీడీపీ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. తిరుమలలో జరుగుతున్న ఘటన తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ప్రపంచంలోనే వెంకన్న లడ్డుకు పవిత్రత ఉంటుందని పేర్కొన్నారు. అలాంటి పవిత్రమైన లడ్డులో జంతువుల కొవ్వు కలపడం దారుణమని అన్నారు. ప్రపంచ దేశాల్లో వెంకన్న భక్తులు ఉన్నారని తెలిపారు. తలంటు స్థానం ఆచరించి నిష్టగా వ్యవహరిస్తూ బాహ్యసుద్ధి లేని వారికి దూరంగా ఉండి కడు భక్తిశ్రద్ధలతో తిరుమల తిరుపతి దేవస్థానంలో తయారు చేస్తున్న లడ్డు విషయంలో లోపభూయిష్టంగా ఉండటం విచారకరమన్నారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా ఎంతో మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న ఈ లడ్డు వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరాడ శ్రీనివాస్ రావు తన ప్రకటనలో డిమాండ్ చేశారు.

## రూరల్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు సర్వే:

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్:


**పాడేరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**



గిరిజన ఉత్పత్తులతో గ్రామీణ చిన్న తరహా పరిశ్రమల పార్కు ఏర్పాటు చేయడానికి సమగ్రమైన సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ, వ్యవసాయ, ఉద్యాన వన, డి.ఆర్.డి. ఏ, పశు సంవర్ధక శాఖ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులతో పరిశ్రమల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పడానికి గల అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. గిరిజన ప్రాంతంలో, కాఫీ, మిరియాలు, పైనాపిల్, సీతా ఫలాలు, అల్లం, పసుపు,చింతపండు, క్యాబేజీ, టమోటాలను ఎక్కువగా రైతులు సాగు చేస్తున్నారని చెప్పారు. చింతపల్లి మండలం గొందిపాకలు ప్రాంతంలో పరిశ్రమ నెలకొల్పితే గిరిజనులకు ప్రయోజన కరగంగా ఉంటుందని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ముందుగా చింతపల్లి మండలంలో ఏర్పాటు చేయడానికి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని చెప్పారు. స్వయం సహాయక సంఘాలను పరిశ్రమ స్థాపనలో భాగ స్వామ్యం చేయాలని పేర్కొన్నారు.వచ్చేనెల 2వ తేదీ నాటికి సర్వే పూర్తి చేయాలని, పరిశ్రమ నెల కొల్పడానికిఅవసరమై భూ సేకరణ పనులు పూర్తి చేయాలని చెప్పారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రైతులకు, మహిళా సంఘాలకు ఆర్థికాభివృద్ధికి దోహద పడతాయని, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. వారపు సంతలలోచిన్న,చిన్న మార్టులు ఏర్పాటు చేయాలని చెప్పారు.సత్తీస్ ఘర్ నుండి వచ్చిన రూరల్ రినైసాన్స్ సంస్థ డైరెక్టర్ ప్రఖార్ అండ్లే మాట్లాడుతూ చత్తీస్ ఘర్ లో ఏర్పాటు చేసిన రూరల్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాట్లపై పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు దోహద పడుతుందన్నారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీవాణిధర్ రామన్, సహాయ సంచాలకులు ఎం. నవీన్ కుమార్, డి. ఆర్. డి. ఏ. పి. డి. వి. మురళి, జిల్లా వ్యసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, పి. హెచ్. ఓ ఎన్. అశోక్, పి. ఐ.యు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, పశు వైద్యాధికారి డా. రాజ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రతకు నడుము బిగించి 'శ్రమ'దానం చేసిన తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘం సభ్యులు

మాధవధార :సెప్టెంబర్ 25




ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని కూర్చుంటే సమస్యలు పరిష్కారం కావని.. నడుం బిగిస్తే కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయని తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘం సభ్యులు అన్నారు.50వ వార్డు తేన్నేటి నగర్ లో గల పార్క్ లో తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘం సభ్యులు జోన్ -5 హెల్త్ ఆఫీసర్ సునీల్ కుమార్,50వ వార్డు శానిటరి ఇన్స్పెక్టర్ సుధాకర్ సమక్షంలో పారిశుధ్య కార్మికులతో కలిసి బుధవారం నాడు పార్క్ ఆవరణలో శుభ్రత కార్యక్రమంకు నడుము బిగించి కలుపు మొక్కలు,పేరుకుపోయిన చెత్తను తొలగించి అందరి మన్ననలూ పొందుతున్నారు.ఈ సందర్భంగా ఫాగ్గింగ్ పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్,తెన్నేటి విశ్వనాథం సంక్షేమ సేవా సంఘము అధ్యక్షులు నంబాళ్ల ఈశ్వరరావు,నాగరాజు,సీపాన రాము,సనపల విజయ్,అమ్మిరెడ్డి కుమార్,జమ్మూ నూకరాజు, కనకరాజు,తెన్నేటినగర్ యువత పాల్గొన్నారు.

## సీతం కళాశాల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

### వెయ్యి మంది విద్యార్థులు పాల్గొని 200 యూనిట్ల బ్లడ్ సేకరించిన వైనం

**మాధవధార, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**




రక్తదానం ప్రాణదానంతో సమానమని డిఆర్ఎం శశిభూషణరావు అన్నారు. బుధవారం విజయనగరంలోని సీతం కళాశాల ,రోటరీ క్లబ్ , సత్యా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ లు సంయుక్తంగా రక్తదా శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాభావం, అంకితభావంతో నిత్యం ఇలాంటి అవగాహన శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రక్తదానం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తారని డాక్టర్ మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొని 200 యూనిట్ల బ్లడ్ ను సేకరించినట్లు డా.మహేష్,నారాయణ మూర్తి (ఆర్టీఎన్) తెలిపారు. దాతలకు పండ్లు, బ్రెడ్, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ రకమైన రక్తదాన శిబిరాలను నిర్వహించడం కోసం సీతం ఎన్ఎస్ఎస్ వింగ్ చేస్తున్న కృషిని ప్రతినిధులు అభినందించారు, ఈ కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ డి ఆర్ డి వి రామమూర్తి (ప్రిన్సిపల్) ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్ . సతీష్ కుమార్, వెంకట లక్ష్మి (వైస్ ప్రిన్సిపాల్), రోటరీ క్లబ్ సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడు వీరబాబు కుటుంబానికి జెకెసిటి రూ.5.వేలు అందజేత




**వి.ఆర్.పురం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**

మండలంలోని వడ్డిగూడెం గ్రామానికి చెందిన ముల్లా వీరబాబు (22) కుటుంభానికి, చింతూరు కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్, వారి జెకెసిటి సంస్థ ద్వారా బుధవారం రూ. 5.వేల రూపాయలను అందజేశారు. హైద్రాబాద్ లోని ఒక ప్రవేటు కంపెనీలో ఫిట్టర్ గా పనిచేసిన వీరబాబు ఈ నెల 23.వ తేదిన తలకు తీవ్ర గాయమై ప్రాణాలు కోల్పోయాడు. బాధిత కుటుంభం దీనగాధ తెలుసుకున్న జమాల్ ఖాన్, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు చేతుల మీదుగా నగదు అందించారు. కార్యక్రమంలో జెకెసిటి ట్రస్ట్ సభ్యులు సయ్యద్ సర్ఫరాజ్, ముత్యాల మల్లికార్జునరావు , ముత్యాల సిద్దు (సిద్దార్థ), శంకర్, చంద్రం, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కొండలరావు



**రంపచోడవరం సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**

రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ నూతన డిప్యూటీ డైరెక్టర్ గా ఐ.కొండలరావు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో నూతన డిప్యూటీ డైరెక్టర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఐ. కొండలరావు మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు న్యాన్యమైన విద్యాను అందించే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు అనారోగ్యంగా ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా హెల్త్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు ఉన్న వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం



**భీమునిపట్నం సెప్టెంబర్, 25 ప్రభాతవార్త**



తగరపువలస అవంతి కళాశాల లో ఫార్మాసిస్ట్ డే సెలబ్రేషన్స్ అవంతి కళాశాల ఆడిటోరియంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అవంతి విద్యా సంస్థలు చైర్మన్ ముత్తెం శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబిబిఎస్ లో చేరలేనివారు ఫార్మసీ వైపు వచ్చామనీ చాలామంది బాధపడుతుంటారనీ అన్నారు. కానీ ఎంతటి డాక్టర్లు అయినా మందులు లేకపోతే వైద్యం చేయలేరనీ, ఈ ఫార్మసీ ని తక్కువ అంచనా వేయకూడదనీ ఈ ఫార్మసీ లో చదువు కుని చాలా మంది ఉన్నత శిఖరాలను అధిరోహించారనీ అన్నారు. కరోనా కాలంలో ప్రతీ ఒక్కరినీ ఈ ఫార్మసీ రంగం కాపాడిందనీ తెలిపారు. ఫార్మసీ రంగంలో ఒక లక్ష్యం ఏర్పరుచుకుని తల్లితండ్రులు కు ,చదువు చెప్పే గురువులకు మంచిపేరు తీసుకుని రావాలనీ చెప్పారు. సి ఎంఎస్ లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ జి. జగదీశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రజలందరి ఆరోగ్యం ను బాగుచేయడం ఫార్మసీస్టు లు ప్రత్యేక పాత్ర వహిస్తారనీ అన్నారు. ఆరోగ్య రంగాలలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యతను వ్యాధులను ఎదుర్కోవడంలో వారి పాత్ర గొప్పదనీ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులుకు ముత్తెంశెట్టి శ్రీనివాసరావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోఎఐపిసి ప్రిన్సిపాల్ ఎం.బి.వి రాజు, ఫార్మా డీ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రూ. 25 లక్షలు సహాయం

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త**



టీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు మెస్సర్స్ టయోస్సు రేర్ ఎర్త్, రాంబిల్లి మండలం 25 లక్షల రూపాయల చెక్కును జిల్లా యంత్రాంగానికి అందజేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద మెస్సర్స్ టయోస్సు రేర్ ఎర్త్, అచ్యుతాపురం మేనేజింగ్ డైరెక్టర్ కోయిచి సాటో 25 లక్షల చెక్కు ను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెస్సర్స్ టయోస్సు రేర్ ఎర్త్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.మురళీధర్ రావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

## ఫ్రీ హోల్డ్ భూములపై క్షేత్రస్థాయి విచారణ

### గండిగుండం, సొంట్యాం గ్రామాలలో జేసి, అధికారులు పర్యటన

ఆనందపురం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త





ఆనందపురం మండలంలోని వివిధ గ్రామాలలో ఫ్రీ హోల్డ్ చేసిన డి పట్టా భూములను జేసి మయూర్ అశోక్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. మండలంలోని గండిగుండం, సొంట్యాం గ్రామాలలో పర్యటించారు. రైతులను నేరుగా కలుసుకొని స్వయంగా భూముల వద్దకు వెళ్లి పరిశీలన చేశారు. ఫ్రీ హోల్డ్ చేసిన భూములు తాజా పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే గతంలో మంజూరు చేసిన డి పట్టాలోని వివరాలు, ఫ్రీ హోల్డ్ రికార్డుల్లో ఉన్న వివరాలు, డిఆర్ రికార్డులలో ఉన్న అంశాలతో సరిపోల్చారు. భూములు విక్రయాలు జరిగాయా రైతులు వద్దే ఉన్నాయా అన్న విషయాలపై గ్రామంలో ఆరా తీశారు. జేసి మయూర్ అశోక్ వెంట విశాఖ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, విచారణాధికారి కీర్తి, సిబ్బంది ఉన్నారు.

## మానవతావాదం, అంతోద్యమ మార్గదర్శకుడు పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను సాధిద్దాం

### రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు:

పాడేరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండలంలో కొత్త పాడేరు గ్రామం 284 బూతులో మానవతావాదం మరియు అంతోద్యయ మార్గదర్శకుడు జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు కీ.శే. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించారు. పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు.ఈ కార్య క్రమం బూత్ అధ్యక్షులు పాంగి ఈశ్వరరావు అధ్యక్షన జరిగింది. రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 1951 జనసంక్ పార్టీని స్థాపించి అంత్యోదయా సిద్ధాంతం ఆధారంగా పార్టీ ముందుకు తీసుకొని వెళ్లి అన్ని ఆయన ఆశ ఆశయ సాధనకు ఆనాడు ఆయన మన ప్రధాని కీ.శే.అటల్ బీహార్ వాజ్ పాయ్ అంత్యోదయా సిద్ధాంతం ఆధారంగా చిట్ట చివరి ఉన్న ప్రతి పేద వాడికి ఆయన ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, అన్నపూర్ణ పథకాలు ద్వారా గ్రామ అభివృద్ధి చేశారని ఇప్పుడు ఆ సిద్ధాంతం ఆధారంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పథకాలు జీవన బీమా ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకాలు ద్వారా చేశారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ,రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య,బూతు నాయకులు కురుసా లక్ష్మయ్య, గంగ పూజారి సింహాచలం, విజయ్, శ్రీధర్, రవి రత్న ప్రసాద్, రమేష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులపై 'కూటమి' కక్ష సాధింపు...!

### ప్రభుత్వం మూల్యం చెల్లించకోక తప్పదు - ఎంపీపీ బడుగు రమేష్

కొయ్యూరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మానసిక పుత్రికగాఉన్న సచివాలయ వ్యవస్థపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ – చంద్రబాబు ముఖ్యమంత్రిగా చేసిన 14 సంవత్సరాల లో ఒక్క ఉపాధ్యాయపోస్టులు తప్ప మరేతర శాఖలకు చెందిన ఉద్యోగాలను భర్తీ చేయలేదని, కానీ ఇందుకు భిన్నంగా జగన్ అధికారంలోకి వచ్చాక అన్ని రకాలశాఖలకు ప్రాధాన్యత కల్పిస్తూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో అన్ని రకాల విద్యాభ్యాసం చేసిన యువతకు ఉద్యోగ అవకాశాలు కలిగాయన్నారు. చంద్రబాబు 14 సంవత్సరాల లో కనీసం 50వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోతే, జగన్ కేవలం తనకు వచ్చిన ఒకే ఒక్క అవకాశం లో సుమారు ఒక లక్ష 30 వేల సచివాలయ పోస్టులు భర్తీ చేసి, నిరుద్యోగులకు వరంగా మారారన్నారు. జగన్ అధికారంలో ఉండగా వాలంటీర్లతో ఇంటింటికి స్టిక్కర్లు అంటిస్తే అది పెద్ద ఘోరంగా, నేరంగా అభివర్ణించి, కోర్టులను ఆశ్రయించిన అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు, ఇప్పుడు ఏకంగా సచివాలయ ఉద్యోగులచే ఇంటింటికి స్టిక్కర్లు అంటింపజేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. తమకు కూటమి ప్రభుత్వం ప్రమోషన్లతో ఉన్నత స్థానాన్ని అందిస్తుందని భావిస్తే, స్టిక్కర్లు అంటింప చేస్తుందని సచివాలయ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారని, ఈ ఆవేదన ఏదో రోజు ఉద్యమరూపంలో బయటపడుతుందని ఆయన హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగులు మొత్తం జగన్ వైపే ఉంటారన్న ఒకే ఒక్క అక్కసుతో కూటమి ప్రభుత్వం వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతోందని ఎంపీపీ రమేష్ అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులను పక్కన పెట్టి, సచివాలయ ఉద్యోగులను ఉద్యోగులుగా గుర్తించాలని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఎంపీపీ రమేష్ కోరారు. లేదంటే కూటమి ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

## కన్నంపేట, కొమ్మికలో 'పొలం పిలుస్తుంది'

కొయ్యూరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



బుధవారం మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి ఆధ్వర్యంలో మండలంలోని కన్నంపేట, కొమ్మిక లలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అగ్గి తెగులు, మరియు ఆకుముడత తెగులు ఉందని గమనించి 0.6గ్రా ట్రై సైక్లోజోల్ ను పిచికారి చేసి తగు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకి సూచించారు. అదేవిధంగా సంబంధిత రైతులు అందరూ కూడా జీడి తోటలకు సంబంధించి మందులను ఇవ్వాలని, ప్రభుత్వం ద్వారా జీడిపిక్కలు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏవో ఉమాదేవిని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డా. రాజేష్, పశువులు సంబంధించి పాడి వ్యాధుల గురించి వివరించారు.ఫిషరీస్ అసిస్టెంట్ కుమారి స్మీములుగూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామసర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బంది,విహెచ్ఏలు, సుబ్బారావు ,పెంటన్న పాల్గొన్నారు.

### అంత్యోదయ ఏకాత్మతామానవతావాదం

## సిద్ధాంత కర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆదర్శనీయులు

### గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్

గాజువాక, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



జీవీఎంసీ 72వ వార్డు బూత్ నంబరు 111 లో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాలులర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్ధాంత కర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. అంత్యోదయ,ఏకాత్మతా మానవతావాదం సిద్ధాంతాలను రూపొందించారని అన్నారు. దీని ద్వారా అందరి పురోగతి ధ్యేయంగా పనిచేసే పార్టీ బిజెపి అని అన్నారు. అట్టడుగున వున్నవారికి న్యాయం జరుగుతుందని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఆయన ఆశయాలను అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు,రామస్వామి, మనోహర్ , రామానాయుడు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముకు పోటీలు

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని మూడు ప్రధాన పాఠశాలలో బుధవారం విద్యార్థులకు చెకుముకు టాలెంట్ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల వి.ఆర్.పురం నుండి 74.మంది, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల సున్నంవారి గూడెం నుండి 91.మంది, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల సోములగూడెం నుండి 113 మంది బాల,బాలికలు పోటీ పరీక్షలు రాశారు. ఈ పోటీలలో పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని, మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొంటారని, జన విజ్ఞాన వేదిక కమిటీ సభ్యులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పాయం కన్నారావు (కూనవరం) తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు చిచ్చుడి బాబూరావు పరీక్షలను పర్యవేక్షించారు. ఇన్విజిలేటర్లుగా ఉపాధ్యాయులు కె.రాము, జి.శ్రావణి, కె.ప్రసాద్, ఎన్.అనిల్, పిడి డివి సత్యనారాయణ లు వ్యవహరించారు.

## ప్రభుత్వ పాలనపై ఇంటింటా ప్రచారం

గాజువాక, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



వందరోజుల కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలంతా స్వాగతిస్తున్నారని జీవీఎంసీ 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు.అభివృద్ధి సంక్షేమాన్ని తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను సచివాలయ సిబ్బందితో కలిసి ఇక్కడి బీసీ రోడ్డు,సంజీవిగిరి కోలనీలో బుధవారం పంచిపెట్టారు. కొన్నింటిని గోడలపై అతికించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పాత్రుడు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పెంచిన పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేశామన్నారు. ప్రజలకు గుదిబండగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశారని చెప్పారు. తెదేపా రాష్ట్ర అధ్యక్ష పదవితో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ గాజువాక ఖ్యాతిని మరింతగా పెంచారని,ఇది నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది అన్నారు. కూటమి నాయకులందరినీ కలుపుకొని వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు దశల వారీగా చేపడతామని చెప్పారు.రాష్ట్రంలో ఉన్నది చేతల ప్రభుత్వమని గత వైసీపీలా మాటల ప్రభుత్వం కాదన్నారు.సమర్థులైన చంద్రబాబు,పవన్ కల్యాణ్ ల సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో పరుగులు తీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

## 40వ వార్డ్‌లో మౌలికసదుపాయల కల్పనకు తొడ్పడాలని వినతి

గాజువాక, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



జీవీఎంసీ 40వ వార్డ్ లో మౌలికసదుపాయల కల్పనకు తొడ్పడాలని వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు కౌన్సిల్ సమావేశంలో కోరారు. బుధవారం జరిగిన జీవీఎంసీ రెండవ రోజు కౌన్సిల్ సమావేశంలో వార్డులో వివిధ సమస్యలపై మొదటిరోజు కౌన్సిలో అందజేసిన వినపతిపత్రములపై జీవీఎంసీ 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జీరో అవర్ లో మాట్లాడుతూ యారాడ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని, కాకరలోవలో రిటైనింగ్ వాల్ నిర్మించాలని, ఏకేసి కాలనీ ఎంట్రన్స్ డబల్ రోడ్డు నిర్మాణం, బి ఎస్ ఎన్ ఎల్ వాల్ పక్కనుండి మరొక చిన్న రోడ్డు త్వరగా నిర్మించాలని, వాంబే, హుట్కో గృహాలకు సెకండ్ ఫ్లోర్ కి వేరే పైప్ లైన్ ద్వారా వాటర్ ప్రాబ్లం క్లియర్ చేయాలని, షిప్పియార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, వీటి యొక్క వినతిపత్రాలు సిఈ వద్ద ఉన్నాయని త్వరగా పూర్తిచేసి వార్డు అభివృద్ధికి తోడ్పడాలని కోరినట్లు నాగేశ్వరావు తెలియజేసారు.

## పిఓ తీరుతో గిరిజనులకు మార్గంసుగమం...!

### బూదరాళ్ల సర్పంచ్ ముత్యాలమ్మ, వార్డ్ మెంబర్ సంజీవ్ హర్షం

కొయ్యూరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



సమస్యచెప్పిన వెంటనే తగు రీతిలో స్పందించి, రోడ్డు మార్గాన్ని సుగమం చేసిన పాడేరు ఐటిడిఎపిఓ తీరుపట్ల బూదరాళ్ల పంచాయతీ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ మెంబర్ సాగిన సంజీవ్తో పాటు పలువురు గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బూదరాళ్ల పంచాయితీ,గరికిబంద జంక్షన్ నుండి గరిమండ వరకు రెండున్నర కిలోమీటర్లు గల రహదారి నిన్న మొన్నటి వరకు కాలు వేసి తీసే పరిస్థితి లేదు. రెండువారాల క్రితం కురిసిన భారీవర్షాలకు చిత్తడి చిత్తడిగా మారింది. ఆ రహదారి మీద ప్రయాణించే ఆ ప్రాంత ప్రజలు పడే కష్టాలు అన్నీ ఇన్నీ కావు. అయితే ఈ సమస్యకి పరిష్కారం కోసం, గత రెండు వారాల క్రితం పాడేరులో జరిగిన మీకోసంలో సర్పంచ్ ముత్యాలమ్మ, వార్డు మెంబర్ సంజీవ్, పలువురు గిరిజనులు పిఓ ముందు మొరపెట్టుకున్నారు. అయితే వర్షాలు తగ్గగానే రోడ్ పనులు ప్రారంభించి, పూర్తి చేయిస్తామని పిఓ హామీ ఇచ్చారు. హామీ మేరకు గరికబంద జంక్షన్ నుండి గరిమండ వరకు రోడ్డు పనులు పూర్తి చేయించారు. హామీని నెరవేర్చిన పాడేరు పివో, అలాగే సంబంధిత శాఖ అధికార్లకు బూదరాళ్ల పంచాయితీ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ సభ్యుడు సంజీవ్, పలువురు గిరిజనులు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

## నేడు మూడు పంచాయితీల్లో ఎమ్మెల్యే పర్యటన

రాజవొమ్మంగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త



గురువారం రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువజన అధ్యక్షులు యం. విజయ్ భాస్కర్ ఇది మంచి ప్రభుత్వంలి కార్యక్రమంలో భాగంగా మూడు పంచాయతీల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు , మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు చికిలింత పంచాయతీకి రానున్నారు. వాతంగి,లొదొడ్డి పంచాయతీలు విచ్చేసి ఈ కార్యక్రమం గురించి ప్రజలకు వివరిస్తారన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు లోదొడ్డి పంచాయతీలో ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారని పెద్దిరాజు అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ బిజెపి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ ఇంఛార్జిలు, మహిళా నాయకురాలు, అభిమానులు అందరూ పాల్గొనాలని పెద్దిరాజు, కేశవ్

## ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు మరింత అవగాహన కల్పించండి

రాజవొమ్మంగి సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలపై ప్రజల కు ఇంటింటా అవగాహన కల్పిస్తూ పథకాల లక్ష్యం వేగంగా పూర్తి అయ్యేందుకు కృషి చేయాలని సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులకు రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు సూచించారు. బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో సమావేశాన్ని నిర్వహించారు.. స్వర్ణంధ్రప్రదేశ్..2047 లక్ష్యం, స్వచ్ఛ హి సేవా , ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమాలపై తెలుపాలన్నారు. ప్రభుత్వ గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అవటానికి ప్రత్యేక సమావేశాలను పెట్టి వివరించాలన్నారు. గృహ నిర్మాణ ప్రగతిపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్,ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస సుబ్రమణ్యం, మల్లేశ్వరరావు, కోటేశ్వరరావు, వంశీకృష్ణారెడ్డి, షేక్ నాగూర్ వల్లీ, సూరిబాబు, కిషోర్, కృష్ణమూర్తి, పావని, రాంబాబు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు..

## కళాశాల విద్యార్థులకు గంజాయి నివారణకై అవగాహన కార్యక్రమం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గంజాయి నివారణకై రాజవొమ్మంగి సి.ఐ.ఎన్. సన్యాసినాయుడు, రాజవొమ్మంగి ఎస్.ఐ. ఈ నరసింహ మూర్తి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఐ మాట్లాడుతూ, విద్యార్థులు ఎవరూ కూడా గంజాయి సేవించడం కానీ, రవాణా చేయడం, గంజాయి పండించడం చేయరాదని,దీని వలన కలిగే దుష్పరిణామాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయికి సంబందించిన ఎటువంటి సమాచారం తెలిసిన, గంజాయి నివారణ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 9381123100 కు గాని, రాజవొమ్మంగి ఎస్.ఐ..9440900765 రాజవొమ్మంగి సర్కిల్ ఇన్ స్పెక్టర్ 9440900764 నంబర్స్ గాని వెంటనే తెలియజేయాలని అన్నారు. కాలేజీ లో ఈవెటిజింగ్ కు పాలుపడిన, రాష్ డ్రైవింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకొంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థుల తో, గంజాయి నివారణ గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ ఈ. ఎల్.నరసింహమూర్తి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..

## నాణ్యత, ప్రమాణాలకు రాంకో సిమెంట్ పరిశ్రమకు పురస్కారం

కసింకోట సెప్టెంబర్, 25, ప్రభాతవార్త




మండలంలోని ఏ.ఎస్.పేట రామోకో సిమెంటు కర్మాగారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అవార్డు అందించింది. సిమెంట్ తయారీలో అత్యు న్నత నాణ్యత ప్రమాణాలు పాటించి నాణ్యమైన సిమెంట్ అందిస్తున్న ఈ కర్మా గారానికి అవార్డు రావడం ఆనందదాయకమని సంస్థ యూనిట్ హెడ్ ఎస్.సికేంద్ర భాషా, డిజిఎం ప్రోసెస్ ఇన్చార్జి సి.హెచ్ సురేష్ కుమార్ లు అన్నారు. ఈమేరకు విశాఖపట్నంలో బీఐఎస్ సీనియర్ డైరె క్టరు ఎం.విజే.వినోద్ చేతుల మీదుగా డీజీఎం సురేష్ కుమార్ అవార్డును స్వీక రించారు. కార్మికుల, ఉద్యోగుల సమష్టి కృషితో ఈవిజయం లభించిందన్నారు.

## మడేరులో ఆంజనేయస్వామి విగ్రహం..

రాజవొమ్మంగి సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



ఇటీవల వర్షాలకు ఎక్కడ నుండి వచ్చిందో కాని జడ్డంగి మడేరు ఆనకట్ట సమీపంలో ఇసుక మేటల్లో ఆంజనేయస్వామి విగ్రహం బుధవారం దర్శనమిచ్చింది. బంగారు వర్ణపు రంగుతో విగ్రహం ఉంది. ఆంజనేయస్వామి విగ్రహాన్ని చూడటానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి దర్శించుకొంటున్నారు.

### పొటాషియం లోపం సవరించడం ద్వారా

## నాణ్యమైన దిగుబడులు : శాస్త్ర వేత్త బి నాగేంద్ర

నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త







ప్రతీ మంగళవారం ,బుధవారం పొలం పిలుస్తోంది ద్వారా వ్యవసాయం లాభసాటి గా మార్చే విస్తరణ కార్యక్రమం అని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ తెలియజేశారు. ప్రస్తుతం వరి పొలాలలో పొటాషియం లోపం కనిపించిందని, పొటాషియం లోపాన్ని సవరించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని బిసిటి-కృషి విజ్ఞాన కేంద్రం, సస్యరక్షణ శాస్త్రవేత్త, బండి నాగేంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం దొంకాడ మరియు గొడిచర్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని, ప్రస్తుత పరిస్థితులలో చేపట్టవలసిన కీలక యాజమాన్య చర్యల గురించి వివరించారు. వరి నాటిన 25-30 రోజుల సమయంలో ఎకరాకు 20 కిలోల యూరియా వేసుకోవడం ద్వారా పిలకల సంఖ్య పెరుగుతుందనీ వివరించారు.నాట్లు వేసేటప్పుడు పొటాషియం ఎరువులు వేయకపోయినట్లయితే, 25 రోజుల వయసులో 20 కిలోల యూరియాతోపాటు 20 కిలోల పొటాష్ కూడా వేసుకోవడం ద్వారా పంటలో వ్యాధి నిరోధక శక్తి పెంచవచ్చు. పొలం చిరు పొట్ట దశలో ఉన్నప్పుడు మళ్ళీ యూరియా మరియు పొటాషియం ఎరువులను ఎకరాకు 20 కిలోల చొప్పున రెండింటిని చల్లుకోవడం ద్వారా గింజ నాణ్యతను పెంచవచ్చనీ తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆకు మడత మరియు పాము పొడ తెగులు వరి పొలాల్లో అక్కడక్కడ చాలా తక్కువగా గమనించడం అయినది. వీటి నియంత్రణకు ఎకరాకు 400 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మరియు 400 మిల్లీలీటర్ల హెక్సాకొనజోల్ మందులను కలిపి పిచికారి చేయడం ద్వారా రెండింటిని అదుపులో పెట్టవచ్చు. పిచికారి చేసేటప్పుడు పొలంలో నీటిని పూర్తిగా తీసివేసి పిచికారి చేయడం, అలాగే పొలం బాగా తడిచేలా చూసుకోవడం, గట్లపై కూడా పిచికారి చేయడం ద్వారా సమర్థవంతంగా చీడపీడలను అదుపులో పెట్టవచ్చు. ఈ కార్యక్రమంలో బి సీ టీ శాస్త్రవేత్త బి నాగేంద్ర ప్రసాద్ , వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్, సూక్ష్మ సేద్య వ్యవసాయ అధికారిని బుజ్జమ్మ, స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులు రజిత, సురేంద్ర, వ్యవసాయ విస్తరణ అధికారి సత్యనారాయణ,ప్రజా ప్రతినిదులు మరియు గ్రామాల అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో ముగ్గులపోటీలు

నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త





వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకుని నక్కపల్లి కృష్ణాక్లబ్ ఆవరణలో బాలవినాయక యూత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన రంగవల్లుల పోటీలు పలువురు ను ఆకట్టుకున్నాయి. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు వ్యవహరించారు.ఈ పోటీలలో 40 మంది విద్యార్థులు, మహిళలు, ఉత్సాహంగా పాల్గొని పురవీధులను శోభాయమానంగా తీర్చిదిద్దారు. విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలవారికి విలువైన బహుమతులను అందజేయడంతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను కూడా ఉపాధ్యాయుడు ఆచార్యులు చేతులమీదుగా అందజేశారు

## కషాయలతో చీడ పీడలు నివారణ

ఆనందపురం, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



రసాయనిక పురుగు మందులు కంటే కషాయ లతో తయారు చేసే మందులు చీడ పీడలు నివారణకు బాగా పని చేస్తాయని వ్యవసాయ శాఖ భీమిలి డివిజన్ ఏడి బి.విజయ ప్రసాద్ చెప్పారు. మండలంలో బోని, చందక గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ ప్రసాద్ మాట్లాడుతూ వరి పంటకు సుడి దోమ తెగులు సోకిందని దాని నివారణకు తూటికాడ కషాయంను వినియోగించాలని, పొడ తెగులు నివారణకు శొంఠి కషాయం ను పిచికారీ చేయాలని చెప్పారు. వాటిని తయారు చేసుకునే విధానాన్ని రైతులకు వివరించారు. జిల్లా ఉద్యన వనాల అధికారి సత్యనారాయణ రెడ్డి కూరగాయలు సాగు గురించి వివరించారు. మండలం వ్యవసాయ అధికారి సంధ్య రత్న ప్రభ మట్టి నమూనాల ఫలితాలు విశ్లేషణ గురించి చెప్పారు. ప్రకృతి వ్యవసాయం విభాగ ప్రతినిధి శ్రీనివాస చక్రవర్తి ప్రకృతి వ్యవసాయం విధానంలో పంటలను పండించే విధానం, మార్కెటింగ్ వివరాలు తెలిపారు. ఆత్మ పిడి ఆశా దేవి, సెరీ కల్చర్ టెక్నీకల్ అసిస్టెంట్ రాజేష్, బోని, చందక అగ్రికల్చర్ అసిస్టెంట్ లు దిలీప్ చక్రవర్తి, మాధురి పాల్గొన్నారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తోంది.

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



స్థానిక వ్యవసాయ శాఖ,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అరకు , కురిడి పంచాయితీ గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి నిలవేణి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ కేవైసీ, ఈ క్రాప్ తప్పనిసరిగా చేసుకోవాలని, ద్వారా ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు వర్తిస్తాయని చెప్పారు. అనంతరం వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పలు సంక్షేమ పథకాలతో పాటు మూగజీవులకు వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఆ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఏ రమేష్, ఎంపీఈఓ దేవి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## తగరపువలస రామాలయంలో ప్రత్యేక పూజలు

### ..... జీవీఎంసీ 1వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ "పరిమి భువనేశ్వరి"

భీమునిపట్నం సెప్టెంబర్, 25 ప్రభాతవార్త



శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అపవిత్రం అయిన కారణంగా ఈ రోజు జీవీఎంసి 1వ వార్డ్ జనసేన పార్టి ఇంచార్జ్ పరిమి భువనేశ్వరి ఆధ్వర్యంలో కూటమి నాయకులుతో తగరపువలస ఈ ఎస్ ఐ హాస్పిటల్ దగ్గర నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా రామాలయం వద్దకు చేరుకొని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పరిమి భువనేశ్వరి తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లేడు ద్రావణం తయారీపై రైతులకు శిక్షణ

రాజవొమ్మంగి సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



మండలంలో వాతంగి పంచాయతీలో గల వాతంగి, ఓగిపాలెం, కొమరాపురం గ్రామాల్లో జిల్లేడు ద్రావణం తయారు చేసే పద్ధతిని రైతులకు సామూహికంగా యం.సి ఆర్పీ అప్పలరాజు శిక్షణ ఇచ్చారు. 200 లీటర్లు నీరు, 20 కిలోలు జిల్లేడు ఆకులు, ఆవు మూత్రం 10 లీటర్లు కలిపి మూడు రోజులు నిల్వ ఉంచాలన్నారు. అనంతరం 10 లీటర్లు ద్రావణాన్ని 100 లీటర్లు నీటిలో కలిపి వరి పొలానికి పిచికారీ చేయాలన్నారు. ఈ పిచికారీ వలన వరిలో వచ్చే పోటాష్, సూక్ష్మ పోషకాలు, రసం పీల్చే పురుగులు నివారణ జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో యంసి ఆర్పీ కోసూరి అప్పలరాజు, ఐ. సి.ఆర్పీలు లోవరెడ్డి, పాపారావు, సత్యనారాయణ, లోవశాంతి, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు

పాడేరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండలం వంట్లమామిడి పంచాయతీ లో బుధవారం ' ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం భారతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని మహిళలకు ఉచిత బస్సు,ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ వంటి హామీలు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయనున్నామని బొర్రా నాగరాజు తెలిపారు.అలాగే ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కిల్లంగి పద్మ, అధికార ప్రతినిధి బొంకులదివ్యలత, స్థానిక ప్రజా ప్రతినిధులు తోకల ఈశ్వరరావు ఎంపీటీసీ సర్పంచ్ రాంగి రాంబాబు వైస్ సర్పంచ్ పొంగరి కొండమ్మ ఎక్స్ వైస్ సర్పంచ్ యడ్ల అప్పారావు, యూనిట్ ఇన్చార్జ్ కార్యకర్తలు,స్థానిక పంచాయతీ సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బంది ఆశా సిబ్బంది వెలుగు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మన్యం గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ కార్యక్రమం

చింతూరు, సెప్టెంబర్, 25 ప్రభాతవార్త



చింతూరు మండలం లోని మారుమూల గ్రామాల్లో ఐ. సి. డి. ఎస్. ఆధ్వర్యంలో బుధవారం పోషణ కార్యక్రమం నిర్వహించారు.బుర్కనకోట అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ మా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ పి విజయ గౌరీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఉద్దేశించి పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను గురించి, వివరించడం జరిగింది. పౌష్టికార మాసోత్సవం ఎందుకు జరుపుకోవాలి,ప్రతి గర్భవతి,బాలింత తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని,ఐసిడిఎస్ లో ఇచ్చే పాలు, గుడ్డు ప్రతిది లబ్ధిదారులు మాత్రమే తీసుకోవాలని,దీనివలన రక్తహీనత నుండి బయటపడతారని, కిశోరి బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని,ప్రస్తుత పరిస్థితులు బాగా లేవు కనుక మీరు క్రమశిక్షణగా నడుచుకోవాలని,అని సూచించారు. మన ప్రాంతాల్లో ఎక్కువగా బాల్యవివాహాలు జరుగుతున్నాయని,వాటిని అరికట్టే బాధ్యత మన అందరి మీద ఉందని,కావున మన ప్రాంతంలో ఆ లాంటివి తెలిసిన వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. వివాహ వయసు వచ్చిన తరువాతనే పెళ్లి చేసుకోవాలని సూచించడం జరిగింది, అంగన్వాడీలో అందించే పౌష్టికాహారం లబ్ధిదారులు మాత్రమే తీసుకోవాలని ఇంట్లో ఉన్న వారికి ఎవరికీ పెట్టకూడదని ప్రతినెల ఎత్తు, బరువు హిమోగ్లోబిన్,పరీక్ష చేయించుకోవాలని ఐ.ఎఫ్.ఎ అందించే టాబ్లెట్స్ తప్పకుండ వేసుకోవాలని, వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్, కుమారి ప్రియాంక, ప్రథమ సంస్థ కోఆర్డినేటర్ శ్రీ పవన్ బక్కనకోట హెడ్మాస్టర్, అంగన్వాడీ కార్యకర్తలు,గర్భవతులు బాలింతలు పాల్గొనడం జరిగింది

## ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం

### రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష

చింతూరు, సెప్టెంబర్, 25 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని, ఉమ్మడి ప్రభుత్వ 100 రోజుల పరిపాలన అందించిన సందర్భంగా, ప్రతి ఇంటికి వెళ్లి, వంద రోజుల్లో చేపట్టిన వివిధ పనులను వివరిస్తూ మా మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మిరియాల శిరీష దేవి చింతూరు మండలం చట్టి గ్రామంలో నిర్వహించిన మా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం భాగంగా చింతూరు మండలం చట్టి గ్రామం లో ప్రజా సమస్యలు తెలిసిన వద్ద ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఆమె భర్త విజయభాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, సయ్యద్ ఆసిఫ్,సురేష్ చౌదరి, సాల్మన్ రాజు,శీలం తమ్మయ్య,వినోద్, తుర్రం ముత్తయ్య, బాబూరావు,సునీత తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు డిక్టేటర్ గా ప్రిన్సిపల్ రామకృష్ణ

### పదవీ విరమణ సభలో.. కొనియాడిన ప్రముఖులు

### ప్రత్యేక అతిథిగా కౌన్సిలర్ చింతకాయల రాజేష్

గొలుగొండ సెప్టెంబర్, 25 ప్రభాతవార్త



గురుకులాల్లో విద్యార్థులకు ప్రిన్సిపల్ రుత్తల రామకృష్ణ ఒక డిక్టేటర్ల వ్యవహరించి ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్తు బాటలు వేశారని పలువురు వక్తలు కొనియాడారు. గొలుగొండ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ గా ఆగస్టు 31 తో పదవీ విరమణ చేసిన ఉత్తర రామకృష్ణ సన్మాన సభలో వ్యాఖ్యానించారు. వృత్తుల ఉన్నన్నాళ్లు విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం తెలిసిన పుస్తకంలో దీ సి ఓ రూపంలో కొనియాడారు. 35 ఏళ్ల సర్వీసులో మొదట ఉపాధ్యాయుడిగా తర్వాత ప్రిన్సిపాల్ గా ఏ వృత్తిలో ఉన్న విద్యార్థుల ఉన్నతికే పాటుపడిన వ్యక్తిగా రామకృష్ణ ఎప్పటికీ గుర్తుండిపోతారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గాలి శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ ఈ పదవీ విరమణ తాత్కాలికమైనని మరల సర్వీస్ పొడగించాలని రామకృష్ణ ప్రిన్సిపాల్ గా తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రామకృష్ణ తో పాటు సతీమణి కూడా ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్నారని విద్యాశాఖ తో వారికి ఉన్న అనుబంధం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయునిగా ఉన్న, ప్రిన్సిపాల్ గా ఉన్న విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం వారికి మంచి సూచనలు సలహాలు అందిస్తూ ఉన్నత శిఖరాలకు చేరేలా పాటుపడ్డారని పలువురు అన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల రాజేష్, పి ఆర్ టి యు గోవింద్, పలు గురుకులాల ప్రిన్సిపాల్స్, సాహు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు పదవీ చక్రవర్తి, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ కెవి రమణ సంయుక్తంగా రామకృష్ణ దంపతులను ఘనంగా సత్కరించారు. బంధువులు ఆప్తులు హాజరై పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాగులలో ప్రయాణం - ప్రాణాలకే ప్రమాదం

### గొల్లపల్లి గ్రామస్తులకు రహదారి కష్టాలు పట్టించుకోని అధికార ప్రజా ప్రతినిధులు

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



మండలంలో అమ్మవారి దారకొండ పంచాయితీ గొల్లపల్లి గ్రామ ప్రజలకు రహదారి కష్టాలు తీరడం లేదు.గ్రామానికి చేరుకోవాలంటే పెద్ద పెద్ద వాగులు దాటి సాహసం చేయాల్సిన దుస్థితి ఆ ప్రాంత ప్రజలకు నెలకొంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారులు చిద్రమై ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గ్రామంలో అంగన్వాడి కోడిగుడ్లను తరలించేందుకు అంగన్వాడి కార్యకర్త ముర్ల సీతమ్మ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మరో మార్గం లేక వాగు దాటె సాహసమే చేశారు.రహదారులు చిద్రం కావడంతో అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రులకు చేరాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆలస్యమైతే ప్రాణాలు పోయే పరిస్థితులను ఎదుర్కొంటున్నామని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.అధికార ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాలలో రహదారుల అంశంపై కనీసం స్పందించడం లేదని సంబంధిత అధికారులు తమ ప్రాంతాలలో పర్యటించి పరిస్థితులను పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నారు.

## జీవీఎంసీ సర్వసభ్య సమావేశం కొనసాగిస్తూ రేపటికి వాయిదా .

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం,సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ సర్వసభ్య ( సాధారణ) సమావేశంలో 11 అంశాలు ఆమోదం పొందాయని, మూడు అంశాలు వాయిదా వేయడమైనదని, తదుపరి సమయాభావం వలన మహిళ కౌన్సిల్ సభ్యులు అభ్యర్ధన మేరకు ఈ సమావేశాన్ని కొనసాగించు గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేయడమైనదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం జీవీఎంసీ సర్వసభ్య (సాధారణ) సమావేశం కొనసాగింపు చర్యల్లో భాగంగా జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో ముందుగా జీరో అవర్ ను ప్రారంభించగా అందరు కౌన్సిల్ సభ్యులు వారి వారి వార్డుల్లో సమస్యలను కౌన్సిలకు తెలియపరిచారన్నారు . కౌన్సిల్ సభ్యులు వారి వార్డుల్లో తెలియపరచిన సమస్యలకు సంబంధించిన అంశాలను పరిగణన లోనికి తీసుకొని 15 రోజుల లోగా పరిష్కార దిశగా కార్యాచరణను చేపట్టాలని కమీషనర్ కు మేయర్ ఆదేశించారు.అనంతరం కౌన్సిల్ అజెండాలో 75 అంశాలు పొందుపరచగా అందు సభ్యులు చర్చించి 1 నుండి 11 అంశాలు ఆమోదించగా 12 ,13 ,14 అంశాలను వాయిదా వేయడమైనదని మిగిలిన అంశాలను నేడు అనగా గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగబోవు సమావేశంలో చర్చించుటకు వాయిదా వేయడమైనదని మేయర్ తెలిపారు.

## జనసేన పార్టీలో పనిచేయడం చాలా సంతోషంగా ఉంది : "బోడపాటి"

నక్కపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త




జనసేన పార్టీలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,ప్రస్తుత రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు అన్నారు. పార్టీలో తనను గుర్తించి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్గా నియమించడం పట్ల పవన్ కళ్యాణ్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి నాదెండ్ల మనోహర్ లకు రుణపడి ఉంటారని అన్నారు. తనకి పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, కూటమి నాయకులకు ,జిల్లా మంత్రి వంగలపూడి అనితమ్మ, ఎంపీ సీఎం రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## సారా పట్టుబడ్డ వ్యక్తికి రిమాండ్

రాజవొమ్మంగి సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

చీడిపాలెం గ్రామశివారు 5 లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా అదే గ్రామానికి చెందిన మందపల్లి నాగేస్వరరావు అనే వ్యక్తిని బుధవారం ఉదయం పట్టుకొని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని జడ్డంగి ఎస్.ఐ బి.చిన్నబాబు తెలిపారు. అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా పాటు రిమాండ్ విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పును ఇచ్చారని ఎస్.ఐ అన్నారు.. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్, కానిస్టేబుల్ లు ప్రసాద్ రెడ్డి, సురేష్, హెూంగార్డు అర్జున్ పాల్గొన్నారు

## బాలికల -2 విద్యార్థినుల ప్రతిభ.!

### కో-కో విజేత బిందు ప్రసన్న.!! కబాడీలో త్రిష!!

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల(బాలికలు-2 )విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచారు.అరకు కేంద్రం గా నియోజకవర్గం స్థాయిలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.అండర్ -14 కో-కో లో తలపడిన ఎం. బిందు ప్రసన్న ప్రత్యర్థులు ఎత్తులను చిత్తు చేసింది.అద్భుతంగా రాణించి విజేతగా నిలిచింది.అండర్ - 17 కోకో లో దివ్య ప్రశాంతి, నందిని. అండర్ 17 కబాడి విభాగంలో త్రిష నియోజకవర్గం స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీ లకు 14 మంది విద్యార్థినిలు ఎంపిక అయ్యారు.ఇందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ అశోక్ కుమారి, నీలకంఠం ( పిఇటి) లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంవిఎస్ ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.విజేతలను అభినందించారు.

## జాతీయ రహదారి విస్తరణతో పెదవలస ప్రజలకు తప్పని తిప్పలు

### ?రహదారి నిర్మాణం ఎత్తు కావడంతో ఇళ్లలోకి వరద నీరొస్తుందని ఆందోళన

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



మండలంలో పెదవలస పంచాయితీ పరిధిలో జాతీయ రహదారుల విస్తరణ కారణంగా పెదవలస గ్రామం వరద ప్రవాహానికి గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రహదారి విస్తీర్ణంలో భాగంగా ఇరువైపులా రోడ్డు ఎత్తుకావడంతో ఇళ్లలోకి వరద నీరు చేరుతుందని భయాందోళనకు గురవుతున్నారు. అధికారులకు పలు మార్లు తమ గోడును విన్నవించిన స్పందించలేదని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. జాతీయ రహదారి నిర్మాణమవుతుందనే ఆనందం కన్నా తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే బాధలే ఎక్కువయ్యాయని కన్నీటి పర్యంతమవుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి పరిస్థితిని పరిశీలించి తగిన న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు.జిల్లా స్థాయి స్పందన కార్యక్రమానికి పలుమార్లు తమ సమస్యలు విన్నవించడం జరిగిందని తమ గ్రామ సందర్శనకు అధికారులు వస్తారని కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నామని తమ గోడను మీడియాకు తెలిపారు.

## 'మన ఇల్లు-మన గౌరవం'పై హౌసింగ్ పిడి సమీక్ష

## మారుమూల బూదరాళ్ల గ్రామం సందర్శన

కొయ్యూరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



2016 సంవత్సరం నుండి నేటి వరకు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు కాబడిన పక్కా ఇళ్ల నిర్మాణాల స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ, మండల ప్రత్యేకాధికారి బి.బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెలుగు సమావేశ మందిరంలో మండల హౌసింగ్ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే మన ఇల్లు మన గౌరవం పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్న హౌసింగ్ స్కీం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు ఆయన తెలిపారు. అలాగే పీఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా పి వి టి జి గ్రామాల్లో పక్క ఇళ్ల నిర్మాణాలకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందు సాగనున్నట్టు ఆయన వివరించారు. అటుపై ఆయన మండలంలోని మారుమూల బూదరాళ్ల, తదితర గ్రామాలలో పర్యటించి నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణాల స్థితిగతులను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ రోజ్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్, రాజు, వెలుగు ఏపీఎం ప్రసాద్, మండల హౌసింగ్ అధికారులు గోవింద్, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ పాపాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శబరి వారధి పై విద్యుత్ వెలుగులు ప్రారంభించిన

## ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

చింతూరు, సెప్టెంబర్, 25 ప్రభాతవార్త



అర్థశతాబ్దపు అంధకారాన్ని తొలగిస్తూ చింతూరు శబరి నది వారధి పై ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ రూ లక్ష యాభై వేల రూపాయలు వెచ్చించి శబరి వంతెనా పై విద్యుత్ లైట్స్ ను ఏర్పాటు చేయించారు. వాటిని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. వారధి నిర్మించి 51 సంవత్సరాలు అవుతున్న విద్యుత్ లైట్లు లేక అంధకారంలోనే ఉంది. తరచూ ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయి. ఏ ప్రభుత్వము, ఏ నాయకులు పట్టించుకోలేదు. మండల ప్రజలు అనేకమార్లు శబరి వారధిపై విద్యుత్ లైట్లు వేయమని విన్నవించినా కానీ ఎవరు ముందుకు రాలేదు.భారీ వర్షాలు తుఫానులకు తల్లడిల్లిన ప్రజానీకం శబరి వంతెన పై లైట్లు నిర్మించాలని ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ను కోరగా తక్షణమే సామాగ్రిని తెప్పించి హుటాహుటిన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసి అంధకారానికి చరమగీతం పాడారు. తన జే కే సిటీ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన ఆత్మబంధువు అని జమాల్ ఖాన్ సేవలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్,టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, శ్రీరామ్, సురేష్ చౌదరి, పొదిలి రామారావు, సీలం తమ్మయ్య, జనసేన నాయకులు మడివి రాజు. పయ్యావుల నాగేశ్వరరావు, ఓబులనేని నరసింహారావు, బేడి సతీష్ పాల్గొన్నారు.

## రెండో వార్డు సమస్యలపై గళమెత్తిన చిన్ని కుమారి లక్ష్మి





భీమునిపట్నం సెప్టెంబర్, 25 ప్రభాతవార్త

ఇటీవల తుఫాన్ కారణంగా జీవీఎంసీ జోన్ 1 రెండవ వార్డ్ లో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని రెండో వార్డు కార్పొరేటర్, తెలుగుదేశం పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి బుధవారం జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో గళమెత్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండో వార్డ్ లో తుఫాన్ కారణంగా పాడైన రోడ్లు, కాలువలు, త్రాగునీరు, విద్యుత్ సమస్యలు, పరిష్కరించాలని ఆమె కోరారు. అలాగే జీవీఎంసీ కమీషనర్ పి సంపత్ కుమార్ ను కలిసి వార్డు సమస్యలను వివరించారు.

## పారామోటర్ రైడింగ్లో భద్రతపై పాడేరు ఐటిడిఎ పీఓ వి.అభిషేక్ పరిశీలన

అరకులోయ, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త





పర్యాటకుల భద్రత దృష్ట్యా ఐఏఎస్ అధికారి గాల్లో కొద్ది సమయం ఎగిరి భద్రతా ప్రమాణాలు స్వయంగా పరిశీలించారు. పారామోటర్ రైడింగ్లో భద్రతపై పాడేరు ఐటిడిఎ పీఓ వి.అభిషేక్ స్వయంగా పరిశీలించారు. అల్లూరి జిల్లాలో టూరిజం ప్రాంతాల్లో పర్యాటకుల సౌకర్యార్థం సాహస క్రీడలు, అడ్వెంచర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు ఐటిడిఎ ముమ్మరంగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగా జి.సంతోష్ అనే యువకుడు పారామోటర్ రైడింగ్, ఈగల్ ఫ్లయ్ కి అనుమతి పొందాడు. అరకువేలి జయపూర్ జంక్షన్ వద్ద పారామోటర్ రైడింగ్లో పీఓ వి.అభిషేక్ పాల్గొని గాల్లో ఎగిరారు.

## అనకాపల్లి నూతన ఎస్పీగా తుహిన్ సిన్హా

అనకాపల్లి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నూతన ఎస్పీ గా తుహిన్ సిన్హా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఐపీఎస్ బదిలీలలో భాగంగా ప్రభుత్వం బుధవారం రాత్రి ఆదేశాలు జారి చేసి వెంటనే భాధ్యతలు స్వీకరించాలని ఆదేశించింది. విశాఖ సిటీ డీసీపీ -2 గా విధులు నిర్వహిస్తున్న తుహిన్ సిన్హా అనకాపల్లి జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. అలాగే ఇప్పటివరకు అనకాపల్లి ఎస్పీగా విధులు నిర్వహించిన ఎం దీపిక పాటిల్ బదిలీపై కాకినాడ ఏపిఎస్పి మూడవ బెటాలియన్ కమాండెంట్ గా వెళ్ళారు.

## యువకుడు అదృశ్యం

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలో ఓ యువకుడు అదృశ్యం అయ్యాడు.. పోలీసుల సమాచారం మేరకు మారికవలస,ఆర్జికె కోలని,టిఎఫ్ -5 ,బ్లాక్ నెంబర్ -65 లో నివాసంలో అరిక పృధ్వీరాజ్(19) తల్లి ఆరిక శాంతితో కలిసి కూలి పనులు చేసుకొంటూ నివసిస్తున్నాడు.. పృధ్వి తల్లి రొయ్యల కంపెనీలో పనిచేస్తుంది.. ఈ మేరకు మంగళవారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లిన పృధ్వి తిరిగి ఇంటికి చేరుకోలేదు .. దీంతో అతని కోసం అన్నిచోట్లా గాలించినప్పటికీ కనపడకపోవడంతో తల్లి పీఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ పంచాయితీలలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంపై అవగాహన సదస్సులు

### గృహ నిర్మాణ శాఖ అధికారి సెగ్గె సూరిబాబు

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త



ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయితీలలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని ఈనెల 28వ తారీకు శనివారం నిర్వహించటం జరుగుతుందని,గ్రామీణ గృహాల నిర్మాణాలపై అవగాహన కల్పించి గృహ నిర్మాణాలు వేగవంతం చేయటానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని గృహ నిర్మాణ శాఖ అధికారి సెగ్గే సూరిబాబు తెలిపారు.బుధవారం జీకేవీది మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో అప్పలరాజు, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ల సమక్షంలో గృహ నిర్మాణాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జీకేవీది మండల పరిధిలో గ్రామీణ గృహాలు 2016-17, 2017-18, 2021- 22 సంవత్సరాలగాను 2400 గృహాలు మంజూరు అయ్యాయని అందులో 814 బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయని,569 గృహాలు బేస్మెంట్ లెవెల్ లో ఉన్నాయని, 8 గృహాలు లింటన్ లెవెల్ లో ఉన్నాయని, 554 గృహాలు రూఫ్ లెవెల్ లో ఉన్నాయని, నూట 85 గృహాలు స్లాబు లెవెల్ లో ఉన్నాయని వివరించారు. 2282 గృహాలు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. గృహ నిర్మాణాలు చేసుకుంటే బిల్లును పెట్టటానికి బడ్జెట్లో ఎటువంటి ఇబ్బంది లేదని ప్రభుత్వం సూచించినట్లు ఆయన తెలిపారు. మార్చి 31 2025 తేదీ లోపల గృహాలు కట్టుకుంటే వారికి బిల్లులు పెట్టటానికి ఎటువంటి ఇబ్బంది లేదని, 2025 ఏప్రిల్ ఒకటో తారీకు దాటితే గృహ నిర్మాణాలు జరిగిన బిల్లులు పెట్టటానికి అవకాశం లేదని కావున లబ్ధిదారులు వేగవంతంగా గృహాలు కట్టుకునేలా కృషి చేయాలని తెలిపారు. 2025 మార్చి 31 లోపల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 28వ తారీకు శనివారం మన ఇల్లు మన గౌరవం పేరిట గృహ నిర్మాణ లబ్ధిదారులతో ప్రతి పంచాయితీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు, గిరీష్, పడాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ మయన్మార్

### సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న మరొకరిని కాపాడిన సీపీ శంఖబ్రత

### సురక్షితంగా విశాఖకు చేరుకున్న చినముషిడివాడకు చెందిన బాధితుడు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త) విదేశి ఉద్యోగం పేరుతో తప్పుడు ఏజెంట్లని నమ్మి మోసపోవద్దని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత సూచించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట మయన్మార్, కాంబోడియా కు వెళ్లి మయన్మార్ లో ఉన్న సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని చైనా ఆధారిత కంపెనీలలో స్కామ్ జాబ్స్ తప్పనిసరి పరిస్థితుల్లో చేస్తున్న అమాయకపు 85 మందిని విశాఖ సిపి శంఖభ్రత బాగ్చి రక్షించిన సంగతి తెలిసిందే ...నిరుద్యోగులను చైనా కంపెనీ లకి తరలిస్తున్న ఏజెంట్లను ఇది వరకే అరెస్ట్ చేసిన విశాఖ పోలీసులు 8 కేసులలో 19 మందిని అరెస్ట్ చేసిన సంగతి కూడా తెలిసిందే .. అదే కేసులో విశాఖ పోలీసులు మరో మైలురాయిని అధిగమించారు .సైబర్ నెరగాళ్ల వలలో చిక్కుకున్న మరొకరిని కాపాడి సురక్షితంగా విశాఖకు తీసుకొచ్చారు. ఈ కేసులో మరింత పురోగతి సాదించి ఇటువంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు విశాఖపట్నం పోలీసులు శ్రీకారం చుట్టారు

#### చినముషిడివాడకి చెందిన బాధితుడు మోసపోయింది ఇలా ...

విశాఖ చినముషిడివాడకి చెందిన బాధిత వ్యక్తి హాస్పిటల్ సెక్టార్ నందు బ్యాంకాక్లో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్నాడు .. ఒక మెయిల్ ద్వారా బాధితుడు ఉద్యోగం ఎంపిక చేసుకుని 2024 ఏప్రిల్ 25న బ్యాంకాక్ వెళ్లి విమానాశ్రయంలో దిగాడు. బాధితున్ని విమానాశ్రయంలోనే ఉండమని చెప్పడంతో డీఎంకే విమానాశ్రయంలో వేచి ఉండగా , అనుకోకుండా కొంతమంది గుర్తుతెలియని చైనీయులు బాధితుడిని కిడ్నాప్ చేసి మయన్మార్ చైనీస్ కంపెనీకి తీసుకెళ్లారు . స్కామ్మింగ్ జాబ్ చేయమని బలవంతం పెట్టారు.. దీంతో బాధితుడు వాళ్ళు చెప్పిన ఉద్యోగం చేయనంటే తనను నిర్బంధించి , కొట్టి మొదటి రోజు జైల్లో పెట్టి బయపెట్టారు. ఆఖరికి బాధితుడు ఏమి చేయలేని పరిస్థితిలో వారు చెప్పిన ఉద్యోగం చేశాడు. కొన్ని నెలలు నుండి బాధితుడు భారతదేశానికి వెళ్లాలని అడిగాడు . దేంతో వాళ్ళు 8000 యుఎస్ డి(8 లక్షలు) వరకు డబ్బు డిమాండ్ చేశారు, అంత డబ్బు ఇవ్వలేనని చెప్పడంతో అక్కడి నుండి సదరు బాధితున్నీ మరొక చైనీస్ కంపెనీకి బలవంతంగా పంపారు. , ఆ తర్వాత చెన్నై కి సంబంధించిన వ్యక్తి వచ్చి బాధితుడిని రక్షించి డబ్బులు అడిగారు. అతని వద్ద డబ్బులు లేవని , ఏమి చెల్లించలేను చెప్పాడు. చెన్నైకి సంబంధించిన వ్యక్తి బాధితుడుని ఇమిగ్రేషన్ అధికారులకు అప్పగించారు. అక్కడ అతన్ని ఒక్కరోజు జైల్లో ఉంచారు. అ తరువాత రోజు కోర్ట్ లో పెట్టి 1500 టీహెచ్ బి ఫైన్ కట్టించి అక్కడ 5 రోజులు మరో చోట ఉంచారు. మరుసటి రోజు బ్యా%శీ%కాక్ టక్ ఇమిగ్రేషన్ కార్యాలయానికి పంపించారు. బ్యా%శీ%కాక్ ఐడిసి సెంటర్ లో ఉంచారు అక్కడ నుండి ఇండియన్ అంబాసి కి ఫోన్ చేసి బాధితుని పూర్తి వివరాలు తెలియపరిచారు. మరుసటి రోజు ఇండియన్ అంబాసి వాళ్ళు బాధితుని వివరాలు పరిశీలించి అతన్ని ఇండియా నుండి టికెట్ బుక్ చేసుకోమని చెప్పారు , బాధితుడు వెంటనే ఆయన తండ్రి కి ఫోన్ చేసి టికెట్ చేయమని చెప్పగా తన నాన్న సీపీని కలిసి తెలియపరిచారు. దీంతో విశాఖ పోలీసుల సహకారంతో తిరుగు ప్రయాణం చేసి విశాఖ చేరుకున్నాడు. తనను క్లిష్ట పరిస్థితుల నుండి రక్షించి, తన కుటుంబ సభ్యులు చెంతకు చేర్చిన సిపి సంఖబ్రత కు కృతజ్ఞతలు తెలియయజేసాడు.

#### తప్పుడు ఏజెంట్లపై కొరడ తప్పదు..

విదేశాలలో ఉద్యోగాలు చేయాలనే ఉద్యోగార్థులు ఇమ్మిగ్రేషన్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉన్న రిక్రూట్మెంట్ ఏజెంట్లు/కన్సల్టెన్సీలను మాత్రమే సంప్రదించాలన్నారు. . %షుషు.వఎఅ- స్త్రతీథ్వ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ నందు యాక్టీవ్ గా , రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న రిక్రూట్మెంట్ ఏజెంట్లు/కన్సల్టెన్సీ ల లిస్ట్ ను పరిశీలించి, సంప్రదించగలరని విదేశీ ఉద్యోగార్థులు/వలస కార్మికులు నకిలీ రిక్రూట్మెంట్ ఏజెంట్లు/కన్సల్టెన్సీల వలలో పడి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్ పరిదిలో నకిలీ రిక్రూట్మెంట్ ఏజెంట్లు/కన్సల్టెన్సీల ద్వారా ఎవరైనా మోసపోతే, సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు ఇచ్చినా లేదా సిపి గారు ఇచ్చిన 7995095799 నెంబరుకు ఫిర్యాదు చేసినా తక్షణం విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎవరైనా సరే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి రిపోర్ట్ చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బులని తిరిగి తెచ్చుకోవచ్చు. ఇటువంటి సైబర్ క్రైమ్ ఫిర్యాదుకైనా 1930 కి కాల్ చేయండి.

## నేడు పాడేరు,జి.మాడుగులల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

పాడేరు, సెప్టెంబర్, 25, ప్రభాతవార్త

ఈ నెల 26 వ తేదీ గురువారం మధ్యాహ్నం 1:00 గంటల నుండి 2:00 గంటల వరకు 33 కేవి పాడేరు సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం మరమ్మతుల నిమ్మితం పాడేరు మరియు జి. మాడుగుల మండలాల సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలలో మాత్రమే విద్యుత్ ని నిలిపివేస్తున్నామని పాడేరు విద్యుత్ శాఖ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ ఎవియన్ఎం అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావున మండలం మొత్తం విద్యుత్ సరపరం నిలిపివేయనున్నామన్నారు. వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఈఈ అప్పారావు కోరారు.

## సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం



**కురుపాం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం మండలంలో గుజ్జువాయి పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వంద రోజుల పరిపాలనలో సంక్షేమం అభివృద్ధి దిశగా పరిపాలిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. అనంతరం గుజ్జువాయు గ్రామంలో ఏవో నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగినటువంటి పొలం పిలుస్తుంది కార్యక్రమానికి పాల్గొని రైతులకు కొన్ని సూచనలు ఇచ్చారు. అక్కడ రైతులకు సాగునీరు అందుతున్నటువంటి గుజ్జువాయి రిజర్వాయర్‌ను సందర్శించి కొనిన వేల ఎకరాలకు నీరు అందించే రిజర్వాయర్ నుంచి సాగునీరు వృదాగా పోవడంతో వాటి మరమ్మతులపై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ హెచ్.నాగేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపిడివో జి.రమేష్‌బాబు, వెటర్నరీ వైద్య అధికారి శైలజ, మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, మాజీ సర్పంచ్ సుబ్బలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే కురుపాం సిహెచ్‌సిలో జరిగిన కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఆసుపత్రి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ అందివ్వాలని వైద్య సేవలు అన్ని వేలలో అందివ్వాలని ఆమె కోరారు. కమిటీ సభ్యులుగా ఆకుల రమేష్, గౌరీ శంకర్, మీసాల బారతిలను ఎంపిక చేశారు.

## అవసరమైన చోట గ్రామాల్లో పక్కా రహదారులు



**పార్వతీపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
నియోజవర్గంఒని అన్ని గ్రామాల్లోనూ రహదారులు లేని చోట పక్కా రహదారుల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అన్నారు. బుధవారం పార్వతీపురం మండలం నర్సిపురం, కారాడవలస గ్రామాల్లో 60 లక్షల ఉపాధి నిధులతో సిసి రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజిపేట, సీతానగరం పార్వతీపురం మండలాల్లో అవసరమైన చోట్ల సిసి రోడ్ల నిర్మాణాలు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే దళవారీగా అన్ని గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో వాగ్దానాలు ప్రకారం ప్రభుత్వం అన్ని పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. 17 కోట్ల ఉపాధి నిధులతో స్మశానాల అభివృద్ధి రహదారుల నిర్మాణంతో పాటు మురుగు కాలువల నిర్మాణాలకు అన్ని గ్రామాల నుంచి తనకు ప్రతిపాదనలు అందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి ఎంపిటిసి స్థానిక నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామతీర్థ రఘుపుంగవ సుప్రభాతం
## ఆడియో సీడీ ఆవిష్కరణ రేపు



**నెల్లిమర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 27వ తేదీ ఉదయం 10.30 గంటలకు ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్, వర్ధమాన గాయకులు పవన్, నిత్య సంతోషిని తదితరులు గానం చేసి రూపకల్పన చేసిన శ్రీరామతీర్థ రఘుపుంగవ సుప్రభాతం ఆడియో సిడి ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని దేవస్థానం ఇ.ఓ వై.శ్రీనివాసరావు చెప్పారు.దేవస్థానంలోని తన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.సింగపూర్‌కు చెందిన పొగరు రామచంద్రరావు, మంజుల దంపతులు ఈ ఆడియో సిడి తయారీ ఖర్చును భరించారని ఆయన తెలిపారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఎ లోకం నాగమాధవి, విశాఖకు చెందిన వ్యాపార వేత్త నాటేరి కాళిదాసుల చేతుల మీదుగా ఆడియో సిడి ఆవిష్కరణ జరుగుతుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమానికి సినీసంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ కూడా హాజరు కానున్నారని శ్రీనివాసరావుతెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కి విశేష స్పందన



**కొత్తవలస, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
మండలంలోని జన విజ్ఞాన వేదిక విజయనగరం వారి ఆధ్వర్యంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్స్ సభ్యులు సహకారంతో 520 మంది విద్యార్థులు పరీక్షకి హాజరైనట్లు జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ ఎల.సత్యారావు తెలిపారు. కొత్తవలస జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం సి.హెచ్ ఈశ్వరరావు, వియ్యంపేట డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, గురుకులం స్కూల్ ప్రిన్సిపాల్ టి.జయశ్రీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్స్ విడుదల చేస్తూ, పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఓపి జిందాల్ స్కూల్, అమరావతి స్కూల్, కస్తూరిబాస్కూల్, సూర్యదయ డెఫెన్స్ కాన్సెప్ట్ స్కూల్, తదితర పాఠశాలల స్థాయిలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పిల్లలకి సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథం, అవగాహన, మూఢనమ్మకాలు, శాస్త్రీయ ఆలోచన, ఆచరణ పెంపొందించడమే పరీక్షలు ఉద్దేశ్యమని సత్యారావు తెలిపారు.

## విద్యార్థుల్లో మంచిని పెంపొందించాలి




**రామభద్రపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
స్థానిక జిల్లాపరిషత్ పాఠశాల రామభద్ర పురంలో చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహిం చిన సందర్భంలో విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కె.మోహనరావు విద్యా ర్థులలో హితువాత దృక్పదం పెంపొందించాలని తెలిపారు. జన విజ్ఞాన వేదిక మంలలశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పరీక్ష ప్రారంభ సభకు మండల విద్యాశాఖాధికారి ఎ.తిరుమల ప్రసాద్, ఇన్‌చార్జి ప్రదానోపాధ్యాయులు ఎం.నాగభూషణరావు, ఉపాధ్యాయ కార్యదర్శి ఎం.మురళీధరరావు, తదితరులు పాల్గొన్నారు చెకుముకి టెస్ట్ మండల శాఖ కన్వీనర్ ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ 300 మందికి పైగా విద్యార్థులు పాఠశాల స్థాయిలో రాయటానికి ముందుకు వచ్చారని తెలియజేశారు. తరువాత మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారు పోటీలకు హాజరవుతారని తెలిపారు.

## మిర్తివలస, తుమరాడలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**బలిజిపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
గ్రామంలో మొదటి రైతుల పొలాలను పరిశీలించడం జరుగుతుందని అనంతరం సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పొలాలను పరిశీలించిన అనంతరం పాము పొడ తెగులు, నుంచి దోమలను పరిశీలించడం జరిగింది. రైతులు మూడవ దశ ఎరువులుగా పోటాస్ ఒక ఎకరానికి 20-30 కేజీ తప్పనిసరిగా వేయాలని దీని కాలం గింజ బరువు పెరిగి నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. పీడ తెగులు, దోమ ఉధృతి ఎక్కువగా ఉన్న పక్షంలో దానికి నిర్మూలనుగా హెక్సకోన జోల్ 400 ఎంఎల్ ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.బాస్కరరావు, మరడ రాజు, మిర్తివలస, తుమరాడ రైతులు పాల్గొన్నారు.

## పవన్‌కి సంఘీభావంగా కూటమి నేతల నిరసన



**సాలూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
భక్తులు ఎమనోభావాలు దెబ్బతీసే ప్రయత్నం గత వైసిపి ప్రభుత్వంలో తిరుపతి లడ్డూ కల్తీ ఘటనకు నిరసనగా జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన, టిడిపి, బిజెపి నాయకలు నిరసనలు చేపట్టారు. అందులో భాగంగా బుధవారం ఉదయం పట్టణంలో వెలసి ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద తిరుమల శ్రీవారి ప్రసాదం అపవిత్రం జరిగిందని జనసేన పార్టీ ఇన్‌చార్జి గేదెల రిషివర్ధన్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు పూజలు నిర్వహించి శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విధానాలవల్ల తిరుమల క్షేత్రానికి భక్తుల హిందూ దర్మానికి చాలా అన్యాయం జరిగిందన్నారు. అలాగే శ్రీవారి లడ్డూ మిగిలిన నైవేద్యాలు ప్రసాదాలలో కల్తీ నెయ్యిని వాడటం చాలా దారుణమన్నారు. దోషులకు శిక్ష పడే విధంగా కఠినంగా శిక్షించాలని సనాతన దర్మాన్ని కాపాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవతో సనాతన ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. టిడిపి టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, ఆముదాల పరమేష్, గుళ్ళా వేణు, జనసేన శివకృష్ణ, నవీన్, జగదీస్, తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ జాతీయ సదస్సుకు దుర్గా ప్రసాద్
### - సాధన యువజన సంఘానికి ఆరుదైన గుర్తింపు



**నెల్లిమర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :**
రక్తదాన శిబిరాల నిర్వహణ, రక్తదానంపై యువకుల్లో అవగాహన కల్పించడం, రక్తదానం చేయడం తదితర సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్న నగర పంచాయితీలోని జరజాపుపేటకు చెందిన సాధన యువజన సంఘానికి అరుదైన గుర్తింపు లభించింది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో అక్టోబరు 1వ తేదీన జరుగనున్న పాన్ ఇండియా ఎన్‌జిఒ కాంక్లేవ్ సదస్సులో పాల్గొనేందుకు మన రాష్ట్రం నుంచి సాధన యువజన సంఘాన్ని ఎంపిక చేశారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ సదస్సులో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నతాధికారులు రాష్ట్రం నుంచి రెండు సంఘాలకు మాత్రమే అర్హత కల్పించగా అందులో సాధనయువజన సంఘం ఒకటి కావడం విశేషం. ఇందుకు సంబంధించి రాష్ట్ర బ్లడ్ సెల్ (ఎన్‌హెచ్ఎం) ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వై.కామేశ్వర ప్రసాద్ నుంచి సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్‌కు అందింది. ఈ సదస్సుకు సాధన యువజన సంఘం ప్రతినిధిగా పోలుబోతు దుర్గాప్రసాద్ హాజరు కానున్నాడు. జాతీయ సదస్సుకు ఎంపికయిన సందర్భంగా సాధన యువజన సంఘం ప్రతినిధులను గ్రామపెద్దలు అభినందించారు.

## మాజీ ఫారెస్టు అధికారికి జైలు, జరిమానా..

**చీపురుపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
జిల్లాలో జిల్లా ఫారెస్టు అధికారిగా పని చేసి రిటైరైన జిల్లా ఫారెస్టు అధికారి బలివాడ ధనుంజయరావుకు ఒక ఏడాది జైలు శిక్ష పది లక్షల రూపాయల జరీమాన విధిస్తూ చీపురుపల్లి జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. బుధవారం హైకోర్టు న్యాయవ్యాది,ఫిర్యాదుదారుడు, మజ్జి సూరిబాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మాజీ ఫారెస్టు అధికారి ధనుంజయరావు గతంలో మజ్జి సూరిబాబు అనే ఫిర్యాదు దారుని వద్ద రెండు దఫాలుగా పది లక్షలు పది లక్షలు చొప్పున మొత్తం 20 లక్షలు రూపాయలను అప్పుగా వాడారు. అప్పులు తిరిగే చెల్లించే క్రమంలో ధనంజయరావు పది లక్షలకు నేరుగా, పది లక్షల నేరుగా రెండు చెక్కులను విశాఖపట్నం స్టేటబ్యాంకు బ్రాంచ్ నందు చెల్లించే విధంగా సూరిబాబుకి అందజేశారు. అయితే ఆ రెండు చెక్కులు చెల్లుబాటు కాకుండా బౌన్స్ కావడంతో ఫిర్యాదు దారుడైన సూరిబాబు చీపురుపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు కోర్టు వాదోపవాదులు విని పిర్యాదు దారులకు న్యాయం జరిగే విధంగా మాజీ ఫారెస్టు అధికారికి ఒక ఏడాది జైలు, పది లక్షల రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. కోర్టు తీర్పు మేరకు సకాలంలో డబ్బులు చెల్లించని పక్షంలో మరో మూడు నెలలు జైలు శిక్ష ఫారెస్టు అధికారి అనుభవించాల్సి ఉంటుందన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**లక్కవరపుకోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
మండలంలోని రంగారాయపురం గ్రామంలో రామాలయం వద్ద గ్రామ యువత ఆధ్వర్యంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మద్యాహ్నం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. అలాగే మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, ఎంపిటిసి భర్త కె.జగన్నదొర, సర్పంచ్ కె.రామలక్ష్మి, ఎంపిడివో రూపేష్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం వినాక నిమజ్జనం మేళ తాళాలతో ఊరేగింపుగా నిర్వహించగా మహిళలు యువత పిల్లలు భక్తి పారవస్యంతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువతకు పలు సూచనలు చేశారు. స్నేహభావంతో జాగ్రత్తగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని ఎటువంటి గొడవలకు ప్రమాదాలకు తావు ఇవ్వకూడదన్నారు.

## పేదల అభ్యున్నతే కూటమి సర్కార్ ధ్యేయం



**గరివిడి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
పేదల అభ్యున్నతే కూటమి సర్కార్ ధ్యేయమని సీనియర్ దేశం నాయకులు, మాజీ ఎంపిపి పైల బలరాం అన్నారు. మండలంలోని కాపుశంభాంలో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో బలరాం మాట్లాడుతూ వందరోజుల్లో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. గాడి తప్పిన రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ, ఆగిపోయిన పోలవరం, అమరావతి రాజదానిని, పున: ప్రారంభించారన్నారు. మంచి ప్రభుత్వంకి సంబందించిన స్టిక్కర్లను అతికించిన దేశీయులు ప్రభుత్వ కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కాగా కొండపాలెం మేజర్ పంచాయతీ పరిధిలో గల బద్రిప్రసాద్ కాలనీ, పాత గరివిడి ప్రాంతాల్లో స్థానిక దేశం నాయకులు శీరపు కూర్మారావు, తూట శ్రీను పాల్గొన్నారు.

## వరద బాధితులకు గ్లోబల్ స్కూల్ సహాయం



**గుర్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
మండలంలోని గుజ్జింగివలస గ్రామంలో ఉన్న గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ రెడ్డి మురళీధర్‌రావు తమ పాఠశాల తరపున విజయవాడ వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధికి బుధవారం రూ.22,500లు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూంపలో ఏపిపిఎస్‌యు ఎంఎ విజయనగరం యూనియన్ ద్వారా అందజేశారు. మొన్న కురిసిన వర్షాలకు విజయవాడ అతలాకుతమై పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక గ్లోబల్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది, యాజమాన్యం కలిసి తమ వంతుగా సేకరించిన విరాళాలలను సిఎం సహాయనిధికి చెక్‌రూపంలో యూనియన్‌కి అందజేయడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు.

## రైతులు ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచాలి



**పాచిపెంట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
ప్రభుత్వం వ్యవసాయశాఖ తరపున నాణ్యమైన విత్తనాన్ని అందిస్తుందని ఆ విత్తనంతో మూడు సంవత్సరాలు పాటు నాణ్యమైన దిగుబడులు వస్తాయని రైతులు తమ సొంత విత్తనాలను కూడా పరిశీలించి ఏది ఆ ప్రాంతానికి అనువుగా ఉంటుందో ఆ విత్తనాన్ని నాటుకుంటే చీడపీడలు ఉధృతి తగ్గి అధిక దిగుబడులు వస్తాయని సహయ వ్యవసాయ సంచాలకులు కె.మధుసూధనరావు అన్నారు. మండలంలో బుధవారం పింద్రంగివలస గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ పత్తి పంట ఎరుపెక్కడానికి అనేక కారణాలు ఉంటాయని నీటి నిల్వ రసం పీల్చే పురుగుల ఉధృతి నీటి ఎద్దడి సూక్ష్మపోషక లోపాలు ఇలా ఎన్నో కారణాలు ఉంటాయని కాబట్టి రైతులు గ్రామ వ్యవసాయ సహయకులు సలహాలను తీసుకోవాలని సూచించారు. అలాగే అధిక దిగుబడులు సాధిస్తూనే ఖర్చులు కూడా తగ్గించుకోవాలని తెలిపారు. పంట ఎదిగిన తరువాత బస్తాల యూరియా కనాన నానో యూరియా నానో డిఎపి వాడుకుంటే ఎరువులపై ఖర్చు తగ్గుతుంని అలాగే ప్రకృతి సేద్య కషాయాలను ఉపయోగించి పురుగుల మందులపై రసాయన ఎరువులు ఖర్చులు తగ్గించుకోవాలని విచక్షణ రహితంగా రసాయనాలు వాడటం వల్ల భూసారం తగ్గి వానపాములు కూడా అందరించపోతున్నాయని కాబట్టి రైతులు ఏక పంట విధానాన్ని వదిలి బహుల పంటల విధానానిన అంతర పంటల విధానాన్ని పంట మార్పిడిని అందిచంఆలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అఇకారి కె.తిరుపతిరావు, గ్రామ వ్యవసాయ సహయకులు పవిత్ర, ప్రకృతి సేద్య సిబ్బంది కరి శ్రీను, సురేష్, రైతులు పాల్గొన్నారు.

## గద్దెకు అభినందనలు తెలిపిన జనసేన ఇన్‌ఛార్జి



**చీపురుపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెలే గద్దెబాబూరావుని చీపురుపల్లి జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలి పారు. చీపురుపల్లి జనసేన పార్టీ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, గుర్ల జనసేన మండల పార్టీ అధ్యక్షుడు యడ్ల సంతోష్, జనసేన శంకర్, ఎస్.తవిటి నాయుడు, సత్యనారాయణ తదితరులు పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో సత్కరించి సన్మానించారు. అనంతరం విసినిగిరి మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌గా పని చేసిన అనుభవం కలిగిన వ్యక్తికి ఇలాంటి గౌరవం దక్కడం మా అందరికి ఆనందదాయకమని కొనియాడారు. గద్దేబాబూరావు సేవలను చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో వినియోగించుకుంటామని తెలియజేశారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్థానిక సాంఘిక సంక్షేమశాఖ కళాశాల బాలికల హాస్టల్ విద్యార్థులను ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి బుధవారం పరామర్శించారు. గత రెండు రోజుల క్రితం మెనులో భాగంగా హాస్టల్‌లో విద్యార్థులు చికెన్ కూర తిన్నారు. ఆ రోజు రాత్రి నుంచి హాస్టల్ ఉన్న డిగ్రీ చదువుతున్న సోముల స్రవంతి, ఇంటర్ చదువుతున్న పొట్టు దురమ్మలకు వాంతులు విరేచనాలు అయ్యాయి. దీంతో హాస్టల్ సిబ్బంది వెంటనే వారిద్దరిని స్థానిక ప్రభుత్వం ఆసుపత్రిఓ చేర్పించారు. అయితే మెరుగైన వైద్యం కోసం దుర్గమ్మను విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించారు. ఇక మంగళవారం సాయంత్రం హాస్టల్ ఉంటున్న మరో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారికి కూడా వాంతులు, విరేచనాలు అవడంతో ముగ్గురుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక మిగిలిన నలుగురు విద్యార్థుల పరిస్థితి మెరుగ్గా ఉండటంతో ఇక్కడే చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి విద్యార్థులను పరామర్శించి అస్వస్థతకు గురైన విద్యార్థులకు సరైన చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని, లేకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల డిటిపి అధ్యక్షుడు సి.ఎస్.నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జనసేన వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం



**పార్వతీపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
నియోజకవర్గానికి సంబందించి జనసేన పార్టీ కార్యక్రమాలను నిర్వహించేందుకుగాను వర్కింగ్ ప్రెసిడెంట్‌లను నియమించినట్లు నియోజకవర్గ జనసేన పార్టీ పివోపి ఆదాడ మోహనరావు తెఇపారు. బుధవారం తన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనసేనపార్టీ జన సైనికులతో, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కార్యక్రమాలు నిర్వహించేందుకు గాను అవసరం మేరకు, పాలనాపరమైన సౌలభ్యం కోసం వర్కింగ్ ప్రెసిడెంట్‌లను నియమించామన్నారు. దీనిలో భాగంగా పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిన్నింటి జయకృష్ణ నియోజకవర్కింగ్ ప్రెసిడెంట్‌గా రెడ్డి కరణకుమార్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అన్నాబత్తుల గాయత్రిని బలిజిపేట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అప్పలనాయుడును నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన వారికి అభినందనలు తెలిపారు.

## డాక్టర్ కడలికి జీవిత సాఫల్య పురస్కారం




**నెల్లిమర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో గల ప్రముఖ సాహితీ సాంస్కృతిక కళా సంస్థ ఆదర్శ కళానిలయం ప్రతినిధులు నెల్లిమర్ల నగర పంచాయితీ జరజాపుపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, సాహితీ వేత్త, చిత్ర కారుడు డాక్టర్ కడలి ప్రకాశరావు మాస్టారుకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంటు అవార్డు ప్రధానం చేశారు. ఆదర్శ కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చేరాల ప్రకాష్ ఆధ్వరంయలో తెలంగాణ సారస్వత్ కార్యాలయ ప్రాంగణంలో దేవులపల్లి రామానుజరావు స్మారక కళామందిర్‌లో మాస్టారును దుశ్శా లువతో ఘనంగా సత్కరించారు. అలాగే ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందజేశారు.లైఫ్ టైమ్ అచీవ్‌మెంటు అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐపిఎస్ అధికారి రామ్‌రెడ్డి భూక్యముఖ్య అతిధిగా హాజరు కాగా మూవీ ఆర్టిస్టులు రాజేంద్రకుమార్,గణేష్ రెడ్డి,జబర్ధస్ టివి కళాకారుడు భిక్షు నాయక్, అప్పారావు, వినోద్, నవీన్, ఫోక్ సింగర్ ఉష, అభినవ్ సర్దార్ దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నట్లు ప్రకాశరావు మాస్టారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశరావు మాస్టారు రచించిన వంద కవితల కడలి కవితా ప్రసూనాలు కవితా సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించారు. మాస్టారుకు అవార్డు రావడం పట్ల పలువురు సాహితీవేత్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ను అభినందించారు.

## తుమ్మికాపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గజపతినగరం,సెప్టెంబరు 25 ప్రభాతవార్త :**
మండలంలోని తుమ్మకాపల్లి రైతు సేవా కేంద్రంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి సిహెచ్.ధనలక్ష్మి ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎడిఎ మహారాజన్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల ద్వారా రైతులకు అందుతున్న పథకాలు గురించి వివరించారు ఖరీఫ్ లో అధిక దిగుబడులు సాధించే మార్గాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక, ఆత్మ,మార్కెటింగ్, ఎపిసిఎన్ఎఫ్ విభాగాల అధికారులతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్.ప్రమీల, గ్రామ పెద్దలు గుంట్రోతు గోవింద, మండల సూర్యనారాయణ,కోరాడ రమణ, విసినిగిరి అప్పలనాయుడు, గుంట్రోతు తవిటినాయుడు, రైతులు పాల్గొన్నారు.

## మత్తు పదార్ధాలపై పోలీసులు అవగాహన



**బాడంగి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
స్థానిక బాడంగి జడ్పీపాఠశాలలో బుధవారం బొబ్బిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.నారాయణరావు స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ జె.తారకేశ్వరరావు విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలు వాటికి బానిసలుగా కాకుండా ఎలా ఉండాలి, రోడ్లు భద్రతా చర్యలు సైబర్‌నేరాలకు గురికాకుండా ఎలా దూరంగా ఉండాలని అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ టూరిజం బోర్డు మెంబర్‌గా సుధారాజు



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజుకు ఏపీ టూరిజం బోర్డులో ఆరుదైన పదవి దక్కింది. ఏపీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ బోర్డు మెంబంగా సుధారాజును నియ మించారు. నామినేటెడ్ పదవులలో ఏపీ టూరిజం బోర్డు మెంబర్‌గా నాకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అఆగే పదవికి తగు న్యాయం చేస్తానని సుధారాజు తెలిపారు. టూరిజం బోర్డు మెంబర్‌గా సుధారాజుకు పదవి రావడం పట్ల ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## భార్యను హత్య చేసిన వ్యక్తి సరెండర్



**సాలూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
సాలూరు మండలంలోని కరాస వలస గ్రామంలో ఈ నెల 20వ తేదీన ఒక మహిళ హత్యకు గురైందని రూరల్ సిఐ రామకృష్ణ స్థానిక విలేకర్లకు తెఇపారు. బుధవారం ఆన తెలియజేసని వివరాల ప్రకారం కరాసవల గ్రామానికి చెందిన బి.శ్రీను 15ఏళ్ల కిందట కరాసమ్మను వివాహం చేసుకుని ఇద్దరు పిల్లతో ఆ గ్రామంలో ఉంటున్నాడన్నారు. అలాగే కొన్నేళ్ళ క్రితం రాము అనే మహిళను శ్రీను రెండో వివాహం చేసుకుడని ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. కొద్దిరోజుల క్రితం రెండో భార్య రాము కరాసవలస వచ్చి తన భర్తతో కాపురం ఉంటుందని తెలిసి మొదటి బార్య అక్కడికి వెళ్ళ వద్దని భర్తతో గొడవ పడిందన్నారు. దీంతో ఈ నెల 20వ తేదీ శ్రీను తన భార్య కరాసమ్మ గోంతుకు చీరచుట్టి హత్య చేసి పరారయ్యాడని తెలిపారు. మంగళవారం రూరల్ పోలీస్టేషన్ వచ్చి లొంగిపోయాడని అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని సిఐ తెలిపారు.

## డీజీపురం పాఠశాలలో చెకుముఖి ప్రతిభ పరీక్ష

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



మండలంలోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చెకుముకి ప్రతిభా పరీక్షను జన విజ్ఞాన వేదిక నిర్వహించారు. ఈ పరీక్షలో 8,9, 10 తరగతులకు చెందిన 86 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పరీక్షలో తార్కిక జ్ఞానంనకు సంబంధించి గణితము, శాస్త్ర విజ్ఞానంలోని 40 ప్రశ్నలుంటాయి. ఇది నాలుగు అంచెల విధానంలో పాఠశాలస్థాయి, మండలస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతిస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు తరగతి వారీగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేస్తారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు గొంటి మురళీధర్, జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం కోత చైతన్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సమాజంలో మూఢ నమ్మకాలను పారద్రోలడానికి అనేక జాగృతి కార్యక్రమాలు నిత్యం చేపడుతుందని తార్కిక ఆలోచన అనేది మనిషి ఎదుగుదలకు మూలమని ఈ చెకుముకి ప్రతిభా పరీక్షలో తార్కిక ఆలోచన పెంపొందించే ప్రశ్నలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి మరియు భాస్కరరావు, లక్ష్మీకాంతం, తిరుపతి రావు, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, చిన్నారావు, రాము, రవికుమార్, మురళీధరరాజు, విజయలక్ష్మి, మార్కండేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## చెకుముఖి ప్రతిభ పరీక్షకు 930 మంది విద్యార్థులు హాజరు



వీరఘట్టం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన చెకుముకి సంబరాల ప్రతిభా పరీక్షకు 930 మంది విద్యార్థులు హాజరైనట్లు జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్లు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు బిఎం గౌరీశ్వరరావు, సూరి సతీష్‌లు విలేకర్లకు తెలిపారు. వీరఘట్టం మండలంలో 17 ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుంచి 8, 9 10 తరగతులు చదువుతున్న 930 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. వీరిలో ఒక్కొక్క తరగతి నుంచి ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులు అక్టోబర్ 1న జరిగే మండలస్థాయి పరీక్షకు ఆయా పాఠశాలల తరపున హాజరవుతారని వారు తెలిపారు. అలాగే అక్టోబర్ 27వ తేదీన జిల్లాస్థాయిలోనూ, నవంబర్ 9, 10 తేదీల్లో రాష్ట్రస్థాయిలోనూ, నవంబర్ 9, 10 తేదీల్లో రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ పరీక్షలు జరుగుతున్నట్లు వారు వెల్లడించారు.

## వరి పంటలకు సస్యరక్షణ చర్యలు అవసరం

ఆమదాలవలస, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :



వరి పంటలకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం సైలాడ గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఖరీఫ్ 2024 సీజన్‌కు సంబంధించి ఈక్రాప్ నమోదు చేసిన రైతులు తక్షణమే ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి పథకాలు, రాయితీలు రావాలన్నా ఈక్రాప్ తప్పనిసరి అని తెలిపారు. వరి పంటలో ఆకుముడత, తెల్ల దోమ తెగుళ్ల ఉన్నాయని వాటి నివారణకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆకు ముడత నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ ఎకరానికి 400 గ్రాములు, తెల్లదోమ నివారణకు బ్రూఫ్రో ఫిజన్ 320 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు,రైతులు పాల్గొన్నారు.

## గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు నివాళులు



రాజాం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు 4వ వర్ధంతి సందర్భంగా స్థానిక లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ ఆవరణలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజాం రెడ్‌క్రాస్ సొసైటీ బ్రాంచ్ చైర్మన్ కొత్త సాయిప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ బాల సుబ్రహ్మణ్యం ఆఖరి క్షణాల్లో కూడా ఆయన పాట పాడి అనేక మందికి స్ఫూర్తి నింపిన ప్రదాత అని కొనియాడారు. స్నేహం చేసే ముందు ఆలోచించాలి తప్ప చేసిన తర్వాత చివరి వరకు స్నేహం కొనసాగించాలని ఆయన చెప్పిన మాటలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల సంగీత నిర్వాకులు మంతపూడి ప్రసాద్, మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, కార్యదర్శులు బీవీ అచ్యుత్‌కుమార్, నీలకంఠేశ్వర యాదవ్, చైతన్యకుమార్, రోటరీక్లబ్ కార్యదర్శి గట్టి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ సీజ్

ఆమదాలవలస, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



మండలంలోని ఇసుకాసురులు రాత్రి సమయంలో రెచ్చి పోతున్నారు. పగలు ట్రాక్టర్ల మీద డంపింగ్ చేసుకుని రాత్రి సమయంలో ఇసుక లారీలకు ఎత్తి ఇతర జిల్లాలకు పంపిస్తున్నారు. ఇటీవల మండలంలో నదీ పరివాహక ప్రాంతాల్లో ఎక్కడ చూసినా అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు, లారీలు పట్టుబడుతున్నాయి. అందులో భాగంగా దూసిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పోలీసులు బుధవారం పట్టుకున్నారు. పట్టుకున్న ఇసుక లారీని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు.

## జాడుపూడిలో గాన గంధర్వునికి స్వర నివాళి

కంచిలి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం నాల్గవ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మరియు సోంపేట నాలుగు మండలాల కళాకారులు బాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం బాలు పాడిన కొన్ని చిత్ర గీతాలు కళాకారులు పాడారు. ఈ సందర్భంగా స్వర్గీయ బాలు ప్రస్థానం గురించి కొనియాడారు. కార్యక్రమంలో కళాభారతి కళాకారుల సంక్షేమ సంఘ సభాధ్యక్షుడు, పిలక సోమేష్, దేవేంద్రనాథ్ పండా, సర్పంచ్ ప్రతినిధి పలికల జయరాం, పిలక చిన్నబాబు, నర్తు కృష్ణారావు, మద్దిల హేమసుందర్, దుద్ది తులసి, యంకె.రావు, ప్రసాద్, నిరంజన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఏడాదిలో 490 కిలోల గంజాయి సీజ్



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త :

జిల్లాలో ఇప్పటి వరకు ఈ ఏడాది మొత్తానికి 23 ఎన్డిపిఎస్ కేసులు నమోదు చేసి 70 మంది నిందితులను అరెస్ట్ చేసి, 490 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు ఎస్పి కె.వి.మహేశ్వర రెడ్డి చెప్పారు. ఆయన బుధవారం కాశిబుగ్గ పోలీసు స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఇచ్ఛాపురం రూరల్ పోలీసు స్టేషన్‌కి సంబంధించిన గంజాయి కేసు వివరాలు వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ వేరే రాష్ట్రాలకు గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న వారిపై చేసిన దాడుల్లో రెండు కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.. రెండు కేసుల్లో ముగ్గురు నిందితులు అరెస్టు, సుమారు 84 కిలోలు గంజాయి, రెండు ఫోన్లు, ఒక బైకు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇచ్ఛాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ నుండి సూరత్ రాష్ట్రం కు 82కిలో ల 200 గ్రాములు గంజాయిని అక్రమంగా తరలిస్తు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై నమోదు చేసిన కేసు, కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో హైదరాబాద్ పట్టణానికి 1.33 గ్రాములు గంజాయిని పలాస మీదుగా అక్రమంగా తరలిస్తుండగా మొగలిపాడు ఫ్లై ఓవర్ జంక్షన్ వద్ద పట్టుబడిన వ్యక్తి పై నమోదు చేసిన కేసుల పూర్తి పూర్వపరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత 20 రోజుల్లో శ్రీకాకుళం జిల్లాలో గంజాయితో పట్టుబడ్డ వ్యక్తులపై 12 కేసులు నమోదు చేశామని ఇందులో 31 మంది నిందితులు అరెస్ట్ చేసి, సుమారు 230 కేజీల గంజాయి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి కేసులలో పట్టుబడిన ముద్దాయిలు నేర ప్రవృత్తి మానుకొని సత్ప్రవర్తనతో నడుచుకుంటే అట్టివారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర డిజిపి, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రత్యేక ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపారు. సరిహద్దు రాష్ట్ర జిల్లా అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహించి గంజాయి మూలాలపై దాడులు నిర్వహించి పూర్తిస్థాయిలో అరికడతామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, సిఐలు డి.మోహన్, ఎం.చిన్నాం నాయుడు, ఎస్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

## ఐటీ మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికిన ఎంపీ కలిశెట్టి

రణస్థలం, సెప్టెంబరు 25ప్రభాతవార్త :



విశాఖపట్నం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర విద్యా, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌ను బుధవారం విశాఖపట్నం ఎయిర్ పోర్టులో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు భగవద్గీత గ్రంథం అందజేసి స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన 20 కార్పో రేషన్ పదవుల జాబితాలో సామాన్య కార్యకర్తలకు, పార్టీకి విశేష సేవలందించిన 99మందికి చోటు కల్పించడంలో కీలకపాత్ర పోషించిన లోకేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### బమ్మిడి 'పొలం పిలుస్తోంది'

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వర్ణలత



కొత్తూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

మండలంలోని బమ్మిడి గ్రామంలో కొత్తూరు మండల వ్యవసాయాధికారిణి స్వర్ణలత ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి స్వర్ణలత పొలం పిలుస్తోంది కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు. వ్యవసాయ క్షేత్రంలోని వరుస క్రమ పద్ధతి నాట్లు, పక్షి స్థావరాలు, జిగురు పూసిన పసుపు అట్టలు, లింగాకర్షక బుట్టలతో పాటు అన్ని రకాల రాజీ లేని సూత్రాలను ఉత్తమ రైతు పొలంలో ఆమె ఇతర రైతులక డెమో రూపంలో చూపించారు. ప్రతి ఒక్క రైతు కూడా ఉత్తమ రైతు మాదిరిగానే ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆమె రైతులందరికీ సూచనలు అందించారు. కార్యక్రమంలో కొత్తూరు మండల వ్యవసాయాధికారిణి స్వర్ణలత, స్థానిక సర్పంచ్ ప్రతినిధి వి.అరుణకుమారి, వి.సూర్యనారాయణ, రైతులు, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## తమ్మినేనికి అభినందనలు తెలియజేసిన సరుబుజ్జిలి మండల కేడర్

ఆమదాలవలస, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



పార్లమెంటరీ పార్టీ నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను సరుబుజ్జిలి మండల వైఎస్సార్ పార్టీ కేడర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మాజీ స్పీకర్ తమ్మినేనికి దుశ్శాలువతో సత్కరించి శుభాభినంద నలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఏ ఎంపీపీ కేవిజి సత్యనారాయణ, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ శివానందబాబు, మాజీ పీఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో తాగునీరు పునరుద్ధరణ



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి మేజర్‌పంచాయతీ పరిధి లోని వెంకటాపురం గ్రామంలో బుధవారం తాగు నీరు పునరుద్ధరణ చేశారు. ఈ గ్రామానికి ఇంటిం టికి కొళాయిల ద్వారా మంచినీరు అందిస్తున్న పైపులైన్ పాడవ్వడంతో గ్రామస్తులు సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు దృష్టిలో పెట్టారు. దీనిపై స్పందించిన సర్పంచ్ సిబ్బందిని తీసుకు వెళ్లి దగ్గరుండి పైప్‌లైన్‌కు మరమ్మతులు జరిపి తాగునీరు పునరుద్ధరణ చేశారు. గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్పీ బాలుకు నృత్య అర్చన



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

దివంగత గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 4వ వర్ధంతి సందర్భంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ నృత్య అర్చనతో ఘన నివాళులు అర్పించారు. డాన్స్ మాస్టర్ శృతి పట్నాయక్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చిన్నా గురుస్వామి పర్యవేక్షణలో నీలాపు శైలు, పూజశ్రీ, కొరివి లక్ష్మి, గాన కళాకారులు అనపాన మణికుమారి, బచ్చు గుణవతి, నిత్యానంద బాడిత్యలు నివాళులు అర్పించారు.

## అందరి సహాయంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుందాం



### - మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :

1 నుంచి 3వ తేదీ వరకు జరగనున్న కోటబొమ్మాళి శ్రీకొత్తమ్మ తల్లి ఉత్సవాలను అందరి సహకారంతో ఎంతో ఘనంగా రాష్ట్ర ఉత్సవాలుగా నిర్వహించుకుందామని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం సాయంత్రం ఉత్సవాలు ఏర్పాటులను పరిశీలించి అనంతరం గ్రామ పెద్దలు, అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరోడ్డుపై వ్యాపారం చేసే షాపుల వారికి నిర్దేశించిన స్థలంలో వ్యాపారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్తకులు ఇష్టారాజ్యంగా చెత్తాచెదారం రోడ్డుపై వేస్తే చర్యలు తీసుకోవాలని పంచాయతీ ఈఓకు మంత్రి ఆదేశించారు. యాత్రికులు సౌకర్యార్థం బయో మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటుచేయాలని అలాగే ఎక్కడికక్కడే వాటర్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని బారికేడ్లు అవసరమైన చోట ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.అనంతరం రెవెన్యూ పంచాయతీ అధికారులతో మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో అక్రమంగా ఉన్న నిర్మాణాలు, ఎటువంటి అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలపై దృష్టి సారించి అటువంటి జాబితాలను తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజారపు హరివరప్రసాద్, దేశం నేతలు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, కల్లి నాగయ్యారెడ్డి, కల్లి లక్ష్మణరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

జలుమూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



శ్రీవారి లడ్డూ ప్రసాదం అపవిత్రంఅయిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11 రోజుల పాటు ప్రాయశ్చిత దీక్ష చేపట్టిన సందర్భంగా ఆయనకు మద్దతుగా పోలాకి మండలం, పంచాయతీ గంటపేట గ్రామంలో కొలువైన వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బలగ ప్రవీణ్‌కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తిరుమల వెంకటేశ్వరస్వామి ప్రసాదం లడ్డులో జంతువుల కొవ్వుతో తయారయ్యే నెయ్యిను కలపడం బాధాకరమని నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బలగ ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

## వాల్తేరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



సంతకవిటి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :


మండలంలోని వాల్తేరు గ్రామంలో బుధ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వరిలో వచ్చే తెగులు గురించి చెప్పడం జరిగింది. వారికి ఏం చేస్తే అధిక దిగుబడి వసుందో, ఎరువులు గురించి వివరించడం జరిగింది. పంటకు తెగులు రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27న రాజాం ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా

రాజాం,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి శిక్షణ వారి ఉపాధి కల్పనలో భాగంగా రాజాం ప్రభుత్వ ఐటిఐలో 27న మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ బండారు భాస్కరరావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్ గోవిందరావు తెలిపారు. ఈ జాబ్ మేళాలో హెటిరో డ్రగ్స్ ఇన్నోవా సోర్స్, భారత్ ఫైనాన్స్ ఇంక్లుసస్ లిమిటెడ్ తదితర బహుళ జాతి కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటాయి. ఈ జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు 18 నుంచి 30 సంవత్సరాల లోపు వయస్సు కలిగి పదవ తరగతి, ఇంటర్మీడియెట్, ఐటిఐ ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత పొంది ఉండాలని తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని తమ బయోడేటాతో పాటు రిఫరెన్స్ నెంబర్, ఆధార్ కార్డు, ఒరిజినల్ సర్టిఫికేట్స్ ఒక జత జిరాక్స్ కాపీలు, ఫోటోలతో ఉదయం 9 గంటలకు స్థానిక ఐటిఐలో జరుగు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 7286042743 టోల్‌ఫ్రీ నెంబర్ 9988853335 సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## మత్స్యకారుల ఉపాధిపై ప్రత్యేక దృష్టి

### - మూలపేట పోర్టు, భోగాపురం ఎయిర్ పోర్టులతో ఉపాధి
### - దీపావళికి గ్యాస్ పథకం అమలు
### - సంయుక్తంగా ప్రశ్రీనకటించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు



శ్రీకాకుళం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

జిల్లా మత్స్యకారులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. బుధవారం శ్రీకాకుళం నియోజకవర్గం శ్రీకాకుళం రూరల్ మండలం కుందువానిపేట గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. పింఛన్లు మూడు వేలు నుంచి 4వేల రూపాయలకు పెంచడమైందన్నారు.ఉపాధిపై పెద్ద ఎత్తున దృష్టిపెట్టి మూలపేట పోర్టు ఒక సంవత్సరంలోగా పూర్తి చేసి ఈ ప్రాంతంలోని మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుందని, భోగాపురం ఎయిర్‌పోర్ట్ పూర్తి చేస్తే ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. మెగా డిఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం జరుగుతుందన్నారు. కుందువానిపేట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేస్తామని, విశాఖపట్నం నుంచి మూలపేట పోర్టు వరకు బీచ్ కనెక్టివిటీ రహదారి ఏర్పాటు చేస్తామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అందరి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హుదూద్ గృహాలపై ముఖ్యమంత్రితో మాట్లాడి వీలైనంత త్వరగా లబ్ధిదారులకు అందిస్తామని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు. మూలపేట పోర్టు నిర్మాణంను కొనసాగించి సంవత్సర కాలంలోనే ప్రారంభిస్తామన్నారు. జిల్లాలో 190 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని ప్రాంతాన్ని వినియోగించే విధంగా చర్యలు చేపడతామని వివరించారు. మత్స్యకారులకు జెట్టీలు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. మత్స్యకారులు మృతి చెందిన వారికి పరిహారం నిధులు విడుదల చేస్తామన్నారు. జిల్లాలో ప్రతి బీచ్‌కు ఒక రహదారి నిర్మిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లు, భూచట్టం రద్దు తదితర వాటి గురించి వివరించారు. హుదూద్ గృహాలు అర్హులైన వారికే ఇస్తామన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టిన పనులను వివరించారు. అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ఇళ్ల పట్టాలు అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గృహనిర్మాణాలకు 4 లక్షల రూపాయలు రైల్వేజోన్, భోగాపురం విమానాశ్రయం పూర్తి అయితే ఉపాధి అవకాశాలు ఉంటాయని వివరించారు. స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికపై గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌చార్జ్ పీడీ నగేష్, తహశీల్దార్ గణపతిరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఈ.రఘు, మండల ఇంజనీరింగ్ అధికారులు, వై.ప్రదీప్‌కుమార్, కనకేశ్వరరావు, గనగల్లపేట సర్పంచ్ సూరాడ సూర్యం, మాజీ సర్పంచ్ అప్పారావు, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవింద రావు అన్నారు. ఈసందర్భంగా పొలం పిలుస్తోంది రా గోడపత్రికను ఆవిష్కరించారు. బుధవారం మండలం చంగుడి గ్రామంలో పొలం పిలుస్తోంది రా కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో అడుగులు వేస్తుందన్నారు. అందుకనే వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో ఆధునీకత, వ్యవసాయ పంటలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జువాలజీ గెస్ లెక్చరర్ పోస్టుకు ధరఖాస్తు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ వరద శంకరరావు చెప్పారు. పీజీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈ నెల 27 సాయంత్రం 4 గంటల్లోగా ధరఖాస్తులు అందజేస్తే 28 శనివారం 10 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు.

### హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించిన

## టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి



హిరమండలం, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త :

హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి విలియమ్స్ బుధవారం విజిట్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల హాజరు, రికార్డుల నిర్వహణ, ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. 10వ తరగతి చదువుతున్న ఎస్.అఖిల కబాడీలో జిల్లా స్థాయికి ఎంపికైనందున అభినందనలు తెలియజేశారు. ఆయనతో పాటు హిరమండలం మండల విద్యాధికారి కె.రాంబాబు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ నెలకి 1% వడ్డీ రేటుకి సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 30, 2024 వరకు అందించనుంది

టెక్కలి సెప్టెంబర్ 25, ప్రభాత వార్త :

ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ అనేది భారత దేశంలో అగ్ర నాన్ బ్యాంకింగ్ ఫినాన్స్ సంస్థ. అది బుధవారం అనగా సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 30, 2024 గోల్డ్ లోన్ మేలాని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాలో ప్రకటించనుంది. ఈ వ్యవధిలో వినియోగదారులకు బంగారు రుణాలను నెలకి 1 % వడ్డీ రేటుని సున్నా ప్రోసెసింగ్ చార్జ్‌తో బంగారు రుణాలను పొందే అవకాశం ఉంది (ఎన్ఐఎల్‌పిఎఫ్). ఈ బంగారు రుణం మేలా ద్వారా, ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ ఆర్థిక సహాయం కావాలి అనుకునే వారికి తక్కువ ధరలకు బంగారు రుణాలను అందిస్తూ మన్నికైనా క్రెడిట్ ని అందించాలానే గమ్యంతో కొనసాగుతుంది. భరత దేశం అంతటా ఉన్న శాఖలతో ఎలాంటి ఇబ్బంది లెని అనుభవాన్ని అందిస్తుంది. ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్, రుణ అభ్యర్థనలను సమర్థవంతంగా ప్రాసెస్ చేయడానికి మరియు సేవలందించడానికి ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సిద్ధంగా ఉంది. ఈ పరిమిత-కాల ఆఫర్ నుండి వినియోగదారులు ప్రయోజనం పొందేలా చూస్తుంది.

## టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేతగా పేరూరి లక్ష్మీ సహస్ర

అరసవల్లి, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త :

యంగ్ ఆర్టిస్ట్ 17వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ లో విజేతల్లో ఒకరిగా లక్ష్మీ సహస్ర నిలిచారు. టయోటా'స్ మెమరీ కార్'' పేరుతో రూపొందించిన ఆమె ఊహాత్మక సృష్టి 90 దేశాలు, ప్రాంతాలలో 712,845 ఎంట్రీల యొక్క విశేషమైన పూల్ నుండి టాప్ 26 ప్రపంచ ఫైనలిస్ట్‌లలో ఆమె స్థానాన్ని సంపాదించుకుంది. 12-15 ఏళ్ల విభాగంలో ఆమె సాధించిన అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా, ఆమెకు యూఎస్డీ 3,000 బహుమతి లభించింది. టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్, 2004లో టొయోటా మోటార్ కార్పొరేషన్ (టిఎంసి) ద్వారా ప్రారంభించబడిందనీ టికేయం ప్రాంతీయ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. పిల్లలను వారి "డ్రీమ్ కార్లను'' ఊహించడానికి మరియు రూపొందించడానికి ప్రోత్సహిస్తుందన్నారు. ప్రారంభమైనప్పటి నుండి, 144 దేశాలు ప్రాంతాల నుండి 9.4 మిలియన్లకు పైగా పిల్లలు పాల్గొన్నారన్నారు. 15 ఏళ్లు అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఈ పోటీని మూడు విభాగాలుగా విభజించామన్నారు. 7, 8-11, 12-15 ఏళ్లలోపు. ఈ సంవత్సరం, ప్రపంచవ్యాప్తంగా 26 మంది విజేతలు ఎంపికయ్యారన్నారు.

# భారత్, బంగ్లా టెస్ట్‌కు బ్రేక్?



## 27 నుండి రెండో టెస్ట్ మ్యాచ్

## ఐదు రోజుల పాటు వర్ష హెచ్చరిక

**ఢిల్లీ:** భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన రెండో టెస్ట్ మ్యాచ్ సిరీస్‌పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ మ్యాచ్ జరుగుతుందా లేదా అనేది పెద్ద ప్రశ్న అయింది. రెండో టెస్ట్ మ్యాచ్ కాన్పూర్ వేదికగా జరగనున్న నేపథ్యంలో అక్కడ ఐదు రోజుల పాటు వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య ప్రస్తుతం రెండు టెస్ట్ మ్యాచ్‌ల క్రికెట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో భాగంగా చెన్నైలోని చెపాక్ మైదానంలో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ఇరు జట్ల మధ్య తదుపరి రెండో టెస్ట్ మ్యాచ్ ఈ నెల 27వ తేదీన కాన్పూర్ లోని గ్రీన్ పార్క్ స్టేడియం వేదికగా జరగనుంది. వచ్చే ఏడాది 2025లో జరుగనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పరంగా ఈ సిరీస్‌లోని ఈ మ్యాచ్ టీమిండియాకు చాలా కీలకమైంది. కానీ భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన రెండో టెస్ట్‌లో వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రెండో టెస్ట్ తొలి రోజు ఈ నెల 27వ తేదీ వర్షం కురిసే ఛాన్స్ ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ క్రమంలో మొదటి రోజు వర్షం పడే అవకాశం 92 శాతం ఉందని, ఇది టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు ఆటపై ప్రభావం చూపుతుందని వెల్లడించింది. దీంతో పాటు, రెండో రోజు కూడా వర్షం కురిసే వీలుందని తెలిపింది. ఇలా ఈ రెండో టెస్ట్ సిరీస్ జరగబోయే ఐదు రోజుల వరకూ వర్ష సూచనలను ప్రకటించింది. దీని ప్రకారం మ్యాచ్ మొదటి రోజు 27వ తేదీన 92 శాతం వర్షం పడే ఛాన్స్ ఉండగా, రెండో రోజు 28న 49 శాతం, మూడో రోజు 29న 65 శాతం, నాల్గవ రోజు 30వ తేదీన 56 శాతం, ఐదవ రోజు అక్టోబరు 1వ తేదీన 3 శాతం వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. దీంతో మ్యాచ్ నిర్వాహకులు ఒక వేళ వర్షం కురిసినట్లయితే మ్యాచ్‌కు అంతరాయం లేకుండా చూసేందుకు ఏర్పాట్లు చేసే దిశగా దృష్టి సారించారు. ఈ విధంగానే ఇటీవల గ్రేటర్ నోయిడాలో ఆఫ్ఘనిస్తాన్, న్యూజిలాండ్ క్రికెట్ జట్ల మధ్య ఐదు రోజుల పాటు జరగాల్సిన ఏకైక టెస్ట్ మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క రోజు కూడా టాస్ పడలేదు. ఐదో రోజు కూడా ఒక్క బంతి కూడా ఆడే పరిస్థితి లేకపోవడంతో ఈ టెస్ట్ మ్యాచ్‌ను రద్దు చేశారు. ఇప్పుడు మళ్లీ ఇదే పరిస్థితి కన్పూర్‌లో ఎదురయ్యే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

రెండో టెస్టు మ్యాచ్‌కు టీమిండియాలో రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ధృవ్ జురెల్ (వికెటన కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, యష్ దయాల్ ఉన్నారు. ఇక బంగ్లాదేశ్ జట్టులో నజ్ముల్ హసన్ శాంటో (కెప్టెన్), మహ్మదుల్ హసన్ జాయ్, జకీర్ హసన్, షద్మాన్ ఇస్లాం, మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్, లిటన్ దాస్, మెహందీ హసన్ మిరాజ్, తైజులన ఇస్లాం, నయీమ్ హసన్, నహిద్ రాణా, హసన్ మహమూద్, తస్కిన్, సయ్యద్ ఖలీద్ అహ్మద్, జాకీర్ అలీ ఉన్నారు.

## ప్రపంచకప్ రేసింగ్‌లో హైదరాబాద్‌కు కాంస్యం

**ఢిల్లీ:** స్విట్జర్లాండ్‌లో జరిగిన రేసింగ్‌లో భారత్‌కు కాంస్య పతకం లభించింది. భారత్ తొలి ఎలక్ట్రిక్ బైక్ రేసింగ్‌లో హైదరాబాద్‌కు చెందిన టీమ్ కాంస్య పతకాన్ని సాధించింది. భారత్ ఫస్ట్ ఎలక్రిక్ బైక్ రేసింగ్ జట్టు అయిన ఇండీ రేసింగ్ అరంగేట్రం సీజన్‌లోనే కాంస్య పతకం సాధించి సంచలనం సృష్టించింది. హైదరాబాద్‌కు చెందని ఇండీ రేసింగ్ టీమ్ స్విట్జర్లాండ్‌లోని క్రాన్స్ మోంటానాలో జరిగినఎఫ్‌ఐఎం-ఈ ప్రపంచ కప్‌లో 479పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. నార్వేకు చెందిన బొనెల్ రేసింగ్ జట్టు విజేతగా నిలిచి స్వర్ణ పతకాన్ని కైవలసం చేసుకోగా, జపాన్‌హోండా జట్టు రెండోస్థానం దక్కించుకుని రజత పతాక్ని సొంతం చేసుకుంది.



## టెస్టు ర్యాంకింగ్స్‌లో దిగజారిన రోహిత్, కోహ్లీ స్థానాలు

**ఢిల్లీ:** టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ర్యాంకులు భారీగా పడిపోయాయి. ర్యాంకింగ్స్ జాబితాలో ఈ ఇరువురు తలో ఐదు స్థానాలను కోల్పోయారు. ఇదే సమయంలో యశస్వి, గిల్ ర్యాంకులు మెరుగుపడ్డాయి. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా బ్యాటర్లకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. బంగ్లాదేశ్ తొలి టెస్టు మ్యాచ్‌లో చెలరేగిన శుభ్‌మన్ గిల్, రవిచంద్రన్ అశ్విన్ భారీగా ర్యాంకులు మెరుగుపర్చుకుని పాయింట్ల పట్టికలో 14, 72 స్థానాలకు చేరుకున్నారు. రిషబ్ పంత్ కూడా తన రేటింగ్ పాయింట్లను మెరుగుపరుచకుని ఆరో స్థానాన్ని కాపాడుకున్నాడు. మరోపక్క రోహిత్, కోహ్లీ గత ర్యాంకింగ్‌లను అధిక మించ లేదు సరికదా, కనీసం వాటిని నిలబెట్టు కోలేకపోయారు. మరింత దారుణంగా ర్యాంకులు దిగజార్చుకున్నారు. గత వారం ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ వారం ర్యాంకింగ్స్‌లో తలో ఐదు స్థానాలు కోల్పోయి 10, 12 స్థానాలకు దిగజారారు. జో రూట్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, స్టీవ్ స్మిత్, యశస్వీ జైస్వాల్ టాప్-5 బ్యాటర్లుగా కొనసాగుతున్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికి వస్తే న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో 9 వికెట్లు తీసిన లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య ఐదు స్థానాలు మెరుగుపర్చుకుని ఎనిమిదో స్థానానికి చేరాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో 5 వికెట్లు తీసిన రవీంనద్ర జడేజా ఓ స్థానం మెరుగుపర్చుకుని ఆరో స్థానానికి ఎగబాకగా, శ్విన్, బుక్రమా మొదటి రెండు స్థానాలను పదిలం చేసుకున్నారు. లంకతో టెస్టులో రాణించిన న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ 10 స్థానాలు మెరుగుపర్చుకున 25వ స్థానానికి చేరుకోగా, అదే టెస్టులో రాణించిన కివీస్ పేసర్ విలియమ్స్ ఓరూర్కి 10 స్థానాలు మెరుగుపర్చుకుని 41 ప్లేస్‌కు చేరాడు. టెస్టు ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ టాప్-2గా కొనసాగుతుండగా, అక్షర్ పటేల్ ఆరో స్థానంలో నిలిచాడు.

ఆట



## హాంగ్జౌ ఓపెన్ టోర్నీ టైటిల్ భారత్ సొంతం

**ఢిల్లీ:** హాంగ్జౌ ఓపెన్ టెన్నిస్ టోర్నీ టైటల్ భారత్ సొంతం అయింది. దీంతో భారత్ టెన్నిస్ ప్లేయర్ విజయ్ సుందర్ ప్రశాంత్ తన కెరీర్‌లో గొప్ప విజయాన్ని అందుకున్నట్లయింది. 19 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర దించుతూ తన కెరీర్‌లో తొలి అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టూర్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.చైనాలో ముగిసిన హాంగ్జౌ ఓపెన్ టోర్నమెంట్‌లో భారత్‌లో తమిళనాడుకు చెందిన ప్లేయర్ 37 ఏళ్ల జీవన్ నెడుం జెళియన్‌తో కలసి విజయ్ సుందర్ ప్రశాంత్ పురుషుల డబుల్స్ విభాగంలో టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఒక గంటా 49 నిముషాల పాటు జరిగిన ఫైనల్లో విజయ్-జీవన్ ద్వయం 4-6, 7-6 (7/5), 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జర్మనీకి చెందిన కాన్‌స్టన్‌టిన్ ఫ్రాంట్‌జెన్-హెండ్రిక్ జెబెన్స్ జోడీని ఓడించింది. టైటిల్ దక్కించుకున్న నేపథ్యంలో విజయ్-జీవన్‌లకు 52,880 డాలర్లు (44 లక్షల 22 వేల రూపాయాలు) ప్రైజ్‌మనీతో పాటు, 250 ర్యాకింగ్ పాయింట్లు లభిచాయి. టైటిల్ గెలిచే క్రమంలో రెండో సీడ్, మూడో సీడ్ జోడీలను విజయ్-జీవన్ జోడీ పరాజయం పాల్చేయడం గమనార్హం. 35 ఏళ్ల జీవన్‌కు ఇది రెండో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ డబుల్స్ టైటిల్ కావడం విశేషం. 2017లో రోహన్ బోపన్నతో కలిసి జవన్ చెన్నై ఓపెన్ టైటిల్‌ను సాధించాడు.

## ఆసీస్‌పై ఇంగ్లండ్ విక్టరీ

### 46 పరుగులతో విజయం

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడవ వన్డేలో ఇంగ్లండ్ 6 పరుగుల తేడాతో విజయం సాదించింది.



డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఈ గెలుపును రిఫరీ ప్రకటించాడు. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా ఆధిక్యాన్ని 2-1కి ఇంగ్లండ్ తగ్గించినట్లయింది. మూడవ వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ 60 పరుగులు, గ్రీన్ 42 పరుగులు, అలెక్స్ క్యారీ 77 పరుగులు, మ్యాక్స్‌వెల్ 30 పరుగులు, హార్డీ 44 పరుగులు చేశారు. ఆ తర్వాత భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఓ దశలో 11 పరుగులకే 2 వికెట్లను కోల్పోయింది. అయితే ఆ సమయంలో క్రీజ్‌లోకి దిగిన ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. 94 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. అతని ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. అయితే వర్షం కారణంగా ఆట నిలిచిపోయింది. కానీ అప్పటికే డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఇంగ్లండ్ విక్టరీ ఖాయమైంది. 37.4 ఓవర్లలో 4 వికెట్లు నస్టానికి 254 పరుగులు చేసిన ఇంగ్లండ్ 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్రూక్స్ 110 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ బ్యాటర్లలో విల్ జాక్స్ 84 పరుగులు, లివింగ్‌స్టోన్ 33 పరుగులు చేశారు.

# వాణిజ్యం


## 'మేకిన్ ఇండియా'కు పదేళ్లు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** భారత్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మేకిన్ ఇండియా కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమం అమలు కారణంగా విదేశాల నుంచి మొబైల్ దిగుమతులు 85శాతం తగ్గాయని వెల్లడించారు. దీంతో పాటు తయారీ ఉద్యోగాలు పుంజుకున్నాయని తెలిపారు. మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించక ముందు అంటే 2024-15లో మొబైల్ దిగుమతులు రూ.48,609 కోట్లుగా ఉండేవి. 2023-24 నాటికి ఆ విలువ రూ.7,665 కోట్లకు తగ్గాయని కేంద్ర మంత్రి తెలిపారు. 2022-24 మధ్య కాలంలో తయారీ రంగంలో ఉద్యోగాలు 200శాతం పెరిగాయన్నారు. దేశంలో ఉన్న మొబైల్స్‌లో 99శాతం భారత్‌లో తయారు చేసినవే అని ఆయన అన్నారు. 2024లో నరేంద్ర మోడీ మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశీయ తయారీరంగంలో ఇది విప్లవమైన మార్పుల్ని తీసుకొచ్చింది. ఆర్థిక వృద్ధిని బలోపేతం చేసింది. భారత్, గ్లోబల్ మాన్యుప్యాక్చరింగ్ హబ్‌గా అవతరించేందుకు మార్గాన్ని సుగమం చేసింది అని ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. దేశీయంగా తయారీ రంగాన్ని మరింత వృద్ధి చేసేందుకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకాన్ని మోడీ తీసుకొచ్చారు. దీంతో పాటు కీలక రంగాలన్నింటిలో అనేక సంస్కరణల్ని గత దశబ్ద కాలంలోనే ప్రవేశ పెట్టారని గోయల్ తెలిపారు. వ్యాపార రంగాన్ని మెరుగు పరచడంలో, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో ప్రభుత్వం పురోగతి సాధించిందన్నారు. అంకుర సంస్థల్ని బలోపేతం చేసి, ఉపాధి అవకాశాలను సృష్టించిందని ఆయన కొనియాడారు. 2047 నాటికి వికసిత భారత్‌గా మారేందుకు మేకిన్ ఇండియా బలమైన పునాది వేసిందన్నారు.



## కెఆర్‌ఎన్ హీట్ ఎక్ఛేంజర్ నిమిషాల్లోనే సబ్‌స్క్రిప్షన్ పూర్తి

**ముంబై, సెప్టెంబర్ 25:** కెఆర్‌ఎన్ హీట్ ఎక్ఛేంజర్ అండ్ రిఫ్రిజిరేషన్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కు వచ్చిన మొదటి రోజే అనూహ్య స్పందన లభించింది. బుధవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మార్కెట్ నుంచి రూ.342 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు రాగా, తొలిరోజు కొన్ని గంటల్లోనే దాదాపు 3.10 రెట్ల సబ్‌స్క్రిప్షన్ సొంతం చేసుకుంది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటాలో 6.29 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను అందుకోగా, రిటైల్ పోర్షన్‌లో 3.46 రెట్ల బిడ్లు వచ్చాయి. ఇష్యూలో భాగంగా 1,09,93,000 షేర్లను ఆఫర్ చేయగా, 3,40,48,105 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. ఐపిఒలో భాగంగా రూ.343 కోట్లు సమీకరించాలని కెఆర్‌ఎన్ హీట్ ఎక్ఛేంజర్ నిర్ణయించింది. ధరల శ్రేణిని రూ.209-220గా నిర్ణయించింది. సెప్టెంబర్ 25న ప్రారంభమైన ఐపిఒ సెప్టెంబర్ 27న ముగియనుంది. ఐపిఒలోభాగంగా 1,55,43,000 తాజా షేర్లను జారీ చేయనుంది. ఐపిఒ ద్వారా సమీకరించనున్న నిధుల్లో రూ.242.5 కోట్లను




రాజస్థాన్‌లోని నీమ్రానా, అల్వార్‌లో కొత్త తయారీ కేంద్రం కోసం ఉపయోగించనున్నట్లు కంపెనీ వివరించింది. మిగిలిన నిధుల్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించనుంది. రాజస్థాన్‌కు చెందిన కెఆర్‌ఎన్ సంస్థ రిఫ్రిజిరేటర్లు, ఎసి కోసం హీట్ వెంటిలేషన్లను తయారు చేస్తుంది. హోలాని కన్సల్టెంట్స్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

## హ్యుండాయ్ ఐపిఒకు సెబి అనుమతి!

**ముంబై, సెప్టెంబరు 25:** దక్షిణ కొరియా వాహన దిగ్గజం హ్యుండాయ్ మోటార్ అనుబంధ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా 3 బిలియన్ డాలర్ల పబ్లిక్ ఇష్యూ ప్రతిపాదనకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతి ఇచ్చిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. అక్టోబరులోనే ఈ మెగా ఇష్యూ ఉండొచ్చని సమాచారం. 2022లో నమోదైన ఎల్ఐసి 2.7 బిలియన్ డాలర్ల ఇష్యూ ఇప్పటి వరకు దేశీయంగా అతిపెద్ద ఐపిఒగా ఉండగా, హ్యుండాయ్ ఇకపై అతిపెద్ద ఐపిఒగా నిలవనుంది. ఈ ఇష్యూ కోసం హ్యుండాయ్ మోటార్ ఇండియా విలువను 18-20 బిలియన్ డాలర్లుగా పరిగణించనున్నారు. హ్యుండాయ్ ఐపిఒ మొత్తం ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో జరగనుంది. ఐపిఒలో భాగంగా 142,197,700 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఫ్రెష్ షేర్ల జారీ ఉండదు. 1996లో భారత్‌లో కార్యకలాపాలు మొదలుపెట్టిన ఈ సంస్థ, ప్రస్తుతం 13 మోడళ్లను విక్రయిస్తోంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత స్టాక్ మార్కెట్లలోకి వస్తున్న తొలి వామన కంపెనీ కూడా ఇదే అవుతుంది. 2003లో జపాన్ వాహన దిగ్గజం మారుతి సుజుకి ఎక్ఛేంజీల్లో నమోదైన విషయం విదితమే. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ఐపిఒకు సెబి ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ఈ ఐపిఒ ద్వారా రూ.10,414 కోట్లు సమీకరించాలని స్విగ్గీ భావిస్తోంది. ఇందులో రూ.3,750 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా, రూ.6,664 కోట్లు ఆఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.750 కోట్లు సమీకరించాలని చూస్తోంది. ఏప్రిల్ 30న కాన్ఫిడెన్షియల్ మార్గం ద్వారా సెబికి ముసాయిదా పత్రాలను సమర్పించిన విషయం విదితమే.




## తేలిక వాణిజ్య వాహన విభాగంలోకి యూలర్ మోటార్స్

**ముంబై, సెప్టెంబర్ 25:** ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ యూలర్ మోటార్స్ బుధవారం బహుళ అవసరాలకు ఉపయోగపడే రెండు ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్లతో తేలికపాటి వాణిజ్య వాహనాల విభాగంలోకి ప్రవేశించింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లను విక్రయిస్తున్న సంస్థ, ఇంటర్/ఇంట్రా సిటీ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన రెండు స్టార్మ్ ఎలక్ట్రిక్ వాహనాలను పరిచయం చేసింది. కంపెనీ ఎలక్ట్రిక్ చిన్న వాణిజ్య వాహనాల సెగ్మెంట్ వాటాను ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ విభాగంలో ఉన్నటువంటి మార్కెట్ వాటాకు సమానంగా తీసుకెళ్లాలని యోచిస్తోందని యూలర్ మోటార్స్ సిఇఒ సౌరవ్ కుమార్ తెలిపారు. యూలర్ సంస్థ ఈ రెండు కొత్త మోడళ్లను ఢిల్లీ, చెన్నై, ముంబై, హైదరాబాద్ వంటి ఏడు ప్రధాన నగరాల్లో మొదట పరిచయం చేయనుందని, ఆ తర్వాత ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తోన్న అనేక ఇతర నగరాల్లో ఈ వాహన ఉత్పత్తులను ప్రవేశపెడతామని సౌరవ్ కుమార్‌తెలిపారు.



యూలర్ సంస్థ ప్రస్తుతం కంపెనీ యజమాన్యంలోని, ఫ్రాంచైజీ డీలర్ షిప్‌ల కలయికతో దాదాపు 48టచ్ పాయింట్లను నిర్వహిస్తోంది. రూ.8.99 లక్షల ఎక్స్‌షోరూం ధరతో వస్తున్న స్టార్మ్ 'ఇవి' 1,250 కిలోల పేలోడ్ సామర్థ్యంతో ఒక్కసారి ఛార్జ్ చేస్తే దాదాపు 140 కి.మీ. ప్రయాణిస్తుంది.


## నయా బిజినెస్‌లోకి అదానీ గ్రూప్..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీ దేశంలోని అనేక విమానాశ్రయాలను కొనుగోలు చేసి వాటిని నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ రంగంఓ ఇప్పటికే పెద్ద ఆగడిగా అవతరించిన ఆయన ఇతర దేశాల్లోని విమానాశ్రయాల నిర్వహణకు వెళ్లగా బెడిసికొట్టిన విషయం విదితమే. ఈ క్రమంలో విమానయాన రంగంలో మరింతగా వ్యాపారాన్ని విస్తరించేందుకు చర్చలు ప్రారంభించారు. ఈ క్రమంలో తన విమానయాన పరిశ్రమలో తన సేవా సామర్థ్యాలను పెంచుకోవడానికి అదానీ గ్రూప్ కొత్త కూటమిని ఏర్పాటుచేయడానికి బొంబార్డియర్ సిఇఒ ఎరిక్ మార్టెల్‌తో ఒక ప్రధాన సమావేశాన్ని నిర్వహించింది. ఎయిర్ క్రాఫ్ట్ సర్వీసులు, ఎంఆర్ఒ,డిఫెన్స్‌లో భాగస్వామ్యాన్ని చర్చించినట్లు అదానీ తన ట్విట్టర్ ఖాతాద్వారా వెల్లడించారు. ఏవియేషన్ కంపెనీ ప్రధాన వాటాదారుడు పుంజ్ లాయిడ్ గ్రూప్ లిక్విడేషన్‌లోకి వెళ్లడంతో గ్రూప్ గత సంవత్సరం నిర్వహణ మరమ్మత్తు ఓవర్‌హాల్ కంపెనీ ఎయిర్ వర్క్స్ ప్రతిపాదిత రూ.400 కోట్ల కొనుగోలును నిలిపివేసిన తర్వాత ఇది జరిగింది. దీని ఫలితంగా 2022లో అదానీ ప్రతిపాదించిన ఒప్పందం క్లోజ్ చేయలేకపోయింది. బొంబార్డియర్ కెనడా ప్రముఖ వ్యాపార జెట్ తయారీదారు. విమానాల ఉత్పత్తి, రక్షణలో ప్రత్యేకత కలిగిన వాణిజ్య సామ్రాజ్యం కలిగి ఉంది. బాంబార్డియర్ విమానాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలిటరీలు, ప్రభుత్వాలు అలాగే సూపర్ ధనవంతులు ఉపయోగిస్తున్నారు. అదానీ గ్రూప్ కేవలం విమానాశ్రయ సేవలను మాత్రమే అందచేస్తుండగా, విమానాలకు కూడా అనుబంధ సేవలను అందించేందుకు సన్నాహాలు చేస్తోం ది. వాస్తవానికి ఈ సేవల కోసం ప్రస్తుతం అన్ని విమా నయాన సంస్థలు విదేశీ కంపెనీలపై ప్రధానంగా ఆధార పడుతున్న విషయం విదితమే. ఈక్రమంలో ఎంఆర్ఒ సేవల్లో ఆత్మ నిర్భర భారత్‌సాధించడానికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా అదానీ గ్రూప్ వేగంగా అడుగులువేస్తోంది. ఎరిక్ మార్టెల్ గౌతమ్ అదానీ సమా వేశం భారతదేశ విమానయాన పరిశ్రమలో కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు. విదేశీ ఎంఆర్ఒ సేవలపై ఆధారపడడాన్ని తగ్గించే లక్ష్యంతో, స్థానిక ఎంఆర్ఒ రంగాన్ని సృష్టించి ఆధిపత్యాన్ని సాధించాలని అదానీ ప్రయత్నిస్తోంది. వాస్తవానికి ఈ కూటమి ఏర్పాటు ఎయిర్‌లైన్ కార్యకలాపాలలో అదనపు ఖర్చులను తగ్గించడంలో తోడ్పడుతుందని తెలుస్తోంది. ఇది విజయవంతమైన విమానాల మెయింటెనెన్స్ అండ్ సర్వీస్ రంగంలో భారత్ కొత్త హబ్‌గా అవతరించడానికి చక్కటి అవకాశాలు లభిస్తాయని ఏవియేషన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదానీ గ్రూప్ అనుబంధ సంస్థ అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ భారతదేశ రక్షణ ఏరోస్పేస్ రంగాల్లో తన పాదముద్రను విస్తరిస్తూనే ఉంది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో బుధవారం ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, దాదాపు రోజంతా స్తబ్ధగానే కదలాడాయి. ఆఖరి అరగంటలో బ్యాంకింగ్, పవర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సరికొత్త గరిష్టాల వద్ద ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి వంటి షేర్లు సూచీలకు అండగా నిలిచాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు సరికొత్త గరిష్టాలను అందుకున్నప్పటికీ, బుధవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 85వేలు, నిఫ్టీ 26వేల ఎగువన ముగియడం విశేషం. ఇంట్రాడేలో 84,743.04 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సూచి, చివరికి 255.83 పాయింట్లు పెరిగి 85,169.87 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 63.75 పాయింట్లు పెరిగి 26,004.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.60గా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్‌మహీంద్రా, టాటామోటార్స్, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.66 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2681 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.